UNIVERSAL LIBRARY
OU_206025
UNIVERSAL LIBRARY

శ్రీరస్తు.

బాహటము.

వాగ్భటాచార్య కృతము.

కల్పస్థానము.

చెన్నపురి:

పిడుగు. వెంకటకృష్ణారావు పంతులగారి

హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె,

1926.

All Rights Reserved. Price As. 12.

శ్రీ ర స్తు.

వా హ ట ము.

---

1. ఈగ్రంథము రచియించినవారెవరు ?

శ్రీమదన్వంతర్యంశ సంభూతుండును సింధుదేశ సంజాతుండును, సింహగుప్తాచార్యపుత్రుండును, నిఖిలాయుర్వేదతంత్ర సారసర్వస్వాభిజ్ఞుండును, సకలసద్వైద్యకుల శిరోభూషణుండునగు వాగ్భటాచార్యులు.

2. ఆంధ్రతర్జుమాదారులెవరు ?

మ - రా - రా - శ్రీ. పువ్వాడ. రామచంద్రరావుగారు.

3. ఆంధ్రశోధకులెవరు ?

కాంచీనగరస్థిత సంస్కృత ప్రాకృతాద్యనేకభాషానిపుణులగు విద్వాన్. ఈచంబాడి. శ్రీనివాసాచార్యులవారు.

4. ముద్రాంకితులెవరు ?

పువ్వాడ. బాలకృష్ణారావు అనుమతినిపొందిన :—
" హిందూరత్నాకర " ముద్రాక్షరశాలాధికారియగు,
పిడుగు. సుబ్బరామయ్యగారి పౌత్రుండును,
పిడుగు. వెంకట్రావుగారి పుత్రుండుననగు,
పిడుగు. వెంకటకృష్ణారావుపంతులు.

5. ప్రచురాంకితులెవరు ?

పిడుగు. వెంకటకృష్ణారావుపంతులు.

ప్రకటన.

అస్మద్దేశీయులారా! నే నీక్రింద పొందుపరచిన యంశంబులను సావధానం బుగ జదువంగోరెద.

ఇచ్చెన్నపురంబున మత్పితామహుండగు, పిడుగు - సుబ్బరామయ్యగారు "హిందూరత్నాకరం" బను ముద్రాక్షరశాలనుస్థాపించి పెక్కువైద్య యితర గ్రంథములను ముద్రింపించి, పెక్కు సంవత్సరములనుండి, తచ్ఛాలాకార్యంబులను నిరభ్యంతరముగానున్ను జాగరూకతతోడనున్ను జరిపించుచూవచ్చి కీర్తిశేషులైరి. పదంపడి సుబ్బరామయ్యగారికి పుత్రుండును మజ్జనకుండునైన పిడుగు - వెంకట్రావు పంతులుగారున్ను నేనున్ను కలసి సదరు ముద్రాక్షర శాలాకార్యంబులను జరిపించుచూ వచ్చితిమి. అయితే యిప్పుడు మాతండ్రిగారు పుత్రుడనైన నన్ను విడనాడి మాకుగల పిత్రార్జితపుసొత్తులను విభజించు కొనియె. ఈ విభజనలో సదరు ముద్రాక్షరశాల నాయధీనంబయ్యె.

చదువరులారా! ఇక మీదట నేనే సదరు ముద్రాక్షరశాలను జరిపించుదును. ఇదివరలో అచ్చుపడిన గ్రంథములుగాక యితరసంస్కృత ఆంధ్రగ్రంథములనుకూడా బాగుగా ముద్రింపించి మంచిబైండ్లుతోటి సులభమైన ధరలకే స్వల్పలాభముతోటి విక్రయించ నిశ్చయించి యున్నాడను. కనుక నాయందు కరుణవహించి వారివారికి వలయుగ్రంథములకును అచ్చుపనులు మొదలైనవాట్లకు ఆర్డర్లను పంపుదురని తమ ఘనతను మిగుల ప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

పిడుగు - వెంకటకృష్ణారావు పంతులు,

సోల్ ప్రొప్రైటర్, హిందూరత్నాకర ముద్రాక్షరశాల,

2/40, పెద్దునాయుని వీధి, చెన్నపురి.

శ్రీరస్తు.

అష్టాంగహృదయము.

కల్పస్థానము.

విషయసూచిక.

విషయము.	సంఖ్య.
ప్రథమాధ్యాయము.	
వమనకల్పాధ్యాయప్రారంభము	1
వమనవిరేచనకర్మలయందు శ్రేష్ఠద్రవ్యములు	2
మదనఫలగ్రహణక్రమము	,,
మదనఫలప్రయోగక్రమము	3
జ్వరాదులయందు వమనౌషధము	,,
హృద్దాహాదులయందు వమనక్రమము	4
కఫాదులయందు వమనక్రమము	,,
కఫాధిక్యాదులయందు వమనక్రమము	,,
వమనకరమదనఫలావలేహము	5
సంతర్పణోత్థరోగములయందు వమనౌషధము	,,
సుఖశరీరులకు వమనౌషధము	,,
మదనఫలాభావమునందు కర్తవ్యము	6
డావరడంగిమొదలగు వమనౌషధములు	,,
జ్వరాదులయందు డావరడంగికల్పము	,,
కఫజారోచకాదులయందు డావరడంగిప్రయోగము	,,
వమనకర తుంబ్యాదికల్పము	7
పిత్తజ్వరాదులయందు డావరడంగిప్రయోగము	,,
శ్వాసాదిరోగములయందు ఇక్ష్వాకువమనకల్పము	8
పిత్తాధికశ్లేష్మజ్వరమునందు ఇక్ష్వాకుకల్పము	8
కఫజకాసశ్వాసరోగమునందు ఇక్ష్వాకుదధికల్పము	,,
పాండురోగమునందు వమనౌషధము	,,
విషోపద్రవాదులయందు వమనౌషధము	,,
కఫజ్వరాదులయందు వమనౌషధము	9
గుల్మజ్వరములయందు వమనకల్పము	,,
కాసగుల్మోదరరోగాదులయందు వమనౌషధము	,,
కాసహృద్రోగమునందుజీవకాదిలేహం	10
విషోపద్రవమున వమనౌషధము	,,
చిత్తభ్రమయందు బింబ్యాదికషాయము	,,
కుష్ఠాదిరోగములయందు వమనౌషధము	11
సామాన్యవమనౌషధము	,,
జ్వరవిసర్పాదులయందు వమనకల్పము	,,
కుటజవమనౌషధకల్పము	,,
ద్వితీయాధ్యాయము.	
విరేచనకల్పాధ్యాయప్రారంభము	13
తెగడగుణము	,,
తెగడభేదము-తద్గుణములును	14
నల్లతెగడగుణము	,,
తెగడవేళ్లనుగ్రహించుక్రమము	,,

విషయము.	సంఖ్య.
వాతాదులయందు తెగడచూర్ణోపయోగ క్రమము	15
విరేచనకరమగు తెగడలేహము	,,
సన్నిపాతజ్వరాదులయందు విరేచన కల్పము	,,
విరేచనకర ఇక్షుఖండములు	16
వమనకరతర్పనౌషధము	,,
గుల్మాదిరోగములకు విడంగాది విరేచనకల్పము	,,
కల్యాణకగుడము	17
విరేచనకరవ్యోషాదిగుటికలు	,,
వర్షకాల విరేచనకల్పము	18
శరత్కాలవిరేచనకల్పము	,,
హేమంతకాలవిరేచనకల్పము	,,
గ్రీష్మకాలవిరేచనకల్పము	,,
సర్వర్తువిరేచనకల్పము	19
రూక్షస్నిగ్ధులకు విరేచనకల్పము	,,
జ్వరాదిరోగములకు విరేచనకల్పము	,,
విరేచనమునందు రేలకు ప్రాశస్త్యము	20
రేలపండును గ్రహించు క్రమము	,,
ఆరగ్వధమజ్జోపయోగక్రమము	,,
ఆరగ్వధారిష్టము	21
తిల్వకకల్పము	,,
తిల్వకలేహము	,,
సుధాకల్పము	22
గుల్మాదిరోగములయందు సుధా ప్రాశస్త్యము	,,
సుధాక్షీరోపయోగక్రమము	,,
త్రివృతాదివిరేచనకల్పము	23
శ్లేష్మరోగాదులయందు శంఖిన్యాది కల్పము	,,
శంఖినిసప్తలాప్రయోగక్రమము	,,
దంతీద్రవంతీమూలగుణములు	24
దంతీద్రవంత్యుపయోగక్రమము	24
దంతీద్రవంత్యాదిఘృతకల్పము	,,
విరేచనకరశ్రేష్ఠద్రవ్యములు	25
హరీతకీకల్పము	,,
హరీతకీమోదకకల్పము	,,
విరేచనౌషధోపయోగక్రమము	26
విరేచనౌషధానుపానములు	,,

తృతీయాధ్యాయము.

విషయము.	సంఖ్య.
వమనవిరేచనవ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము	27
వమనవ్యాపత్సామాన్యచికిత్స	,,
విరేచనవ్యాపత్సామాన్యచికిత్స	28
విరేచనాయోగ లక్షణము	,,
విరేచనాయోగచికిత్స	29
విరేచనమిథ్యాయోగజరోగచికిత్స	,,
విరేచనమిథ్యాయోగజనితరోగమునకు పేయ	30
విరేచనమిథ్యాయోగజనిత ప్రవాహికాది చికిత్స	,,
మలమూత్రాదుల నడ్డగించుటవలన కలుగునుపద్రవములు	,,
మలాది వేగముల నడ్డగించుటవలన కలుగునుపద్రవములకు చికిత్స	31
అధికవమనంబగుటచేకలుగు హృదయపీడకు చికిత్స	,,
వమనవిరేచనముల నడ్డగించుటవలన జనించు నుపద్రవములకు చికిత్స	,,
విరేచనాతియోగము	32
విరేచనాతియోగచికిత్స	,,
విరేచనాతియోగహరమంథము	,,
వమనాతియోగహరౌషధము	33
వమనకాలాంతఃప్రవిష్టజిహ్వాచికిత్స	,,

విషయము.	సంఖ్య.
వాగ్గ్రహవాతరోగచికిత్స	33
జీవితరక్తపిత్తపరీక్ష	34
జీవితరక్తస్రావచికిత్స	,,
జీవితరక్తస్రావమునందు వస్తికర్మ	35
విరేచనాతియోగజగుదభ్రంశచికిత్స	,,
చతుర్థాధ్యాయము.	
వస్తికల్పాధ్యాయప్రారంభము	36
సర్వరోగహరవస్తికల్పము.	,,
వాతరోగహరనిరూహకల్పము	37
బలాదిదీపనవస్తికల్పము	,,
శ్లేష్మవాతరోగముల కేరండమూలాది వస్తికల్పము	38
పిత్తరోగహరవస్తికల్పము	39
పిత్తమువలనకలిగినరోగములకు రాస్నాది నిరూహవస్తికల్పము	,,
మందాగ్న్యాదులకు నిరూహవస్తికల్పం	40
వాతహరప్రసృతవస్తికల్పము	41
పంచతిక్తవస్తికల్పము	,,
మలబంధాదిహరప్రసృతవస్తికల్పము	,,
శుక్రవృద్ధికరప్రసృతవస్తికల్పము	42
సిద్ధవస్తికల్పములు	,,
మధుతైలికసిద్ధవస్తి	,,
యాపననిరూహవస్తి	43
యుక్తరథవస్తికల్పము	,,
సిద్ధవస్తి	44
ద్విపంచమూలాదివస్తికల్పము	,,
ముస్తాదినిరూహవస్తికల్పము	,,
వాతహరనిరూహవస్తికల్పము	45
శుక్రవృద్ధికరనిరూహవస్తికల్పము	46
రసాయనవస్తికల్పము	,,
వస్తికర్మయందాహారక్రమము	47
స్నేహవస్తికల్పము	,,
వాతహరస్నేహవస్తికల్పము	,,

విషయము.	సంఖ్య.
వాతహరశతాహ్వాది వస్తికల్పము	48
వాతహరవస్తిఘృతము	,,
జీవంత్యాద్యనువాసనవస్తికల్పము	49
సైంధవాద్యనువాసనవస్తికల్పము	,,
కఫహరానువాసనవస్తికల్పము	50
మృదువస్తిదోషహరచికిత్స	,,
తీక్ష్ణమృదువస్తిస్వరూపము	,,
వస్తిప్రయోగక్రమము	51
ఉష్ణశీతశరీరులకువస్తికల్పము	,,
బృంహణశోధనవస్తికర్మవర్జ్యాలు	,,
పంచమాధ్యాయము.	
వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము	52
వస్తికర్మాయోగతదుపద్రవములు	,,
వస్తికర్మాయోగచికిత్స	53
దోషాధిక్యాదులయందు అల్పవీర్య వస్తిజనితోపద్రవము	,,
అల్పవీర్యవస్తిప్రయోగజనితరోగమునకు నిరూహవస్తి	54
న్యూనాధికవస్తిప్రయోగజనితోపద్రవములు	,,
న్యూనాధికవస్త్యాదిజనితోపద్రవచికిత్స	55
వస్తికర్మాతియోగచికిత్స	56
క్షారామ్లాదివస్తిజనితోపద్రవచికిత్స.	57
అనువాసనవస్తివ్యాపచ్చికిత్స	58
పిత్తావృతస్నేహవస్తివ్యాపచ్చికిత్స	,,
శ్లేష్మావృతస్నేహవస్తిచికిత్స	59
అన్నావృతస్నేహవస్తిచికిత్స	,,
మలావృతస్నేహవస్తిచికిత్స	60
అభుక్తాదులకు స్నేహవస్తిజనితోపద్రవచికిత్స	,,
వస్తికర్మయందపక్వ స్నేహనిషేధము	61
నిశ్శేషవస్తి ప్రయోగజనితోపద్రవచికిత్స	,,

విషయము.	సంఖ్య.
వేగముగవస్తికర్మను ప్రయోగించుటవలన జనించునుపద్రవచికిత్స	61
వస్తియంత్రమునుచక్కఁగ ప్రయోగింప కుండుటచేజనించునుపద్రవచికిత్స	62
వస్తినిమిక్కుటముగ ప్రయోగించుటచే జనించునుపద్రవచికిత్స	,,
వమనాదికర్మవిశుద్ధలక్షణావశ్యకత్వము	,,
వమనాదికర్మలచే శుద్ధశరీరికి రసోపయోగక్రమము	,,
షష్ఠాధ్యాయము.	
భేషజకల్పాధ్యాయప్రారంభము	64
ప్రశస్తౌషధీస్వరూపము	,,
ఓషధీగ్రహణక్రమము	65
క్షీరాదిగ్రహణక్రమము	,,
స్వరసాదిపంచవిధకషాయములు	66
స్వరసలక్షణము	,,
కల్కలక్షణము	67
శృతకషాయలక్షణము	,,
శీతకషాయలక్షణము	68

విషయము.	సంఖ్య.
ఫాంటలక్షణము	69
స్వరసాదిద్రవ్యప్రమాణనిర్ణయము	,,
స్వరసమధ్యమప్రమాణము	,,
కల్కద్రవ్యమధ్యమప్రమాణము	,,
శృతకషాయమధ్యమప్రమాణము	70
శీతకషాయద్రవ్యప్రమాణము	,,
ఫాంటకషాయద్రవ్యప్రమాణము	,,
తైలఘృతాదిపాకమున కల్కాదిపరిమాణము	,,
శౌనకమతకల్కాదిపరిమాణము	,,
స్నేహపాకలక్షణము	71
ఘృతాదిసమ్యక్పాకలక్షణము	,,
స్నేహాదులకుత్రివిధపాకము	,,
శాణాదిపరిమాణలక్షణము	72
శుష్కార్ద్రద్రవ్యపరిమాణము	,,
అనుక్తద్రవప్రకరణమునందుదక గ్రహణము	,,
పరిమాణముచెప్పకుండుస్థలమునపరిమాణ నిర్ణయము	73
కోలాదిపరిమాణనిర్ణయము	,,
దేశభేదమువలనద్రవ్యభేదము	74

N.B.---అష్టాంగహృదయము శారీర, నిదానస్థానములు అచ్చగుచున్నవి.

శ్రీ రస్తు.

వాగ్భటాచార్యకృత

అష్టాంగహృదయము.

ఆంధ్రతాత్పర్యసహితము.

కల్పస్థానము.

ప్రథమాధ్యాయము.

"తర్పణేన రసేనేక్షో ర్మధ్యే కల్పోదితాని వా। వమనాని ప్రయుంజీత" ఇత్యాది శ్లోకములచే కల్పస్థానమునందుఁ జెప్పియుండువిధిప్రకారము వమనవిరేచనౌషధముల నొసంగవలయునని చికిత్సాస్థానమునం దనేక ప్రకరణములయందుదహరింపఁబడియుండుటవలన కల్పస్థానోక్త వమనాది కల్పములు తెలియనిచో చికిత్సచేయుటకు సాధ్యము కానేరదు. కావున చికిత్సాస్థాననిరూపణానంతరము కల్పస్థానమునునిరూపించుటకారంభించి తొలుత వమనకల్పాధ్యాయము చెప్పఁబడుచున్నయది.

వమనకల్పాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో వమనకల్పం వ్యాఖ్యాస్యామః॥

ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ చికిత్సాస్థాన నిరూపణానంతరము వమనౌషధములను తెలియపరచునట్టి వమనకల్పమును నీయధ్యాయమును వివరించెదము. వమనమనఁగా—నోటిమార్గముగ దోషము బయలువెడలుట.

వమనవిరేచనకర్మలయందు శ్రేష్ఠద్రవ్యములు.

శ్లో॥ వమనే మదనం శ్రేష్ఠం త్రివృణ్మూలం విరేచనే।
నిత్య మన్యస్య తు వ్యాధివిశేషేణ విశిష్టతా॥ 1.

తా॥ మ్రంగపండు సర్వరోగములయందుపయోగింపఁదగినదియు, నిషిద్ధము కాకుండునదియు, అపాయమునుగలుగకుండఁజేయునదియు నై యుండుటంజేసి వమనమునం దెల్లపుడు శ్రేష్ఠంబుగనుండును. అటులనే తెగడవేళ్లు విరేచనమునందు మిగుల ప్రశస్తంబు. వమనవిషయమున నితరములైన డావరడంగిమొదలగువిరేచన ద్రవ్యములు జ్వరశ్వాసాది రోగములయందుమాత్రము శ్రేష్ఠంబుగనుండును. తెగడ తప్ప నితరము లగు రేచనద్రవ్యములు కొన్నివ్యాధులయందుమాత్రమే ప్రశస్తము "త్రివృత్సుఖవిరేచనానామితి" అని పైఅర్థము చరకమునందుసయితము చెప్పఁబడియున్నది.

మదనఫలగ్రహణక్రమము.

శ్లో॥ ఫలాని తాని పాండూని నచాతిహరితా న్యపి।
ఆదాయాహ్ని ప్రశస్తర్క్షే మధ్యే గ్రీష్మవసంతయోః॥ 2.
ప్రమృజ్య కుశముత్తోళ్యాం క్షిప్త్వా బధ్వా ప్రలేపయేత్।
గోమయేనాను ముత్తోళీం ధాన్యమధ్యే నిధాపయేత్॥ 3.
మృదుభూతాని మద్యేష్టగంధాని కుశవేష్టనాత్।
నిష్కృష్య నిర్గతేఽష్టాహే శోషయే త్తాన్యథాతపే॥ 4.
తేషాం తత స్సుశుష్కాణా ముద్ధృత్య ఫలపిప్పలీమ్।
దధిమధ్వాజ్యపలలై ర్మృదిత్వా శోషయే త్పునః॥ 5.
తత స్సుగుప్తం సంస్థాప్య కార్యకాలే ప్రయోజయేత్।

తా॥ వసంతగ్రీష్మఋతువులయొక్క మధ్యకాలమునందు (అనఁగా ఆ ఋతువుల సంధియందు) శుభనక్షత్రముతోఁ గూడియుండుదివసమున మిక్కిలిపాండువర్ణము ఆకుపచ్చవర్ణము లేకుండునట్టి మ్రంగపండ్లను గ్రహించి పైభాగమునందుండు దుమ్ము మొదలగువానిని తుడిచి కుశగడ్డిచేచేయఁబడిన ముత్తోళి (అనగాబుట్ట) యం దునిచి ద్వారమును కుశగడ్డిచేమూసి పైన ఆవుపేడను పూసి ధాన్యరాశియందు 8 దినములు పూడ్చిపెట్టి పిదప మృదువుగ మధుగంధముగలదిగ లేక మనోహరమైన గంధము

సుండు విత్తులను గ్రహించి పెరుగు-తేనె-ఆవునెయ్యి-మాంసము వీనితో పిసికి మరల యెండలో చక్కఁగ నెండించి ఆవిత్తులను పాత్రలో పోసి చక్కఁగ భద్రపరచి వమనమునందు ప్రయోగించవలయును.

మదనఫలప్రయోగక్రమము.

శ్లో॥ అథాదాయ తతో మాత్రాం జర్జరీకృత్య వాసయేత్ ॥ 6.
శర్వరీ మధుయష్ట్యా వా కోవిదారస్య వా జలే ।
కర్బుదారస్య బింబ్యా వా నీపస్య విదుళస్య వా ॥ 7.
శణపుష్ప్యా స్సదాపుష్ప్యాః ప్రత్యక్పుష్ప్యుదకేఽథవా ।
తతః పిబే త్కషాయం తం ప్రాత ర్మృదితగాలితమ్ ॥ 8.
సూతోక్తవిధినా సాధూక్తేన తథా వమేత్ ।
శ్లేష్మజ్వరప్రతిశ్యాయగుల్మాంతర్విద్రధీషు చ ॥ 9.
ప్రచ్ఛర్దయే ద్విశేషేణ యావత్పిత్తస్య దర్శనమ్. ।

తా॥ పైమ్రంగపండువిత్తులను తగుమాత్రము గ్రహించి చూర్ణముచేసి యష్టిమధుక కషాయములోఁగాని, యెఱ్ఱకాంచనపుఁగషాయములోఁగాని, విరిగి కషాయములోఁగాని, దొండకషాయములోఁగాని, మొగులుకడిమి కషాయములోఁగాని, నీరుప్రబ్బలికషాయములోఁగాని, జనుపకషాయములోఁగాని, యెఱ్ఱజిల్లేడుకషాయములోఁగాని, ఉత్తరేణుకషాయములోఁగాని, ఒకరాత్రి నానబెట్టి మరుదిన మూదయమున గ్రహించి పిసికి వడియగట్టి యాకషాయమును సూత్రస్థానములో వమన విధ్యధ్యాయమున "శ్వోవమ్య". మిత్యాదిశ్లోకములలో చెప్పియుండు విధిప్రకారము పానము చేయించిన చక్కఁగ వమనంబగును. శ్లేష్మజ్వరము, పీనసము, గుల్మము, అంతర్విద్రధి యీరోగములయందు పిత్తము బైలుపడువఱకు వమనమును చేయించవలయును.

జ్వరాదులయందు వమనౌషధము.

శ్లో॥ ఫలపిప్పలిచూర్ణం వా క్వాథేన స్వేన భావితమ్ ॥ 10.
త్రిభాగత్రిఫలాచూర్ణం కోవిదారాదివారిణా ।
పిబే జ్జ్వరారుచి ష్వేవం గ్రంథ్యపచ్యర్బుదోదరీ ।
పిత్తే కఫస్థానగతే జీమూతాదిజలేన తత్ ॥ 11.

తా॥ మ్రంగపండువిత్తులను నలియగొట్టి ఉదకములోవైచి పాతికభాగము మిగులునట్లు కషాయముకాఁచి వడియగట్టి అందులోభావనచేసిన మ్రంగవిత్తుల

చూర్ణము 1 భాగము త్రిఫలచూర్ణము 3 భాగములు వీనిని పైశ్లోకములో జెప్పినయుండు ఘట్టికాంచనము మొదలగువాని కషాయములలో కలిపి జ్వరమునందును, అరుచి యందును వమనముచేయించవలయును. పిత్తము కఫస్థానగతంబై గ్రంథి అపచి అర్బుదము ఉదరరోగము అనునీరోగములు గలిగియుండిన నీకఁజెప్పఁబోయెడు జీమూతాదికషాయములలో మ్రంగవిత్తులచూర్ణమును కలిపి నానబెట్టి పిసికి వడియఁగట్టి దానిచే వమనము చేయించవలయును.

హృద్దాహాదులయందు వమనక్రమము.

శ్లో॥ హృద్దాహేఽధోఽస్రపిత్తే చ క్షీరం తత్పిప్పలీశృతమ్ ॥ 12.
క్షైరేయీం వా

తా॥ 1 భాగము మ్రంగవిత్తులచూర్ణమును 8 పాళ్ల ఆవుపాలలో చేర్చి ఆవుపాలకు 4 గింత లుదకముఁ గలిపి పాలుమిగులునటులకాచి యాపాలనుగాని ; ఆపాలతో పక్వముచేయఁబడిన గంజినిగాని ; హృద్దాహము, (అనఁగా బొమ్మలోమంట) అధోగతరక్తపిత్తము, వీనియందు పానముచేయించిన వమనంబగును.

" ద్రవ్యా దష్టగుణం క్షీరం క్షీరా త్తోయం చతుర్గుణమ్ । క్షీరావశేషః కర్తవ్యః క్షీరపాకే త్వయం విధిః ॥ "

ఇటుల క్షీరపాకవిధి తంత్రాంతరమునందు చెప్పఁబడియున్నది.

కఫాదులయందు వమనక్రమము.

శ్లో॥ కఫచ్ఛర్దిప్రసేకతమకేషు తు ।
దధ్యుత్తరం వా దధి వా తచ్ఛృతక్షీరసంభవమ్ ॥ 13.

తా॥ కఫము, వాంతి, ప్రసేకము, తమకము అనునీరోగములయందు పైశ్లోకమునచెప్పియుండుప్రకారము మ్రంగవిత్తులనుచేర్చి కాఁచఁబడిన పాలవలన జనించిన పెరుగునుగాని, యాపెరుగుమీఁది మీఁగడనుగాని, వమనార్థము ఇప్పించిన హితముకలుగును.

కఫాధిక్యాదులయందు వమనక్రమము.

శ్లో॥ ఫలాదికార్థకల్కాభ్యాం సిద్ధం తత్సిద్ధదుగ్ధజమ్ ।
సర్పిః కఫాభిభూతేఽగ్నౌ శుష్యద్దేహే చ వామనమ్ ॥ 14.

తా॥ మ్రంగవిత్తులు లేక డాపరపంగివిత్తులు మొదలగువాని చూర్ణమును ఆవుపాలలోకలిపి పైశ్లోకప్రకారము కాఁచిదానియందు తీయఁబడిననేతిలో మ్రంగ

విత్తులు లేక డావరడంగివిత్తులు అనువాని కషాయ కల్కములనుచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి యాఘృతముతో కఫముచేకవ్పబడియుండు జాతరాగ్నిగలవానికిని, దేహము కుషిక్రించినవానికిని వమనము చేయించవలయును.

వమనకరమదనఫలావలేహము.

శ్లో॥ స్వరసం ఫలమజ్జో వా భల్లాతకవిధిశ్రృతమ్ ।
ఆదర్వీలేపనా త్సిద్ధం లీఢ్వా ప్రచ్ఛర్దయే త్సుఖమ్ ॥ 15.
తం లేహం భక్ష్యభోజ్యేషు తత్కషాయాం శ్చ యోజయేత్ ॥

తా॥ మ్రంగగుజ్జునుగాని, లేక మ్రంగస్వరసమునుగాని భల్లాతకావలేహమునకు చెప్పియుండు విధిప్రకారము గరిటెకంటువరకు పాకముచేసి యాలేహమునునాకించిన సుఖముగ వమనంబగును. మఱియు పైలేహమునుగాని మ్రంగవిత్తులకషాయమునుగాని భక్ష్యాన్నపానాదులయందు చేర్చియిప్పించిన వమనంబగును.

సంతర్పణోత్థరోగములయందు వమనౌషధము.

శ్లో॥ వత్సకాదిప్రతీవాపః కషాయః ఫలమజ్జజః ॥ 16.
నింబార్కాన్యతరక్వాథసమాయుక్తో నియచ్ఛతి ।
బద్ధమూలా నపి వ్యాధీ౯ సర్వా౯ సంతర్పణోద్భవా౯ ॥ 17.

తా॥ మ్రంగగుజ్జు నుదకములోవైచి చక్కఁగకషాయముకాఁచి యందులో వత్సకాదిగణద్రవ్యములను సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి కలిపి వేఁపకషాయమునుగాని జిల్లేడుకషాయమునుగాని చేర్చిపానముచేయించినచో సంతర్పణక్రియ వలన జనించినదియు, చిరకాలముగ నుండునదియునైన వ్యాధులనన్నిటినిపోఁగొట్టును.

సుఖశరీరులకు వమనౌషధము.

శ్లో॥ రాటపుష్పఫలశ్లక్ష్ణచూర్ణై ర్మాల్యం సుమూర్ఛితమ్ ।
వమే న్మండరసాదీనాం తృప్తో జిఘ్రం సుఖం సుఖీ ॥ 18.

తా॥ వమనకష్టమును సహించలేనిరోగికి తొలుత గంజి-కృసరము-మాంసరసము మొదలగువానిని తృప్తిగ భుజింపఁజేసి వానికి మ్రంగపువ్వులు మ్రంగపండ్లు వీనిచూర్ణములో పొదగఁబడిన నేదైన నొక పుష్పమును అఘ్రాణింపఁజేసిన సుఖముగ వమనంబగును.

మదనఫలాభావమునందు కర్తవ్యము.

శ్లో॥ ఏవమేవ ఫలాభావే కల్ప్యం పుష్పం శలాటు వా।

తా॥ మంచి మ్రంగపండు దొరకనియెడల మ్రంగపువ్వులనుగాని కాయలను గాని "అథాదాయతతోమాత్రాం" అని ముందు మ్రంగపండుకు చెప్పియుండు విధి ప్రకారము వమనమునందుఁ బ్రయోగించవలయును.

డావరడంగి మొదలగు వమనౌషధములు.

శ్లో॥ జీమూతాద్యాశ్చ ఫలవత్

తా॥ మ్రంగపండునకు చెప్పియుండు విధి ప్రకారము డావరడంగి-చేఁదాను గు-చేఁగుబీర-కొడిసెవిత్తులు వీనిని వమనమునం దుపయోగించవలయును.

జ్వరాదులయందు డావరడంగికల్పము.

శ్లో॥ జీమూతం తు విశేషతః ॥ 19.

ప్రయోక్తవ్యం జ్వరశ్వాసకాసహిధ్మాదిరోగిణామ్ ।

తా॥ జ్వరము, శ్వాసము, కాసము, ఎక్కిళ్లు మొదలగు రోగములుగలవారికి డావరడంగిని వమనమునందు తెలుచుగా ప్రయోగింపవలయును.

కఫజారోచకాదులయందు డావరడంగిప్రయోగము.

శ్లో॥ పయః పుష్పేస్య నిర్వృత్తే ఫలే పేయా పయస్కృతా ॥ 20.

లోమశం క్షీరసంతానం దధ్యుత్తర మలోమశే ।

శృతే పయసి దధ్యమ్లం జాతే హరితపాండుకే ॥ 21.

ఆసుత్య వారుణీమండం పిబే న్మృదితగాలితమ్ ।

కఫా దరోచకే కాసే పాండుత్వే రాజయక్ష్మణి ॥ 22.

తా॥ కఫమువలనజనించిన అరోచకము కాసము పాండువు క్షయము వీని యందు పూలుపూచియుండు డావరడంగిని పాలలోచేర్చి కాఁచి పానముచేయించవలయును. డావరడంగిపండ్లను పాలలోవైచి కాఁచి యాపాలతో పక్వముచేయఁబడిన పేయను పానముచేయించవలయును. మఱియు డావరడంగి లోమశము (అనఁగా వెండ్రుకలతోఁగూడినది) అలోమశము (అనఁగా వెండ్రుకలులేనిది) అని ద్వివిధంబుగ నుండును. దానిలో వెండ్రుకలుకలిగియుండునది మృదువుగ వెండ్రుకలులేనిది కఠినముగనుండును. వెండ్రుకలుండు డావరడంగిని పాలలోవైచి చక్కఁగకాఁచి చల్లారిన

పిదప దానిమీఁద గట్టిగ పేరియుండుమీఁగడను వమనార్థమిప్పించవలయును. ఔం(డు కలుఁలేకుండు డావరడంగిని చూర్ణముచేసి పెరుగుమీఁది మీఁగడలోకలిపి పానము చేయించవలయును. డావరడంగిని పాలలోవైచి కాఁచి పెరుగుచేసి పుల్లగనుండెడియా పెరుగును పానముచేయించవలయును. లేక డావరడంగి చూర్ణమును వారుణీయను మద్యములో కలిపి కలిపి గరిటెతో కలియబెట్టి పిసికి వడియగట్టి పానముచేయించ వలయును.

వమనకర తుంబ్యాదికల్పము.

శ్లో॥ ఇయం చ కల్పనా కార్యా తుంబీకోశాతకేష్వపి ।

తా॥ డావరడంగికి చెప్పియుండు విధిప్రకారము చేఁదానుగు-చేఁదుబీర వీనిని వమనమునందు ప్రయోగించవలయు.

వాతపిత్తాదిరోగములయందు డావరడంగిప్రయోగము.

శ్లో॥ పర్యాగతానాం శుష్కాణాం ఫలానాం వేణిజన్మనామ్ ॥ 23.
చూర్ణస్య పయసా శుక్తిం వాతపిత్తార్దితః పిబేత్ ।
ద్వే వా త్రీ ణ్యపివా పోథ్య క్వాథే తిక్తోత్తమస్య వా ॥ 24.
అరగ్వధాదినవకా దాసుత్యాన్యతమస్య వా ।
విమృద్య పూతం తం క్వాథం పిత్తశ్లేష్మజ్వరీ పిబేత్ ॥ 25.

తా॥ వాతపిత్తరోగముగలవానికి చక్కఁగపండి యెండినవిగనుండు డావరడంగిపండ్లను చక్కఁగచూర్ణముచేసి యాచూర్ణమును ½ పలము ఆవుపాలలోకలిపి పానముచేయించవలయును. పిత్తశ్లేష్మజ్వరపీడితునికి 2 లేక 3 డావరడంగిపండ్లను చూర్ణముచేసి వేముకషాయములోకలిపి పానముచేయించవలయును. లేక పైపండ్లను 2 లేక 3 టిని చూర్ణముచేసి అరగ్వధాదిగణములోచెప్పియుండు రేల మొదలగు 9 ద్రవ్యములలో నేదైన నొక ద్రవ్యకషాయములోచేర్చి చక్కఁగ బిసికి వడియగట్టి పానముచేయించవలయును.

పిత్తజ్వరాదులయందు డావరడంగిప్రయోగము.

శ్లో॥ జీమూతచూర్ణం కల్కం వా పిబేచ్ఛీతేన వారిణా ।
జ్వరే పైత్తే కవోష్ణేన కఫవాతాత్కఫాదపి ॥ 26.

తా॥ డావరడంగిపండ్ల చూర్ణమునుగాని, కల్కమునుగాని పిత్తజ్వరమునందు శీతోదకముతోడను; కఫజ్వరమునందును వాతకఫజ్వరమునందును కొంచెమువష్ణముగ నుండు ఉదకముతోడను; పానముచేయించవలయును.

కాసాదిరోగములయందు ఇక్ష్వాకువమనకల్పము.

శ్లో॥ కాసశ్వాసవిషచ్ఛర్దిజ్వరార్తే కఫకర్శితే
ఇక్ష్వాకు ర్వమనే శస్తః ప్రతామ్యతి చ మానవే॥ 27.

తా॥ కాసము-శ్వాసము-విషము-వాంతి-జ్వరము వీనిచే పీడింపఁబడియుండు వారికిని, ప్రతమకమను శ్వాసరోగముగలవారికిని వమనవిషయమునందు చేఁదానుగు మిగుల ప్రశస్తమైనది.

పిత్తాధికశ్లేష్మజ్వరమునందు ఇక్ష్వాకుకల్పము.

శ్లో॥ ఫలపుష్పవిహీనస్య ప్రవాళై స్తస్య సాధితమ్ ।
పిత్తశ్లేష్మజ్వరే క్షీరం పిత్తోద్రిక్తే ప్రయోజయేత్ ॥ 28.

తా॥ పూయక-కాయక-లేఁతదిగనుండు చేఁదానుగుచిగుళ్లను చేర్చి కాఁచిన పాలను పిత్తాధిక్యముతోఁగూడియుండు పిత్తశ్లేష్మజ్వరమునందు పానముచేయించ వలయును.

కఫజకాసశ్వాసరోగమునందు ఇక్ష్వాకుదధికల్పము.

శ్లో॥ హృతమధ్యే ఫలే జీర్ణే సితం క్షీరం యదా దధి ।
స్యా త్తదా కఫజే కాసశ్వాసే వమ్యాం చ పాయయేత్ ॥ 29.

తా॥ కఫమువలనజనించినకాసశ్వాసరోగమున చక్కఁగపండిన చేఁదానుగు పండుయొక్క లోపలనుండు విత్తులుమొదలగువానిని తీసి వైచి అబుర్లో కాఁచిన పాలను పోసి యది పెరుగైనపిదప దానిని వమనార్థము పానముచేయించవలయును.

పాండురోగమునందు వమనౌషధము.

శ్లో॥ మస్తు నావాఫలా న్మధ్యం పాండుకుష్ఠవిషార్దితః ।
తేన తక్రం విపక్వం వా పిబే త్సమధు సైంధవమ్ ॥ 30.

తా॥ పాండువు, కుష్ఠువు విషము వీనిచే పీడింపఁబడువానికి చేఁదానుగుపండు గుజ్జును పెరుగుమీఁదిమీఁగడలో కలిపి వమనమగుటకై యిప్పించవలయును. లేక యాగుజ్జును మజ్జిగలోకలిపి చక్కఁగకాఁచి కొంచెము సైంధవలవణము తేనెయుకలిపి వమనార్థము పానముచేయించవలయును.

విషోపద్రవాదులయందు వమనౌషధము.

శ్లో॥ భావయిత్వాజదుగ్ధేన బీజం తేనైవ వా పిబేత్ ।
విషగుల్మోదరగ్రంథిగండేషు శ్లీపదేషు చ॥ 31.

తా॥ విషము - గుల్మము - ఉదరరోగము - గ్రంధి - గళగండము - శ్లీపదము ఆను రోగములయందు చేదానుగువిత్తులను మేఁకపాలలో భావనచేసి, మేఁకపాలతోనూరి మేఁకపాలలోకలిపి పానముచేయించవలయును.

కఫజ్వరాదులయందు వమనౌషధము.

శ్లో॥ సక్తుభి ర్వా పిబే న్మంథం తుంబీస్వరసభావితైః ।
కఫోద్భవే జ్వరే శ్వాసే గళరోగే ష్వరోచకే ॥ 32.

తా॥ కఫజనితంబైన జ్వరము, శ్వాసము, కంఠరోగము, అరోచకము వీని యందు చేదానుగురసములో భావనచేయఁబడిన, యవసక్తువుచే చేయఁబడిన మంథమును పానముచేయించవలయును.

గుల్మజ్వరములయందు వమనకల్పము.

శ్లో॥ గుల్మే జ్వరే ప్రసక్తే చ కల్కం మాంసరసైః పిబేత్ ।
నర స్సాధు వమ త్యేవం నచ దౌర్బల్య మశ్నుతే ॥ 33.
తుంబ్యాః ఫలరసై శ్శుష్కై స్సపుష్పై రవచూర్ణితమ్ ।
ఛర్దయే న్మాల్య మాఘ్రాయ గంధసంపత్సుఖోచితః ॥ 34.

తా॥ గుల్మము, దీర్ఘకాలమనుసరింపుచుండు జ్వరము, వీనియందు చేదానుగు కల్కమును మాంసరసములోకలిపి పానముచేయించిన చక్కఁగ వమనంబగును. దౌర్బల్యముకలుగకుండును. మఱియు చేదానుగుపండ్లు-పుష్పములు వీనిరసములో ఎండిన చేదానుగువిత్తులచూర్ణమునుచేర్చి అందులో నేదైననొకపుష్పమును తడిపి యాఘ్రాణింపఁజేసిన అనాయాసముగ వమనంబగును.

కాసగుల్మోదరరోగాదులయందు వమనౌషధము.

శ్లో॥ కాసగుల్మోదరగరే వాతే శ్లేష్మాశయస్థితే ।
కఫే చ కంఠవక్త్రస్థే కఫసంచయజేషు చ ॥ 35.
ధామార్గవో గదే ష్విష్ట స్స్థిరేషు చ మహత్సు చ ।

తా॥ కాసము-గుల్మము-ఉదరరోగము-విషము వీనియందును ; కఫస్థానమును పొందియుండు వాతమునందును ; కంఠము నోరు వీనినాశ్రయించియుండు కఫము నందును ; దీర్ఘకాల మనుసరింపుచుండునదియు మిగులవృద్ధిపొందియుండునదియు నైన

రోగములయందును ; ధామార్గవము (అనఁగా చేఁతిబీర) వమనమునందు మిగుల ప్రశస్తము.

కాసహృద్రోగమునందు జీవకాదిలేహము.

శ్లో॥ జీవకర్షభకౌ వీరా కపికచ్ఛూ శ్శతావరీ ॥ 36.
కాకోలీ శ్రావణీ మేదా మహామేదా మధూళికా ।
తద్రజోభిః పృథగ్లేహా ధామార్గవరజోన్వితాః ॥ 37.
కాసే హృదయదాహే చ శస్తా మధుసితాహ్వతాః ।
తే సుఖాంభోనుపానా స్స్యుః పిత్తోష్ణసహితే కఫే ॥ 38.

తా॥ జీవకము - ఋషభకము - క్షీరకాకోలి - రేగటిదూలగోవిల-పిల్లిపీఁచర-కాకోలి - బోడతరము-మేద-మహామేద-యష్టిమధుకము వీనిని ప్రత్యేకప్రత్యేకముగ చూర్ణముచేసి యాచూర్ణములో చేఁతిబీరచూర్ణమునుకలిపి పంచదార-తేనె వీనినిచేర్చి లేహముచేసి దానిని కాసము, హృదయతాపము వీనియందుపయోగించిన వమనంబగును, పిత్తోష్ణముతోఁగూడియుండు కఫమునకు పైలేహమునిప్పించి ఉష్ణోదకమును త్రాగనిచ్చిన సుఖముగ వమనంబగును.

విషోపద్రవమున వమనౌషధము.

శ్లో॥ ధాన్యతుంబురుయోషేణ కల్క స్తస్య విషాపహః ।

తా॥ చేతిబీర కల్కమును ధనియాలు తుంబురు అనుగ్రంథ్యము వీనికషాయములోకలిపి పానముచేయించిన చక్కఁగ వమనంబై విషము హరించును.

చిత్తభ్రమయందు బింబ్యాదికషాయము.

శ్లో॥ బింబ్యాః పునర్నవాయా వా కాసమర్దస్య వా రసే ॥ 39.
ఏకం ధామార్గవం ద్వే వా మానసే మృదితం పిబేత్ ।
తచ్ఛృతక్షీరజం సర్పి స్సాధితం వా ఫలాదిభిః ॥ 40.

తా॥ చిత్తభ్రమరోగమునందు దొండరసములోఁగాని గలిజేరురసములోఁగాని కసివెందరసములోఁగాని 1-2 చేఁతిబీరపండ్లనుచేర్చిపిసికి వమనార్థము పానముచేయించవలయును. లేక చేఁతిబీరపండును ఆవుపాలలోచేర్చి చక్కఁగకాఁచి అందుండినెయ్యి తీసి దానిలో మ్రంగవిత్తులు-డావరడంగి-చేఁదానుగు-చేఁదుబీర-బీర-కొడిసెవిత్తులు వీనినిచేర్చి ఘృతపాకవిధిగ పక్వముచేసి యాఘృతమునిప్పించిన చక్కఁగవమనంబై చిత్తభ్రమ హరించును.

కుష్ఠాదిరోగములయందు వమనౌషధము.

శ్లో॥ క్ష్వేడోఽతికటుతీక్ష్ణోష్ణః ప్రగాఢేషు ప్రశస్యతే ।
కుష్ఠపాండ్వామయప్లీహశోఫగుల్మగరాదిషు ॥ 41.

తా॥ చేదుబీర మిగులతీక్ష్ణముగ, ఉష్ణముగ, కటువుగనుండును. కావున నది చిరకాలమనుసరింపుచుండునదియు మిగుల వృద్ధిజెందినదియునైన కుష్ఠ, పాండు, ప్లీహ, శోఫ, గుల్మ, విషరోగములయందు వమనార్థము ఇప్పించవలయును.

సామాన్యవమనౌషధము.

శ్లో॥ పృథక్ఫలాదిషట్కస్య క్వాథే మాంస మనూపజమ్ ।
కోశాతక్యా సమం సిద్ధం తద్రసం లవణం పిబేత్ ॥ 42.
ఫలాది పిప్పలీతుల్యం సిద్ధం క్ష్వేడరసేఽథవా ।
క్ష్వేడక్వాథే పిబే త్సిద్ధం మిశ్ర మిక్షురసేన వా ॥ 43.

తా॥ మ్రంగవిత్తులు- డావరడంగి - చేదానుగు-చేదుబీర-బీర-కొడిసెవిత్తులు వీనికషాయములో అనూపమాంసమును చేర్చి మాంసమునకుసమముగ బీరనుచేర్చి పక్వముచేసి యామాంసరసములో కొంచెము లవణముచేర్చి పానముచేయించిన సుఖముగ వమనంబగును. మ్రంగవిత్తులు-డావరడంగివిత్తులు-చేదానుగువిత్తులు వీనికిసమముగ అనూపమాంసము ఇటుల వీనిని చేదుబీరకషాయములో పక్వముచేసియామాంసరసమునుగాని, చేదుబీరరసములో పక్వముచేయఁబడిన అనూపజంతుమాంసరసములో చెఱకురసము లవణము వీనినిచేర్చిగాని పానముచేయించవలయును.

జ్వరవిసర్పాదులయందు వమనకల్పము.

శ్లో॥ కౌటజం సుకుమారేషు పిత్తరక్తకఫోదయే ।
జ్వరే విసర్పే హృద్రోగే ఖుడే కుష్ఠే చ పూజితమ్ ॥ 44.

తా॥ వమనకష్టమును సహింపఁజాలనివారికి పిత్తరక్తము, కఫాధిక్యము, జ్వరము, విసర్పము, హృద్రోగము, ఖుడవాతము, కుష్ఠువు వీనియందు కొడిసెను వమనార్థము ఇప్పించవలయును.

కుటజవమనౌషధకల్పము.

శ్లో॥ సర్షపాణాం మధూకానాం తోయేన లవణస్య వా ।
పాయయే త్కౌటజం బీజం యుక్తం కృసరయాఽథవా ॥ 45.

సప్తాహం వార్కదుగ్ధాక్తం తచ్చూర్ణం పాయయే త్పృథక్ ।
ఫలజీమూతకేక్ష్వాకుజీవంతీజీవకోదకైః ॥ 46.

తా॥ ఆవాలకషాయములోఁగాని, యష్టిమధుక కషాయములోఁగాని, సైంధవ లవణముచేర్చిన యుదకములోఁగాని, కృసరములోఁగాని, కోడిసెవిత్తులచూర్ణమును కలిపి పానముచేయించవలయును. లేక కోడిసెవిత్తులను జిల్లేడుపాలలో 7 దినములు భావనజేసియెండించి చూర్ణముచేసి యాచూర్ణమును మ్రంగపండు కషాయములోఁగాని, డావరడంగి కషాయములోఁగాని, చేదుబీరకషాయములోఁగాని, మనుబాల కషాయములోఁగాని, జీవకకషాయములోఁగాని కలిపి పానముచేయించవలయును.

శ్లో॥ వమనౌషధముఖ్యానా మితి కల్పదిగీరితా ।
బీజేనాన్యేన మతిమా నన్యా నపిచ కల్పయేత్ ॥ 47.

తా॥ ఇటుల వమనమునందు ముఖ్యౌషధములుగనుండు మ్రంగపండు మొదలగు వాని కల్పములు సెప్పఁబడియె; ఇటులనే బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు ఇతరములైన వమనౌషధ కల్పములను నిజబుద్ధిచే నూహించుకొనవలయును.

ప్రథమాధ్యాయము - ముగిసెను.

శ్రీ ర స్తు.

అష్టాంగహృదయము.

ద్వితీయాధ్యాయము.

“ వమనే మదనం శ్రేష్ఠం త్రివృణ్మూలం విరేచనే ।” వమనము నందు శృంగపండు ముఖ్యౌషధమని వమనకల్పాధ్యాయ మునందు వమనౌషధములనునిరూపించి పిదప, విరేచ నౌషధములను సంగ్రహముగవచించెను. ప్రతిజ్ఞానుసార ముగ వమనౌషధములను చక్కఁగ నిరూపించి విరేచనౌషధ ములను బాగుగబోధించునట్టి విరేచనకల్పమును నీ యధ్యా యము నారంభించుచున్నాఁడు.

విరేచనకల్పాధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో విరేచనకల్పం వ్యాఖ్యాస్యామః ।
ఇతి హ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వమనకల్పాధ్యాయనిరూపణానంతరము విరేచనకల్పములను తెలియపరచు నట్టి విరేచనకల్పమును నీ యధ్యాయమును వివరించెదను. విరేచనమనఁగా—అధో మార్గముగ దోషము బయలువెడలుట.

తెగడగుణము.

శ్లో॥ కషాయా మధురా రూక్షా విపాకే కటుకా త్రివృత్ ।
కఫపిత్తప్రశమనీ రౌక్ష్యా చ్చానిలకోపనీ ॥ 1.

తా॥ తెగడ వగరుగ-మధురముగ-రూక్షగ-పాకమువలన కటువుగనుండును. కఫపిత్తములను పోకడచును. రూక్షగనుండుటవలన వాతమును ప్రకోపింపఁజేయును. ఇది శరీరమునకు మపద్రవములను కలుగఁజేయనిదిగ, విరేచనసాధ్యంబులగు నెల్ల వ్యాధులయందు ప్రయోగింపఁదగినదిగ నుండుటవలన దంతీద్రవంత్యాది విరేచన ద్రవ్యములకంటె ముందుగఁ జెప్పఁబడినది.

శ్లో॥ సేదానీ మౌషధై ర్యుక్తా వాతపిత్తకఫాపహైః ।
కల్పవై శేష్య మాసాద్య జాయతే సర్వరోగజిత్ ॥ 2.

తా॥ పైగుణములుగల తెగడ వాతపిత్తకఫహరంబులగు నౌషధముతోఁ జేరుట వలన విశేషగుణమునుబొంది విరేచనసాధ్యములైన రోగములనన్నిటిని బోకడచును.

తెగడభేదము-తద్గుణములును.

శ్లో॥ ద్విధాఖ్యాతం చ తన్మూలం శ్యామం శ్యామారుణం త్రివృత్ ।
త్రివృదాఖ్యం వరతరం నిరపాయం సుఖం తయోః ॥ 3.
సుకుమారే శిశౌ వృద్ధే మృదుకోష్ఠే చ తద్ధితమ్ ।

తా॥ తెగడ శ్యామము-శ్యామారుణము అని ద్వివిధము. నల్లతెగడవేళ్లు శ్యామ మనియు, నల్లగ-ఎఱ్ఱగనుండు తెగడవేళ్లు త్రివృత్తనియుఁ జెప్పఁబడును. ఈరెండి టిలో త్రివృత్తనునది మిగుల శ్రేష్ఠము. ఉపద్రవములను గలుగఁజేయక సుఖకరముగ నుండును. సుకుమార శరీరులు బాలురు వృద్ధులు మృదుకోష్ఠముగలవారు వీరికి హిత కరముగనుండును.

నల్లతెగడగుణము.

శ్లో॥ మూర్ఛాసమ్మోహహృత్కంఠకర్షణక్షణనప్రదమ్ ॥ 4.
శ్యామం తీక్ష్ణాశుకారిత్వా దత స్తదపి శస్యతే ।
క్రూరే కోష్ఠే బహౌ దోషే కృశక్షమిణి చాతురే ॥ 5.

తా॥ నల్లతెగడవేళ్లు మూర్ఛ, మోహము, హృదయమునం దుపద్రవము, కంఠమునందు నొప్పి వీనినిగలుగఁజేయును; అయితే తీక్ష్ణముగను, శరీరమునందు త్వరగావ్యాపించునదిగనునుండుటవలన క్రూరకోష్ఠము, దోషాధిక్యము, ప్రబలరోగ మునుగలవారికిని విరేచనకష్టము నోర్చువారికిని ప్రశస్తవిరేచనౌషధముగనుండును.

తెగడవేళ్లను గ్రహించుక్రమము.

శ్లో॥ గంభీరానుగతం శ్లక్ష్ణ మతిర్య గ్విసృతం చ యత్ ।
గృహీత్వా విసృజే త్కాష్ఠం త్వచం శుష్కాం నిధాపయేత్ ॥ 6.

తా॥ భూమిలో వంకరలేక లోఁతులోప్రవేశించియుండునదై, సున్నగ నుండు త్రివృత్తను తెగడవేళ్లను గ్రహించి దాని పైనుండు బెరడునుమాత్రముతీసి యెండలోనెండించి భద్రముగ నొకపాత్రలో నుంచుకొనవలయును.

వాతాదులయందు తెగడచూర్ణోపయోగక్రమము.

శ్లో॥ అథ కాలే తు తచ్చూర్ణం కించిన్నాగరసైంధవమ్ ।
వాతామయే పిబే దమ్లైః పిత్తే సాజ్యసితామధు ॥ 7.

క్షీరద్రాక్షేక్షుకాశ్మర్యస్వాదుస్కంధవరారసైః ।
కఫామయే పీలురసమూత్రమద్యామ్లకాంజికైః ॥ 8.
పంచకోలాదిచూర్ణైశ్చ యుక్త్యా యుక్తం కఫాపహైః ।

తా॥ అనంతరము విరేచనము చేయించవలసినకాలములో పైతెగడవేళ్లపట్టను మాత్రింగ్రహించి చక్కఁగ చూర్ణముచేసి కొంచెము సొంటి - సైంధవలవణముచేర్చి వాతరోగమునందు గంజిమొదలగువానితోడ పానముచేయించవలయును. పిత్తరోగమునందు పైచూర్ణములో పంచదార తేనె ఆవునెయ్యి వీనినిచేర్చి ఆవుపాలతోఁగాని ద్రాక్షరసముతోఁగాని చెఱకురసముతోఁగాని గుమ్మడురసముతోఁగాని సూత్రస్థానములో రసభేదీయాధ్యాయమునందు మధురస్కంధమునందుఁ జెప్పఁబడినయౌషధులరసములతోఁగాని త్రిఫలములరసముతోఁగాని పానముచేయించవలయును. కఫరోగమునందు పైచూర్ణములో కఫమునుపోఁగొట్టునట్టి పంచకోలాదిచూర్ణమునుగాని పాచనదీపనకారిగనుండు చిత్రమూలచూర్ణమునుగాని తగుమాత్రముకలిపి గోఁగురసము-గోమూత్రము-మద్యము-కలి - కాంజికము వీనిలో దేనిలోనైనకలిపి పానముచేయించవలయును.

విరేచనకరమగు తెగడలేహము.

శ్లో॥ త్రివృత్కల్కకషాయేణ సాధిత స్ససితో హిమః ॥ 9.
మధు త్రిజాతసంయుక్తో లేహో హృద్యం విరేచనమ్ ।

తా॥ త్రివృత్తను తెగడవేళ్ల కషాయ కల్కములను సమముగచేర్చి అందులో పంచదారకలిపి లేహపాకవిధిగవండి చల్లారినపిదప అందులో తగుమాత్రము తేనె త్రిజాతకములుచేర్చి యిప్పించిన ఆయాసములేకయే చక్కఁగ విరేచనంబగును, కాసచికిత్సలో కంటకారిలేహమునకు చెప్పియుండునటుల ద్రవ్యప్రమాణపాకాదులను తెలిసికొనవలయును.

సన్నిపాతజ్వరాదులయందు విరేచనకల్పము.

శ్లో॥ అజగంధా తవక్షీరీ విదారీ శర్కరా త్రివృత్ ॥ 10.
చూర్ణితం మధుసర్పిర్భ్యాం లీఢ్వా సాధు విరిచ్యతే ।
సన్నిపాతజ్వరస్తంభ పిపాసాదాహపీడితః ॥ 11.

తా॥ సన్నిపాతజ్వరము-స్తంభించియుండుట-ఎక్కువదప్పి-సర్వాంగతాపము వీనిచే పీడింపఁబడియుండువారికి వాయింట-తవక్షీరి-నేలగుమ్మడుగడ్డ-పంచదార- త్రివృత్తను తెగడవేళ్లబెరడు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి అందులో తేనె ఆవునెయ్యికలిపి నాకించిన చక్కఁగ విరేచనంబగును.

విరేచనకర ఇక్షుఖండములు.

శ్లో॥ లింపే దంత స్త్రివృతయా ద్విధాకృత్వేక్షుఖండికాః ।
ఏకీకృత్య పచే త్స్విన్నం పుటపాకేన భక్షయేత్ ॥ 12.

తా॥ చెఱకుతునుకలను రెండుగాచీల్చి మధ్యలో త్రివృత్తను తెగడవేళ్ల బెరడు చూర్ణమునుపూసి రెండుతునుకల నొకటిగచేర్చి పుటపాకవిధిగ పక్వముచేసి భక్షించిన చక్కఁగ విరేచనంబగును.

వమనకరతర్పణౌషధము.

శ్లో॥ త్వగేలాభ్యాం సమా నీలీ తై స్త్రివృ త్తై శ్చ శర్కరా ।
చూర్ణం ఫలరసక్షౌద్రసక్తుభి స్తర్పణం పిబేత్ ॥ 13.
వాతపిత్తకఫోత్థేషు రోగే ష్వల్పానలేషు చ ॥
నరేషు సుకుమారేషు నిరపాయం విరేచనమ్ ॥ 14.

తా॥ లవంగపట్ట-ఏలకులు ఇవిసమభాగములు వీనికిసమము నీలి వీనికన్నిటికి సమము త్రివృత్తను తెగడవేళ్లు ఇటుల వీనిని చూర్ణముచేసి చూర్ణమునకు సమభాగము పంచదారచూర్ణమునుకలిపి త్రిఫలరసము-తేనె-సక్తువు వీనితోడ చేర్చి పానముచేయించిన చక్కఁగ విరేచనంబగును. ఇది వాతపిత్తకఫములవలన జనించిన రోగములయందును, మందాగ్నిగలవారికిని, మృదుశరీరముగలవారికిని సుఖకరమును ఉపద్రవములేనిదియునైన విరేచనౌషధము.

గుల్మాదిరోగములకు విడంగాదివిరేచనకల్పము.

శ్లో॥ విడంగతండులవరాయావశూకకణాత్రివృత్ ।
సర్వేభ్యోఽర్ధేన త ల్లీఢం మధ్వాజ్యేన గుడేన వా ॥ 15.
గుల్మం ప్లీహోదరం కాసం హలీమక మరోచకమ్ ।
కఫవాతకృతాం శ్చాన్యాన్ పరిమార్ష్టి గదాన్ బహూన్ ॥ 16.

తా॥ వాయువిడంగబియ్యము-త్రిఫలములు-యవక్షారము-పిప్పళ్లు ఇవి సమ సమభాగములు వీనికన్నిటికి $\frac{1}{2}$ భాగము త్రివృత్తను తెగడవేళ్లబెరడు ఇటుల

వీనినేకముచేసి చూర్ణించి తేనె నెయ్యి వీనిలోకలిపిగాని, బెల్లములోకలిపిగాని నాకించిన గుల్మము, ప్లీహము, ఉదరరోగము, కాసము, హలీమకము, అరోచకము, కఫవాతములవలన జనించిన బహువిధరోగములను నిశ్శేషముగ హరించును.

కల్యాణకగుడము.

శ్లో॥ విడంగపిప్పలీమూలత్రిఫలాధాన్యచిత్రకమ్ ।
మరిచేంద్రయవాజాజీ పిప్పలీ హస్తిపిప్పలీః ॥ 17.
దీప్యకం పంచలవణం చూర్ణితం కార్షికం పృథక్ ।
తిలతైలత్రివృచ్చూర్ణభాగాశ్చాష్టపలోన్మితాః ॥ 18.
ధాత్రీఫలరసప్రస్థాం స్త్రీన్ గుడార్ధతులాన్వితాన్ ।
పక్త్వా మృద్వగ్నినా ఖాదేత్తతోమాత్రామయంత్రణః॥ 19.
కుష్ఠార్శఃకామలాగుల్మమేహోదరభగందరాన్ ।
గ్రహణీం పాండురోగాం శ్చ హంతి పుంసవన శ్చ సః ॥ 20.
గుడః కల్యాణ కోనామ సర్వే ష్వృతుషు యౌగికః ।

తా॥ వాయువిడంగములు-మోడి-త్రిఫలములు-ధనియాలు-చిత్రమూలము-మిరియాలు-కొడిసెవిత్తులు-జీలకఱ్ఱ-పిప్పళ్లు-ఏనుఁగుపిప్పళ్లు-ఓమము-పంచలవణములు వీని చూర్ణము దినుసుకు 1 కర్షము, నువ్వులనూనె 8 పలములు, త్రివృత్తను తెగడవేళ్ల చూర్ణము 8 పలములు, ఉసిరికెపండురసము 3 ప్రస్థములు, ప్రాఁతబెల్లము 50 పలములు ఇటుల వీనినన్నిటి నొకటిగచేర్చి మృద్వగ్నిచే పాకముచేసి మాత్రగ భక్షింపవలయును. ఇటుల భక్షించిన కుష్ఠము, అర్శస్సు, కామల, గుల్మము, ప్రమేహము, ఉదరరోగము, భగందరము, గ్రహణి, పాండురోగము అనునీరోగములన్నియు హరించును. దీనిని కల్యాణకగుడమనిచెప్పుదురు. ఈగుడమును సేవించిన సంతానముకలుగును. సర్వర్తువులయందు నుపయోగించఁదగినది.

విరేచనకరవ్యోషాదిగుటికలు.

శ్లో॥ వ్యోషత్రిజాతకాంభోదక్రిమిఘ్నామలకైస్త్రివృత్ ॥ 21.
సర్వైవ స్సమా స్సముధితాః క్షౌద్రేణ గుటికాః కృతాః ।
మూత్రకృచ్ఛ్రజ్వరచ్ఛర్దికాసశోషభ్రమక్షయే ॥ 22.
తాపే పాండ్వామయే ఉల్పేఽగ్నౌ శస్తా స్సర్వవిషేషు చ ।

తా॥ త్రికటుకములు-త్రిజాతకములు-తుంగముస్తలు-ఊసిరికెవరుగు - వాయువిడంగములు-ఇవిసమభాగములు-వీనికన్నిటికిసమము తెగడవేళ్లు, తెగడవేళ్లకుసమము పంచదార, ఇట్లు వీనినొకటిగచేర్చి చూర్ణముచేసి తేనెకలిపి గుటికలుచేయవలయును. ఇది మూత్రకృచ్ఛ్రము, జ్వరము, కాసము, వాంతి, క్షయము, శోష, భ్రమ, తాపము పాండురోగము, అగ్నిమాంద్యము, సర్వవిషోపద్రవములు లోనగురోగములయందు మిక్కిలి ప్రశస్తమైనది.

వర్షకాలవిరేచనకల్పము.

శ్లో॥ త్రివృతా కౌటజం బీజం పిప్పలీ విశ్వభేషజమ్ ॥ 23.
క్షౌద్రద్రాక్షారసోపేతం వర్షకాలే విరేచనమ్ ।

తా॥ తెగడవేళ్లు - కొడిసెవిత్తులు - పిప్పళ్లు - సొంటి-వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి తేనె - ద్రాక్షపండురసము వీనిలోకలిపి వర్షకాలమునందు విరేచనౌషధముగ నిప్పించిన సుఖముగ విరేచనంబగును. ఇది వర్షకాలయోగ్య విరేచనౌషధము.

శరత్కాలవిరేచనకల్పము.

శ్లో॥ త్రివృద్దురాలభాముస్తశర్కరోదీచ్యచందనమ్ ॥ 24.
ద్రాక్షాంబునా సయష్ట్యాహ్వం సాతలం జలదాత్యయే ।

తా॥ త్రివృత్తను తెగడవేళ్లబెరడు - దురదగొండి -తుంగముస్తలు-పంచదార-కురువేరు-చందనము-యష్టిమధుకము-సంబరేణు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ద్రాక్షపండురసములోకలిపి శరత్కాలమునందు విరేచనౌషధముగ నిప్పించవలయును. ఇది శరత్కాలమునందిప్పించవలసిన విరేచనౌషధము.

హేమంతకాల విరేచనకల్పము.

శ్లో॥ త్రివృతాం చిత్రకం పాఠా మజాజీం సరళం వచామ్ ॥ 25.
స్వర్ణక్షీరీం చ హేమంతే చూర్ణ ముష్ణాంబునా పిబేత్ ।

తా॥ తెగడవేళ్లబెరడు-చిత్రమూలము-చిరుబొద్ది-జీలకఱ్ఱ-సరళదేవదారుచెక్కవస-సువర్ణక్షీరి వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి యుష్ణోదకములోకలిపి హేమంతకాలమున విరేచనమున కొసంగవలయును.

గ్రీష్మకాలవిరేచనకల్పము.

శ్లో॥ త్రివృతా శర్కరాతుల్యా గ్రీష్మకాలే విరేచనమ్ ॥ 26.

తా॥ తెగడవేళ్ల బెరడు-పంచదార వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణము చేసి యాచూర్ణమును గ్రీష్మకాలమున విరేచనమున కిప్పించవలయును.

సర్వర్తువిరేచనకల్పము.

శ్లో॥ త్రివృత్త్రాయంతిహాపుషాసాతలాకటురోహిణీః।
స్వర్ణక్షీరీం చ సంచూర్ణ్య గోమూత్రే భావయేత్ర్త్యహమ్ ॥27.
ఏషసర్వర్తుకో యోగ స్స్నిగ్ధానాం మలదోషహృత్ ॥

తా॥ తెగడవేళ్లబెరడు-కలుగ్రానుగు-బోడతరము-సంబరేణు-కటుకరోహిణి-స్వర్ణక్షీరి (అనఁగాకంకుష్ఠము) వీనినిసమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి గోమూత్రములో 3 దినములు భావనచేయవలయును. ఈ యోగము అన్ని ఋతువులయందు నుపయోగించతగినది. స్నేహకర్మను జేయించుకొనియుండు మనుజులకీచూర్ణము నిప్పించిన చక్కఁగవిరేచనమై మలదోషములన్నియు హరించును.

రూక్ష స్నిగ్ధులకు విరేచనకల్పము.

శ్లో॥ శ్యామాత్రివృద్దురాలంభాహాస్తిపిప్పలివత్సకమ్ ॥ 28.
నీలినీకటుకాముస్తాశ్రేష్ఠాయుక్తం సుచూర్ణితమ్ ।
రసాజ్యోష్ణాంబుభి శ్శస్తం రూక్షాణా మపి సర్వదా ॥ 29.

తా॥ నల్లతెగడవేళ్లబెరడు-తెల్లతెగడవేళ్లబెరడు-దూలగోవిల-ఏనుఁగుపిప్పళ్లు-కొడిసెవిత్తులు-పెద్దనీలి-కటుకరోహిణి-తుంగముస్తలు-త్రిఫలములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి యాచూర్ణమును మాంసరసము-ఆవునెయ్యి ఉష్ణోదకము అనువానిలోకలిపిరూక్షస్నిగ్ధశరీరులకందరికి సర్వకాలములయందును విరేచనమునకై యిప్పించిన మిగుల శ్రేష్ఠముగనుండును.

జ్వరాదిరోగములకు విరేచనకల్పము.

శ్లో॥ జ్వరహృద్రోగవాతాస్రగుదావర్తాదిరోగిషు!
రాజవృక్షోఽధికం పథ్యో మృదు ర్మధురశీతళః ॥ 30॥

తా॥ జ్వరము, హృద్రోగము, వాతరక్తము, ఉదావర్తము మొదలగురోగములయందు మృదువుగ, మధురముగ శీతలముగనుండు రేల యనుమాలిక విరేచనద్రవ్యములకన్నిటికన్న మిక్కిలి ప్రశస్తంబుగనుండును.

విరేచనమునందు రేలకు ప్రాశస్త్యము.

శ్లో॥ బాలే వృద్ధే క్షతే క్షీణే సుకుమారే చ మానవే ।
యోజ్యో మృద్వనపాయిత్వా ద్విశేషా చ్చతురంగులః ॥ 31.

తా॥ రేల-మృదువుగ, పీడనుగలుగజేయునిదిగ నుండుటవలన దానిని బాలుర వృద్ధులు క్షతులు క్షీణులు సుకుమారశరీరముగలవారు వీరికి విరేచనార్థమిప్పింప వలయును.

రేలపండును గ్రహించు క్రమము.

శ్లో॥ ఫలకాలే పరిణతం ఫలం తస్య సమాహరేత్ ।
తేషాం గుణవతాం భారం సికతాసు వినిక్షిపేత్ ॥ 32.
సప్తరాత్రా త్సముద్ధృత్య శోషయే చ్చాతపే తతః ।
తతో మజ్జాన ముద్ధృత్య శుచౌ పాత్రే నిధాపయేత్ ॥ 33.

తా॥ యుక్తకాలములో చక్కఁగ పండిన 20 రేలపండ్లను శుభదినమున గ్రహించి 7 దినములు ఇసుకలోఁబూడ్చి పిదప ఎత్తి యెండనెండించి యాపండ్ల లోపలనుండు గుజ్జును గ్రహించి శుద్ధమైన పాత్రలోనుంచికొనవలయును.

ఆరగ్వధమజ్జోపయోగ క్రమము.

శ్లో॥ ద్రాక్షారసేన తం దద్యా ద్దాహోదావర్తపీడితే ।
చతుర్వర్షే సుఖం బాలే యావద్ద్వాదశవార్షికే ॥ 34.
చతురంగుళమజ్జో వా కషాయం పాయయే ద్దిమమ్ ।
దధిమండసురామండ ధాత్రీఫలరసైః పృథక్ ॥ 35.
సౌవీరకేణ వా యుక్తం కల్కేన త్రైవృతేన వా ।

తా॥ 4 వ సంవత్సరము మొదలు 12 సంవత్సరములలోపలివయసుగలబాలురు సర్వాంగతాపము, ఉదావర్తము ఈరోగములచేఁ బీడింపఁబడినచో అట్టివారికి రేల గుజ్జును ద్రాక్షపండురసములోకలిపి యిప్పించిన సుఖముగ విరేచనమగును. రేల గుజ్జుయొక్క శీతకషాయమును పెరుగుమీఁదిమీఁగడలోగాని, సురయనుమద్యపుమీఁగడలోఁగాని, ఉసిరికెపండురసములోఁగాని, గంజిలోఁగాని, తెగడకల్కములోఁగాని కలిపి యిప్పించిన సుఖముగ విరేచనంబగును.

ఆరగ్వధారిష్టము.

శ్లో॥ దంతీకషాయే తన్మజ్జో గుడం జీర్ణం చ నిక్షిపేత్ ॥ 36.
త మరిష్టం స్థితం మాసం పాయయేత్ తృషిమేవ వా।

తా॥ దంతివేళ్లకషాయములో రేలగుజ్జు ప్రాతబెల్లము వీనిని సమముగకలిపి 1 మాసముగాని 15 దినములుగాని యునిచి పిదప పానముచేయించిన సుఖముగ విరేచనంబగును.

తిల్వకకల్పము.

శ్లో॥ త్వచం తిల్వకమూలస్య త్యక్త్వాభ్యంతరవల్కలమ్ ॥ 37.
విశోష్య చూర్ణయిత్వా చ ద్వౌ భాగౌ గాలయే త్తతః।
రోధ్రస్యైవ కషాయేణ తృతీయం తేన భావయేత్ ॥ 38.
కషాయే దశమూలస్య తం భాగం భావితం పునః।
శుష్కం చూర్ణం పునః కృత్వా తతః పాణితలం పిబేత్ ॥ 39.
మస్తుమూత్రసురామండకోలధాత్రీఫలాంబుభిః।

తా॥ లొద్దుగువేళ్లయొక్క పైబెరడును వర్జించి యావేళ్లను ఎండనెండించి చూర్ణముచేసి 3 భాగములుచేసి 2 భాగములు లొద్దుగకషాయములోకలిపి వడియగట్టి అందులో మిగతగనుండు మఱియొకభాగమునుచేర్చి భావనచేసి యెండించి దానిని పిదప దశమూలకషాయములో భావనచేసి యెండించి యాచూర్ణము నొక కర్షప్రమాణము పెరుగుమీఁదిమీఁగడ-గోమూత్రము - సురయనుమద్యపుమీఁగడ - రేఁగుపండ్ల స్వరసము - ఉసిరికెపండుస్వరసము వీనియందు దేనిలోనైన కలిపి పానముచేయించిన చక్కఁగ విరేచనంబగును.

తిల్వకలేహము.

శ్లో॥ తిల్వకస్య కషాయేణ కల్కేన చ సశర్కరః ॥ 40.
సఘృత స్సాధితో లేహ స్సచ శ్రేష్ఠం విరేచనమ్।

తా॥ లొద్దుగుకషాయము - లొద్దుగుకల్కము వీనిని సమభాగములుగచేర్చి అందులో పంచదారకలిపి ఆవునెయ్యిబోసి లేహపాకవిధిగ వండవలయును. ఇది మిక్కిలిశ్రేష్ఠమైన విరేచనౌషధము.

సుధాకల్పము.

శ్లో॥ సుధా భినత్తి దోషాణాం మహాంత మపి సంచయమ్ ॥ 41.
ఆశ్వేవ కష్టవిభ్రంశా న్నైవ తాం కల్పయే దతః ।
మృదౌ కోష్ఠేఽబలే బాలే స్థవిరే దీర్ఘరోగిణి ॥ 42.

తా॥ జెముడు మిక్కిలివృద్ధిజెందియుండు దోషములన్నిటిని శీఘ్రముగ పోకడచును. అయినను అది మిగుల కష్టమును గలుగఁజేయును. కావున మృదుకోష్ఠముగలవారు, బలహీనులు, బాలురు, వృద్ధులు, బహుకాలము రోగముచే పీడింపఁబడినవారు లోనగువారికి ప్రయోగింపఁజనదు.

గుల్మాదిరోగములయందు సుధాప్రాశస్త్యము.

శ్లో॥ కల్ప్యా గుల్మోదరగరత్వగ్రోగమధుమేహిషు ।
పాండౌ దూషీవిషే శోఫే దోషవిభ్రాంతచేతసి ॥ 43.
సా శ్రేష్ఠా కంటకై స్తీక్ష్ణై ర్బహుభి శ్చ సమాచితా ।

తా॥ గుల్మము, ఉదరరోగము, విషోపద్రవము, చర్మరోగము, మధుమేహము, పాండురోగము, దూషీవిషము, వాపు, వాతాదిదోషాధిక్యమువలనజనించినచిత్తభ్రమ అనునీరోగములయందు జెముడుపాలను విరేచనార్థమిప్పించవలయును. మిక్కుటముగ పదునుగల ముండ్లతోఁగూడియుండు జెముడు మిగుల ప్రశస్తమైనది.

సుధాక్షీరోపయోగక్రమము.

శ్లో॥ ద్వివర్షాం వా త్రివర్షాం వా శిశిరాంతే విశేషతః ॥ 44.
తాం పాటయిత్వా శస్త్రేణ క్షీర ముద్ధారయే త్తతః ।
బిల్వాదీనాం బృహత్యోర్వా క్వాథేన సమ మేకశః ॥ 45.
మిశ్రయిత్వా సుధాక్షీరం తతోఽంగారేషు శోషయేత్ ।
పిబే త్కృత్వా తు గుటికాం మస్తుమూత్రసురాదిభిః ॥ 46.

తా॥ రెండు లేక మూడుకర్షములుగల జెముడుచెట్టును శిశిరర్తుయొక్క అంతమున శస్త్రముచే ఛేదించి అందుండిస్రవింపుపాలనుగ్రహించి దానిలో మారేడుకషాయమునుగాని, చిన్నములక - పెద్దములక వీనికషాయమునుగాని సమభాగములుగకలిపి పొయిమీఁదఁబెట్టి చక్కఁగనిగురునటుల పాకముచేసి గట్టియైనపిదప గుటికలుచేసి

ఆయా రోగానుగుణముగ పెరుగుమీఁదిమీఁగడ గోమూత్రము సురయనుమద్యము అను వానిలో కలిపి విరేచనార్థము పానము చేయించవలయును.

త్రివృతాదివిరేచనకల్పము.

శ్లో॥ త్రివృతాదీ న్నవ వరాం స్వర్ణక్షీరీం సపాతలామ్ ।
సప్తాహం స్నుక్పయఃపీతాన్ రసేనాజ్యేన వా పిబేత్ ॥ 47.
తద్వద్వ్యోషోత్తమాకుంభనికుంభాదీన్ గుడాంబునా ।

తా॥ త్రివృత్తను తెగడ - నల్లతెగడ - రేల - తెల్లలొద్దుగు - జెముడు - శంఖిని - విరజాజి - దంతి - ద్రవంతి - త్రిఫలములు - స్వర్ణక్షీరి - సంబరేణు వీనిని 7 దినములు జెముడుపాలలో భావనచేసి దానిని మాంసరసములోఁగాని ఆవునేతిలోఁగాని కలిపి పానము చేయించినను; త్రికటుకములు - త్రిఫలములు - తెల్లతెగడ - దంతి - వీనిని ఏడుదినములు జెముడుపాలలో భావనచేసి పానకములో కలిపి పానము చేయించినను; సుఖముగ విరేచనంబగును.

శ్లేష్మరోగాదులయందు శంఖిన్యాదికల్పము.

శ్లో॥ నాతిశుష్కం ఫలం గ్రాహ్యం శంఖిన్యా నిస్తుషీకృతమ్ ॥ 48.
సప్తలాయా స్తథా మూలం తే తు తీక్ష్ణవికాసినీ ।
శ్లేష్మో మయోదరగరశ్వయథ్వాదిషు కల్పయేత్ ॥ 49.

తా॥ దంతిఫలమును గ్రహించి పైబెరడునుతీసివేసి యెండలో నెండించవలయును. ఇటులనే విరజాజివేళ్లను గ్రహించవలయును. ఈరెండును తీక్ష్ణముగ శరీరమునవ్యాపించు స్వభావముగలవిగనుండును. వీనిని శ్లేష్మరోగము, ఉదరరోగము, విషము, వాపు వీనియందు విరేచనార్థము ప్రయోగించవలయును.

శంఖినీసప్తలాప్రయోగక్రమము.

శ్లో॥ అక్షమాత్రం తయోః పిండం మదిరాలవణాన్వితమ్ ।
హృద్రోగే వాతకఫజే తద్వద్గుల్మే ప్రయోజయేత్ ॥ 50.

తా॥ వాతకఫములవలన జనించినహృద్రోగము గుల్మము వీనియందు పైశంఖినీఫలము విరజాజివేళ్లు వీనిని నూరి కర్షప్రమాణముగనుంటలుజేసి దానిని సురయనుమద్యములో కలిపి కొంచెము సైంధవలవణము కలిపి యిప్పించవలయును.

దంతీద్రవంతీమూలగుణములు.

శ్లో॥ దంతిదంతస్థిరం స్థూలం మూలం దంతీద్రవంతిజమ్ ।
ఆత్తామ్రశ్యావతీక్ష్ణోష్ణ మాశుకారి వికాసి చ ॥ 51.
గురుప్రకోపి వాతస్య పిత్తశ్లేష్మవిలాయనమ్ ।

తా॥ ఏనుఁగుదంతమువలె గట్టిగను, లావుగనునుండు దంతి-ద్రవంతి అనువాని వేళ్లు కొంచెమెఱుపువర్ణము నలుపువర్ణముగలదిగ తీక్ష్ణముగ ఉష్ణముగ శీఘ్రముగ వ్యాపించునట్టి స్వభావముగలదిగ గురువుగ వాతమును ప్రకోపింపఁజేయునదిగ పిత్తశ్లేష్మముల కరగించునదిగ నుండును.

దంతీద్రవంత్యుపయోగక్రమము.

శ్లో॥ తత్క్షౌద్రపిప్పలీలిప్తం స్వేద్యం మృద్దర్భవేష్టితమ్ ॥ 52.
శోష్యం మందాతపేఽగ్న్యర్కౌ హతో హ్యస్య వికాసితామ్।
తత్పిబేన్మస్తుమదిరాతక్రపీలురసాసవైః ॥ 53.
అభిష్యన్నతను గుల్మీ ప్రమేహీ జఠరీ గరీ ।
గోమృగాజరసైః పాండు క్రిమికోష్ఠి భగందరీ ॥ 54.

తా॥ పిప్పళ్లచూర్ణమును తేనెలోకలిపి పైచెప్పిన దంతి ద్రవంతి వేళ్లకు పై భాగమునందు పూసి దర్భగడ్డిచేచుట్టి దానిపై మట్టిబూసి పుటపాకము వేసి పిమ్మట దానికిపైనుండు మట్టిమొదలగువానిని తీసివైచి మృదువుగనుండు నెండలో నెండించవలయును. ఇటులజేసిన వానియందు దోషములు హరించును. పిదప వానినిచూర్ణము చేసి అభిష్యందము, గుల్మము, ప్రమేహము, ఉదరరోగము, విషోపద్రవము అనునీ రోగములయందు పెరుఁగుమీఁగడ - మజ్జిగ - గోఁగురసము - ఆసవమునుమద్యము వీనితోడను; పాండువు, క్రిమికోష్ఠము, భగందరము, ఈరోగములయందు ఆవు - జింక - మేఁక వీనిమాంసరసములతోడను, విరేచనార్థము పానముచేయించవలయును.

దంతీద్రవంత్యాదిఘృతకల్పము.

శ్లో॥ సిద్ధం తత్క్వాథకల్కాభ్యాం దశమూలరసేన చ ।
విసర్పవిద్రధ్యలజీకక్షాదాహాన్ జయేద్ఘృతమ్ ॥ 55.
తైలం తు గుల్మమేహార్శోవిబంధకఫమారుతాన్ ।
మహాస్నేహః శకృచ్ఛుక్రవాతసంగానిలవ్యథాః ॥ 56.

తా॥ దంతివేళ్లకషాయము - దంతివేళ్లకల్కము, దశమూలములకషాయము ఆవు నెయ్యి వీనిని సమభాగములుగ నేకముజేసి ఘృతపాకవిధిగ పక్వముచేసి యాఘృతము నిప్పించిన విసర్పము, విద్రధి, అలజీ, కక్షదాహము అనునవిహరించును. పైకషాయకల్కములతో పక్వముచేయఁబడిన తైలము గుల్మము, ప్రమేహము, అర్శస్సు, మలబంధము, కఫవాతములు వీనిని పోకడచును. పైకషాయకల్కములతో పక్వముచేయఁబడిన మహాస్నేహము మలబంధము, శుక్రప్రతిబంధకము, అపానవాతబంధము వాతోపద్రవములు వీనిని పోకడచును.

విరేచనకర శ్రేష్ఠద్రవ్యములు.

శ్లో॥ విరేచనే ముఖ్యతమా నవైతే త్రివృతాదయః ।

తా॥ త్రివృత్తను తెగడ - నల్లతెగడ - రేల - లొద్దుగు - జెముడు - శంఖిని - విరజాజి - దంతి - ఎలుకచెవిచెట్టు యీ 9 ద్రవ్యములు విరేచనమునందు మిక్కిలి శ్రేష్ఠములుగ నుండును.

హారీతకీకల్పము.

శ్లో॥ హారీతకీ మపి త్రివృద్విధానే నోపకల్పయేత్ ॥ 57.

తా॥ " అథకాలేతుతచ్చూర్ణం కించిన్నాగరసైంధవమ్ "
అనుశ్లోకములచే త్రివృత్తను తెగడవేళ్లకు చెప్పియుండునట్లు కరక్కాయలను విరేచనమునం దుపయోగించవలయును.

హారీతకీమోదకకల్పము.

శ్లో॥ గుడస్యాష్టపలే పథ్యావింశతి స్స్యాత్ఫలం పలమ్ ।
దంతీచిత్రకయోః కర్షౌ పిప్పలీ త్రివృతో ర్దశ ॥ 58.
ప్రకల్ప్య మోదకా నేవం దశమే దశమేఽహని ।
ఉష్ణాంభోఽను పిబే త్ఖాదే త్త్రాక్సర్వాన్విధినాఽమునా ॥ 59.
ఏతే నిష్పరిహారా స్స్యు స్సర్వవ్యాధినిబర్హణాః ।
విశేషా ద్గ్రహణీపాండుకండూకోష్ఠార్శసాం హితాః । 60.

తా॥ 8 పలముల ప్రాఁతబెల్లములో - కరక్కాయలు 20, దంతి 1 పలము. చిత్రమూలము 1 పలము, పిప్పళ్ళు 2 కర్షములు, త్రివృత్తు 2 కర్షములు వీనినిచేర్చి చక్కఁగనూరి 10 మోదకములను (అనఁగాకుడుములను) జేసి పదిదినములకొకపర్యా

యము ఒక మోదకమునిప్పించి యుష్ణోదకమును త్రాగించవలయును. ఇటుల 10 మోదకములను భుజింపఁజేసిన సర్వవ్యాధులు నివర్తించును. మఱియు నీమోదకములు గ్రహణి, పాండువు, దురద, కోశరోగము, అర్శోరోగము, వీనియందు మిక్కిలి హితకరము.

విరేచనౌషధోపయోగక్రమము.

శ్లో॥ అల్పస్యాపి మహార్థత్వం ప్రభూతస్యాల్పకర్మతామ్ ।
కుర్యా త్సంశ్లేషవిశ్లేషకాలసంస్కారయుక్తిభిః ॥ 61.

తా॥ బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు సంశ్లేషము (అనఁగా తగినయౌషధములను చేర్చుట) విశ్లేషము (అనఁగా కాలానుగుణముగ నౌషధములోఁజేరిన యోషధులను వర్జించుట) మధ్యాహ్నాదికాలము సంస్కారము అనఁగా పాకము యుక్తి (అనఁగా ఆయాకాలము ననుసరించి ద్రవ్యపరిమాణములను దెలిసికొనుట) వీనిచే మాత్రావీర్యములు అల్పముగనుండు నౌషధమునకు అధికవీర్యమును, మాత్రావీర్యములధికముగనుండు నౌషధములకు అల్పవీర్యమును కలుగఁజేసి యిప్పించవలయును.

విరేచనౌషధానుపానములు.

శ్లో॥ త్వక్కేసరామ్రాతకదాడిమైలాసితోపలామాక్షికమాతులుంగైః ।
మద్యైశ్చ తైస్తైశ్చ మనోనుకూలైర్యుక్తాని దేయాని విరేచనాని ॥

తా॥ లవంగపట్ట - నాగకేసరములు - అంబాళము - దానిమ్మపండు - ఏలకులు - పంచదార - తేనె - మాదీఫలము - పలుదెఱఁగులైన మద్యములు - ఇట్టి మనస్సునకు ప్రియమైన వస్తువులలోఁ జేర్చి విరేచనౌషధముల నిప్పించవలయును.

ద్వితీయాధ్యాయము

ముగిసెను.

శ్రీరస్తు.

అష్టాంగహృదయము.

తృతీయాధ్యాయము.

వమనౌషధమును, విరేచనౌషధమును శరీరబల దేశకాలాదుల ననుసరించి విధిప్రకారము ప్రయోగించకుండుటంజేసి హీనమిథ్యాతియోగమువలన ననేకరోగములు కలుగును. అట్టి రోగములకు చికిత్సలను తెలియపరచుటకై వమనవిరేచనవ్యాపత్సిద్ధ్యధ్యాయమును జెప్పుచున్నాఁడు.

వమనవిరేచనవ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వమనవిరేచనవ్యాపత్సిద్ధిం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వమన విరేచన కల్పాధ్యాయ నిరూపణానంతరము వమనవిరేచనౌషధసేవనవలన జనించెడు నుపద్రవములకు చికిత్సలను తెలియఁజేయు వమనవిరేచన వ్యాపత్సిద్ధియను నీ యధ్యాయమును వివరించెదము.

వమనవ్యాపత్సామాన్యచికిత్స.

శ్లో॥ వమనం మృదుకోష్ఠేన క్షుద్వతాల్పకఫేన వా ।
అతితీక్ష్ణహిమస్తోక మజీర్ణే దుర్బలేన వా ॥ 1.
పీతం ప్రయాత్యధ స్తస్మి న్నిష్టహాని ర్కఫోదయః ।
వామయే త్తం పున స్స్నిగ్ధం స్మర న్పూర్వ మితిక్రమమ్ ॥ 2.

తా॥ మృదుకోష్ఠముగలవానికిఁగాని ఆఁకలిగలవానికిఁగాని స్వల్పకఫముగలవానికిఁగాని అజీర్ణరోగికిఁగాని దుర్బలునికిఁగాని అతితీక్ష్ణముగ శీతముగ స్వల్పపరిమాణముగలదిగనుండు వమనౌషధమును పానముచేయించిన నది అధోభాగమునుజేరును. అందువలన వమనముకాకుండుటయేగాక, కఫముసగావృద్ధిఁజెందును. కావుననట్టివానికి మరల

స్నేహకర్మను చేయించి పూర్వము ఏదోషముచే వమనము కాకపోయెనో ఆదోషమును చక్కగ పర్యాలోచించి మరల వమనౌషధమునిప్పించి వమనము చేయించవలయును.

విరేచనవ్యాపత్సామాన్యచికిత్స.

శ్లో॥ అజీర్ణిన శ్లేష్మవతో వ్రజత్యూర్ధ్వం విరేచనమ్।
అతితీక్ష్ణోష్ణలవణ మహృద్య మతిభూరి వా॥ 3.
తత్ర పూర్వోదితా వ్యాపత్సిద్ధి శ్చ న తథా పిబేత్।
ఆమాశయే తిష్ఠతి తత స్తృతీయం నా వచారయేత్॥ 4.
అన్యత్ర సాత్మ్యా ద్ధృద్యా ద్వా భేషజా న్నిరపాయతః।

తా॥ అజీర్ణముగలవానికిని, శ్లేష్మ మధికముగ వృద్ధిజెందియుండు వానికిని మిక్కిలితీక్ష్ణముగను ఉష్ణముగను లవణముగను, లేక, మనఃప్రియకరముకానిదిగను లేక అధికప్రమాణముగలదిగను నుండువిరేచనౌషధము నిప్పించిన నది ఊర్ధ్వభాగమును జెంది వమనమునుగలుగజేసును. అందువలన విరేచనముకాకుండుటయేగాక దోషము సగావృద్ధియగును. అట్టివానికి పూర్వ మేదోషమువలన విరేచనముకాకుండెనో యాదోషమును చక్కగ పర్యాలోచించి మరల స్నేహకర్మనుచేయించి విరేచనౌషధమునిప్పించవలయును. ఇటుల ప్రయోగింపబడిన విరేచనౌషధముసయితము ఆమాశయముసందుండక వమనంబైనచో నట్టివానికి మూడవపర్యాయము విరేచనౌషధమిప్పింపంజనదు. అయితే రోగికి సాత్మ్యముగను మనఃప్రియముగను ఉపద్రవమును గలుగజేయనిదిగను నుండునౌషధమును మూడవపర్యాయము మిప్పింపనగును.

విరేచనాయోగ లక్షణము.

శ్లో॥ అస్నిగ్ధస్విన్నదేహస్య పురాణం రూక్ష మౌషధమ్॥ 5.
దోషానుత్క్లేశ్య నిర్హర్తు మశక్తం జనయే ద్గదాన్।
విభ్రంశం శ్వయథుం హిధ్మం తమసో దర్శనం తృషమ్॥ 6.
పిండికోద్వేష్టనం కండూ మూరోర్వా సాదం వివర్ణతామ్।
స్నిగ్ధస్విన్నస్య వాత్యల్పం దీప్తాగ్నే ర్జీర్ణ మౌషధమ్॥ 7.
శీతై ర్వా స్తబ్ధ మామే వా సముత్క్లేశ్య హరే న్మలాన్।
తానేవ జనయే ద్రోగా నయోగ స్సర్వఏవ సః॥ 8.

తా॥ రోగిశరీరమునకు స్నేహస్వేదకర్మములను జేయించక ప్రాఁతిదగను రూక్షగను నుండువిరేచనౌషధము నిప్పించినయది దోషములను తమస్థానమునందుండి చలింపఁజేసి విభ్రంశము, వాపు, ఎక్కిళ్ళు, నేత్రములకు చీఁకట్లుకమ్మట, దప్పి, పిక్కల యందునొప్పి, దురద, తొడలయందశక్తి, శరీరమునందు వికారవర్ణము, మొదలగు నుపద్రవములను గలుగఁజేయును. మఱియు స్నేహస్వేదకర్మములను చేయించికొని యుండు వానికి విరేచనౌషధము స్వల్పముగ నిప్పించిన నది జీర్ణమై విరేచనమును గలుగఁజేయకుండును. లేక శీతముచే స్తబ్ధమై ఆమాశయమును జెంది దోషములను స్వస్థానములో చలింపఁజేసి పైచెప్పిన విభ్రంశము మొదలగురోగములను గలుగఁజేసును. ఇది యంతయు విరేచనాయోగమనంబడును.

విరేచనాయోగ చికిత్స.

శ్లో॥ తం తైలలవణాభ్యక్తం స్విన్నం ప్రస్తరశంకరైః।
నిరూఢం జాంగలరసై ర్భోజయిత్వానువాసయేత్ ॥ 9.
ఫలమాగధికాదారుసిద్ధతైలేన మాత్రయా।
సిద్ధం వాతహరై స్నేహైః పున స్తీక్ష్ణేన శోధయేత్ ॥ 10.

తా॥ పైచెప్పినప్రకారము దోషములు స్వస్థానములో చలించియుండువానికి లవణమును నువ్వులనూనెలోచేర్చి యభ్యంజనము చేయించి సూత్రస్థానమునందు స్వేదవిధ్యధ్యాయములో చెప్పియుండు ప్రస్తరశంకరమును స్వేదకర్మములనుచేయించి జాంగలదేశజంతుమాంస రసముతో నాహారమును భుజింపఁజేసి మ్రంగపండు - పిప్పళ్లు - దేవదారు వీనిని సమభాగములుగచేర్చి పక్వముచేయఁబడిన తైలము చే మాత్రగా అనువాసనవస్తిని ప్రయోగించవలయును. పిదప వాతహరద్రవ్యములతో పక్వముచేయఁబడిన స్నేహములచే స్నిగ్ధశరీరికి మరల తీక్ష్ణవిరేచనౌషధము నిప్పించిదోషములను వెలిపుచ్చవలయును.

విరేచనమిథ్యాయోగజరోగచికిత్స.

శ్లో॥ బహుదోషస్య రూక్షస్య మందాగ్నే రల్పమౌషధమ్।
సోదావర్తస్య చోత్క్లేశ్యదోషా న్మార్గం నిరుధ్య తైః॥ 11.
భృశ మాధ్మాపయే న్నాభిం పృష్ఠపార్శ్వశిరోరుజమ్।
శ్వాసం విణ్మూత్రవాతానాం సంగం కుర్యా చ్చ దారుణమ్॥

అభ్యంగస్వేదవర్త్యాదినిరూహానువాసనమ్ ।
ఉదావర్తహరం సర్వం కర్మాధ్మాతస్య శస్యతే ॥ 13.

తా॥ దోషాధిక్యముగలవాఁడును, రూక్షకోష్ఠముగలవాఁడును, అగ్నిమాంద్యముగలవాఁడును, ఉదావర్తరోగముగలవాఁడును నైనరోగికి ఔషధమునుస్వల్పప్రమాణముగ నిప్పించిన నది వాతాదిదోషములను తమతమస్థానములనుండి చలింపఁజేసి స్రోతోమార్గముల నడ్డగించి యాదోషములతోఁ జేరి మిక్కుటముగ నాభిప్రదేశము నుబ్బునటులఁజేయుటయేగాక వీపు, పార్శ్వములు, శిరము వీనియందునొప్పి, శ్వాసము, దారుణమైన మలమూత్ర అపానవాతప్రతిబంధము, వీనినిగలుగఁజేయును. అటుల నాభి యుబ్బియుండువానికి అభ్యంగము, స్వేదవర్తి, నిరూహానువాసనవస్తికర్మలు, ఉదావర్తహరచికిత్సలు వీనినన్నిటిని చేయించవలయును.

విరేచనమిథ్యాయోగజనితరోగమునకు పేయ.

శ్లో॥ పంచమూలయవక్షారవచాభూతికసైంధవైః ।
యవాగూస్సుకృతా శూలవిబంధానాహనాశినీ ॥ 14.

తా॥ పంచమూలములు - యవక్షారము - వస - నేలవేము లేక కామంచిపూరి సైంధవలవణము వీనినిసమభాగములుగచేర్చి చక్కఁగ పక్వముచేయఁబడిన యవాగు అను గంజి నిప్పించిన శూలలు, మలమూత్రాదిబంధము, కడుపుబ్బరము, ఇవిహరించును.

విరేచనమిథ్యాయోగజనితప్రవాహికాదిచికిత్స.

శ్లో॥ పిప్పలీదాడిమక్షారహింగుశుంఠ్యమ్లవేతసాన్ ।
ససైంధవాన్ పిబేన్మద్యై స్సర్పిషోష్ణోదకేన వా ॥ 15.
ప్రవాహికాపరిస్రావే వేదనాపరికర్తనే ।

తా॥ పిప్పళ్ళు - దానిమ్మ - యవక్షారము - ఇంగువ - సొంటి - పుల్లబ్రబ్బలి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి అందులోఁ గొంచెముగసైంధవలవణము జేర్చి మద్యములోఁగాని అవునేతిలోఁగాని ఉష్ణోదకములోఁగాని కలిపి పానము చేయించిన ప్రవాహిక, పరిస్రావము, శూల, పరికర్తనము, అను నీ రోగములు హరించును.

మలమూత్రాదులనడ్డగించుటవలనకలుగునుపద్రవములు.

శ్లో॥ పీతౌషధస్య వేగానాం నిగ్రహాన్మారుతాదయః ॥ 16.
కుపితా హృదయం గత్వా ఘోరం కుర్వంతి హృద్గ్రహమ్ ।

హిధ్మాపార్శ్వరుజాకాసదైన్యలాలాక్షివిభ్రమైః ॥ 17.
జిహ్వాం ఖాదతి నిస్సంజ్ఞో దంతాన్ కటకటాపయన్ ।

తా॥ విరేచనౌషధమును పుచ్చుకొనినవాఁడు మలమూత్రాది వేగముల నడ్డగింపఁజనదు. అట్లు అడ్డగించినచో వాతాదిదోషములు మిక్కుటముగఁ బ్రకోపించి హృదయమునుజేరి అధోమార్గనందుపట్లు, ఎక్కిళ్ళు, పార్శ్వశూల, కాసము, దౌర్బల్యము, జొల్లుకారుట, కండ్లుతిరుగుట, నాలుకనుకొరికికొనుట, ప్రజ్ఞలేకుండుట, పండ్లుకటకటయనికొరుకుట, మొదలగునుపద్రవములను కలుగఁజేయును.

మలాది వేగముల నడ్డగించుటవలన కలుగునుపద్రవములకు చికిత్స.

శ్లో॥ న గచ్ఛేద్విభ్రమం తత్ర వామయేదాశు తం భిషక్ ॥ 18.
మధురైః పిత్తమూర్ఛార్తం కటుభిః కఫమూర్ఛితమ్ ।
పాచనీయైస్తత శ్చాస్య దోషశేషం విపాచయేత్ ॥ 19.
కాయాగ్నిం చ బలం చాస్య క్రమేణాభిప్రవర్ధయేత్ ।

తా॥ పైఁజెప్పిన మూర్ఛావస్థతోఁ గూడియుండు రోగికి బుద్ధిమంతుఁడగు వైద్యుఁడు పిత్తజమూర్ఛయందు మధురౌషధములచేతను, కఫజమూర్ఛయందు కారముగనుండు నౌషధములచేతను శీఘ్రముగ వమనముచేయించి కడుపులో శేషించియుండు దోషమును పాచనీయద్రవ్యములచే జీర్ణముగునట్లుల జేయవలయును. మఱియు నీరోగికి జాఠరాగ్ని, శరీరబలము, వీనిని క్రమక్రమముగ వృద్ధిచేయించవలయును.

అధికవమనంబగుటచే కలుగు హృదయపీడకు చికిత్స.

శ్లో॥ పవనేనాతివమతో హృదయం యస్య పీడ్యతే ॥ 20.
తస్మై స్నిగ్ధామ్లలవణం దద్యాత్పిత్తకఫేఽన్యథా ।

తా॥ వమనమధికంబుగనై వాతముచే హృదయమునందు పీడగలిగియుండు రోగికి స్నిగ్ధముగ - పుల్లగ - ఉప్పగనుండు నన్నపానాదుల నిప్పించవలయును. పిత్తకఫములు ప్రకోపమును జెందకయుండినచో మధురముగ శీతముగ నుండు నన్నాదుల నిప్పించవలయును.

వమనవిరేచనముల నడ్డగించుటవలన జనించు నుపద్రవములకుచికిత్స.

శ్లో॥ పీతౌషధస్య వేగానాం నిగ్రహేణ కఫేన వా ॥ 21.
రుద్ధోఽతివా విశుద్ధస్య గృహ్ణాత్యంగాని మారుతః ।

స్తంభ వేపథునిస్తోదసాదోద్వేష్టా ర్తిభేదనైః ॥ 22.
తత్ర వాతహరం సర్వం స్నేహస్వేదాది శస్యతే ।

తా॥ వమనవిరేచనౌషధములను సేవించినవానికి మలమూత్రాదివేగముల నడ్డగించుటచేఁగాని కఫముచేఁగాని వాతము అడ్డగింపఁబడి అవయవములు పట్టుకొనినను లేక శుద్ధకోష్ఠముగలవానికి వాతము ప్రకోపించి అంగములయందు స్తబ్ధత్వము, వణఁకు, సూదితోపొడుచునటులపోట్లు, బలహీనత, నొప్పి, చీల్చునటుల వేదన యీ యుపద్రవములుకలిగిన వాతహరములైన స్నేహస్వేదాది చికిత్సలవన్నిటిని చేయవలయును.

విరేచనాతియోగము.

శ్లో॥ బహుతీక్ష్ణ క్షుధార్తస్య మృదుకోష్ఠస్య భేషజమ్ ॥ 23.
హత్వాశు విట్పిత్తకఫాన్ ధాతూ నాస్రావయే ద్ద్రవాన్ ।

తా॥ మిక్కిలియాఁకలిగలవాఁడును, మృదుకోష్ఠముగలవాఁడును నైన మనుజునికి తీక్ష్ణముగనుండు విరేచనౌషధము నధికముగ నిప్పించిన నది మలపిత్తకఫముల నతిశీఘ్రముగ చెరచి రసాదిధాతువులను ద్రవరూపముగ వెడలింపజేయును. ఇది విరేచనాతియోగ మనంబడును.

విరేచనాతియోగచికిత్స.

శ్లో॥ తత్రాతియోగే మధురైః శ్లేష్మ మౌషధ ముల్లిఖేత్ ॥ 24.
యోజ్యోఽతివమనే రేకో విరేకే వమనం మృదు ।
పరిషేకావగాహాద్యైః సుశీతైః స్తంభయేచ్చ తమ్ ॥ 25.

తా॥ పై విరేచనాతియోగమునందు శేషించియుండు విరేచనౌషధమును మధుద్రవ్యములచే పైకి వెడలింపఁజేయవలయును. అటులజేసియు వమనంబధికముగ నైనచో విరేచనమునకిప్పించవలయును. విరేచనంబధికముగనయినచో మృదువైనవమనౌషధమును ప్రయోగించవలయును. మిక్కిలి శీతముగనుండు పరిషేకము - అవగాహము చల్లనిగాలి మొదలగువానిచే విరేచనాతియోగమునం దుపచరించవలయును.

విరేచనాతియోగహరమంథము.

శ్లో॥ అంజనం చందనోశీరమజ్జాసృక్శర్కరోదకమ్ ।
లాజచూర్ణైః పిబే న్మంథ మతియోగహరం పరమ్ ॥ 26.

తా॥ రసాంజనము - చందనము - వట్టివేరు - మజ్జ - రక్తము - పంచదార - ఉదకము వీనిలో వరిపేలాలచూర్ణమునుకలిపి పానముచేయించిన అధికవిరేచనమును నిలుపును.

వమనాతియోగహరౌషధము.

శ్లో॥ వమనస్యాతియోగే తు శీతాంబుపరిషేచితః ।
పిబేత్ఫలరసైర్మంథం సఘృతక్షౌద్రశర్కరమ్ ॥ 27.
సోద్గారాయాం భృశంఛర్ద్యాంమూర్వాయాధాన్యముస్తయోః ।
సమధూకాంజనం చూర్ణం లేహయేన్మధుసంయుతమ్ ॥ 28.

తా॥ అధికముగ వమనమైనచో శీతోదకమునుశరీరముపై చిలకరించి ద్రాక్షపండురసములో వరిపేలాలచూర్ణమునుకలిపి అందులో తేనె శర్కర నెయ్యిచేర్చి పానముచేయించవలయును. ఓంకరము మిక్కుటముగ కలిగియుండినయెడల చాగ - ధనియాలు - తుంగముస్తలు - యష్టిమధుకము - రసాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి తేనెలోకలిపి నాకించవలయును.

వమనకాలాంతఃప్రవిష్టజిహ్వాచికిత్స.

శ్లో॥ వమనేఽంతఃప్రవిష్టాయాం జిహ్వాయాం కబళగ్రహాః ।
స్నిగ్ధామ్లలవణా హృద్యా యూషమాంసరసా హితాః ॥ 29.
ఫలాన్యమ్లాని ఖాదేయుస్తస్యచాన్యేఽగ్రతో నరాః ।
నిసృతాం తు తిలద్రాక్షాకల్కలిప్తాం ప్రవేశయేత్ ॥ 30.

తా॥ వాంతియగునపుడు నాలుకలోనికిడ్చికొనిపోయినచో కబళగ్రహములు; ఘృతాదిస్నేహములు చేర్చంబడినవిగ, పుల్లగ, ఉప్పగ, మనస్సుకిష్టముగనుండు కట్టులు; మాంసరసము వీనినిప్పించవలయును. మఱియు నారోగి చూచుచుండఁగా పుల్లగనుండు పండ్లను ఇతరులఁదినునటులంజేయవలయును. ఇటులజేసిన నాలుక పైకివచ్చును; తోడనే యానాలుకకు నువ్వులు ద్రాక్షపండు వీనినినూరి కల్కముజేసి పూయవలయును.

వాగ్గ్రహవాతరోగచికిత్స.

శ్లో॥ వాగ్గ్రహానిలరోగేషు ఘృతమాంసోపసాధితామ్ ।
యవాగూం తనుకాం దద్యాత్స్నేహస్వేదౌ చ కాలవిత్ ॥ 31.

తా॥ నోరుపట్టుకొనుట మొదలగువాతరోగములయందు ఆవునెయ్యి మాంసము వీనితో పక్వముచేయఁబడి తేటగనుండుగంజిని పానము చేయించవలయును; కాలావస్థాదులను తెలిసికొనియుండు వైద్యుఁడు స్నేహస్వేదకర్మములను చేయవలయును.

జీవితరక్తపిత్తపరీక్ష.

శ్లో॥ అతియోగాచ్చ భైషజ్యం జీవం హరతి శోణితమ్ ।
తజ్జీవాదాన మిత్యుక్త మూనత్తే జీవితం యతః ॥ 32.
శునే కాకాయ వా దద్యా త్తేనాన్న మసృజా సహ ।
భుక్తే తస్మిన్ వదే జ్జీవ మభుక్తే పిత్త మాదిశేత్ ॥ 33.
శుక్లం వా భావితం వస్త్ర మావానం కోష్ణవారిణా ।
ప్రక్షాళితం వివర్ణం స్యా త్పిత్తే శుద్ధం తు శోణితే ॥ 34.

తా॥ అధికముగ విరేచనౌషధము నిచ్చినపుడు ప్రాణాధారమైన జీవమను పేరుగలరక్తమును వెడలింపఁజేయును. అందువలన నాయౌషధమును జీవాదానమని ఋషులుచెప్పుదురు. పిత్తము రక్తము వీనికి గంధము వర్ణము ఇవి సముముగనుండుటం జేసి యాయౌషధాతియోగమువలన వెడలిన జీవితరక్తమువందు నిది జీవితరక్తమో లేక పిత్తమో యనుశంకగలుగును. కావున నిఁకఁజెప్పఁబోయెడు ప్రకారము పరీక్షించవలయును. విరేచనంబగునపుడు ఔషధాతియోగమువలన రక్తమువలె వెడలినదానిని గ్రహించి అందులో అన్నముకలిపి కుక్కకుగాని కాకికిగాని వేయవలయును. అటుల వేసినయన్నమును ఆజంతువుఁలుభుజించినయెడల నది జీవరక్తమనియు భుజించనిచో పిత్తమనియు నిర్ధేశించవలయును. మఱియును పైరక్తమును గ్రహించి దానిలో తెల్లని వస్త్రమును తడిపి యెండించి మరల ఉష్ణోదకములో పుఁపిమిన యావస్త్రము తెల్లగనుండిన జీవరక్తమనియు, వికారవర్ణముగనుండిన పిత్తమనియు తెలిసికొనవలయును.

జీవితరక్తస్రావచికిత్స.

శ్లో॥ తృష్ణామూర్ఛామదార్తస్య కుర్యా దామరణం క్రియామ్ ।
రక్తపిత్తాతిసారఘ్నీం తస్యాశు ప్రాణరక్షణీమ్ ॥ 35.
మృగగోమహిషాజానాం సద్యస్కం జీవతా మసృక్ ।
పిబే జ్జీవాభిసంధానం జీవం తద్ధ్యాశు యచ్ఛతి ॥ 36.
తదేవ దర్భమృదితం రక్తం వస్తౌ నిషేచయేత్ ।

తా॥ అధికముగవిరేచన మగుటవలన జీవరక్తము వెలువెడలినచో దప్పి, మూర్ఛ, భ్రమ మొదలగునుపద్రవములుకలుగును. అట్టిసమయమునందు రక్తపిత్తాతిసారమును పోగొట్టునదియు ప్రాణములను రక్షించునదియునైన చికిత్స నతిశీఘ్రముగ చేయుటయేగాక ప్రాణముతోఁగూడియుండు జింక ఆవు బఱ్ఱె మేఁక అనువానిశరీరములోనుండి అపుడే రక్తమునుతీసి యారోగికి పానముచేయించిన నతఁడు జీవించును. పై జింకమొదలగువానిరక్తములలో పచ్చిదిగనుండు దర్భగడ్డినివేసి పిసికి యారక్తమును వస్తికర్మయందు ప్రయోగించవలయును.

జీవితరక్తస్రావమునందు వస్తికర్మ.

శ్లో॥ శ్యామాకాశ్మర్యమధుకదూర్వోశీరైః శృతం పయః ॥ 37.
ఘృతమండాంజనయుతం వస్తిం వా యోజయేద్ధిమమ్ ।
పిచ్ఛావస్తిం సుశీతం వా ఘృతమండానువాసనమ్ ॥ 38.

తా॥ నల్లసుగంధిపాల - గుమ్మడు - యష్టిమధుకము - గరికె - వట్టివేరు - అనువానిని సమభాగములుగ చేర్చి కాఁచఁబడిన ఆవుపాలలో నేతిమీఁగడ రసాంజనము వీనినికలిపి శీతలముగ వస్తికర్మను ప్రయోగించవలయును. లేక నేతిమీఁదపేరియుండు మీఁగడచే పిచ్ఛావస్తిని అనువాసనవస్తిని ప్రయోగించవలయును.

విరేచనాతియోగజగుదభ్రంశచికిత్స.

శ్లో॥ గుదం భ్రష్టం కషాయైశ్చ స్తంభయిత్వా ప్రవేశయేత్ ।
విసంజ్ఞం శ్రావయేత్సామ వేణుగీతాదినిస్స్వనమ్ ॥ 39.

తా॥ విరేచనాతియోగమువలన గుదము వెలికి వచ్చెనేని ఆగుదమునకు వగరు రసముగల ద్రవ్యములతో కాఁచఁబడిన కషాయమునఁ బూసి లోనికిఁ ద్రోయవలయును. అట్టిసమయమున రోగికి స్పృజ్ఞలేనుండిన సామవేదగానము, పిల్లంగ్రోవిశబ్దము మొదలగు మధురశబ్దములను వినిపించవలయును.

తృతీయాధ్యాయము ముగిసెను.

శ్రీ రస్తు.

అష్టాంగహృదయము.

చతుర్థాధ్యాయము.

" వమనవిరేచనకర్మలు రోగములను పోఁగొట్టునటులనే వస్తికర్మ సర్వరోగములను పరిహరింపఁజేయుటచే వమనవిరేచనవ్యాపత్సిద్ధ్యధ్యాయ నిరూపణానంతరము వస్తికల్పాధ్యాయము చెప్పఁబడుచున్నయది. "

వస్తికల్పాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో దోషహరణసాకల్యం వస్తికల్పం వ్యాఖ్యాస్యామః।
ఇతిహ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥

తా॥ వమనవిరేచన వ్యాపత్సిద్ధ్యధ్యాయ నిరూపణానంతరము సకలదోషములను హరింపఁజేయు వస్తికల్పములను తెలియపరచునట్టి వస్తికల్పమును నీయధ్యాయమును వివరించెదము.

సర్వరోగహరవస్తికల్పము.

శ్లో॥బలాంగుడూచీంత్రిఫలాంసరాస్నాందిప్వపంచమూలంచపలోన్మితాని।
అష్టౌఫలాన్యర్ధతులాంచమాంసాచ్ఛాగాత్పచేదప్సుచతుర్థశేషమ్॥ 1.
పూతో యవానీఫలబిల్వకుష్ఠవచాశతాహ్వాఘనపిప్పలీనాం।
కల్కై ర్గుడక్షౌద్రఘృతైస్సతైలై ర్యుక్తస్సుఖోష్ణోలవణాన్వితశ్చ॥2.
వస్తిః పరం సర్వగదప్రమాథీ స్వస్థే హితో జీవనబృంహణశ్చ।
వస్తౌ చ యస్మిన్ పఠితో నకల్కః సర్వత్రదద్యాదముమేవతత్ర॥3.

తా॥ ముత్తవపులగము - తిప్పతీఁగె - త్రిఫలములు - సన్నరాస్నము - దశమూలములు ఇవి దినుసుకొక్కొకపలము, మ్రంగపండ్లు 8, మేఁకమాంసము 50 పల

ములు వీనినిఉదకములో వైచి నాలవభాగము మిగులునటుల కషాయముకాఁచి వడియగట్టి అందులో ఓమము - మ్రంగవండు - మారేడు - చెంగల్వకోష్టు - వస - పిల్లిపీఁచర - తుంగముస్తలు - పిప్పళ్లు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కలిపి మఱియు దానిలో బెల్లము తేనె నెయ్యి నువ్వులనూనె సైంధవలవణము వీనినిచేర్చి సుఖోష్ణముగనుండు నాకషాయముచే వస్తికర్మను ప్రయోగించిన సమస్తరోగములు హరించును. దీనిని వస్తికర్మయందు స్వస్థశరీరుల కుపయోగించిన ఆయుర్వృద్ధి శరీరపుష్టియుఁగలుగును. వస్తికషాయమునకు కల్కమును చెప్పకుండు స్థానములలో నీరోగమునందుచెప్పియుండు కల్కమును చేర్చుకొనవలయును.

"తతః క్వాథచతుర్థాంశం స్నేహం వాతే ప్రకల్పయేత్। పిత్తే స్వస్థే చ షష్ఠాంశ మష్టమాంశం కఫాధికే"

వాతరోగమునందువస్తికషాయములో 4 భాగములు ఘృతాదిస్నేహమును చేర్చుకొనవలయును. పిత్తరోగముస్వస్థశరీరము ఇవిగలవారికి 6 వ భాగము స్నేహమును, కఫాధిక్యమునందు కషాయమున కెనిమిదవభాగము స్నేహమును చేర్చవలయుననితంత్రాంతరమునందు చెప్పఁబడియుండుటవలన పైవస్తికషాయములో 4 భాగములు నువ్వులనూనె చేర్చవలయును. "స్వస్థే కల్కపలద్వయమ్।" అనువచనమునుబట్టి పైకషాయములో యవాన్యాదికల్కమును 2 పలములు చేర్చుకొనవలయును.

వాతరోగహరనిరూహకల్పము.

శ్లో॥ ద్విపంచమూలస్యరసోమ్లయుక్తస్సచ్ఛాగమాంసస్యసపూర్వకల్కః।
త్రిస్నేహయుక్తః ప్రవరోనిరూహ స్సర్వానిలవ్యాధిహరః ప్రదిష్టః।

తా॥ దశమూలములు - మేఁకమాంసము వీనికషాయములో కలిని కలిపి అందులో పైసర్వరోగహరవస్తికల్పమునకు చెప్పియుండు యవాన్యాది ద్రవ్యకల్కము నెయ్యి క్రొవ్వు మజ్జ యీమూడుస్నేహములును మిశ్రముజేసి నిరూహవస్తిని ప్రయోగించవలయును. ఇది మిక్కిలి శ్రేష్ఠమైనది. వాతరోగములనన్నిటిని పోఁగొట్టునని మహర్షులు చెప్పుచున్నారు.

బలాదిదీపనవస్తికల్పము.

శ్లో॥ బలాపటోలీలఘుపంచమూలంత్రాయంతికైరండయవాత్సుసిద్ధాత్
ప్రస్థోరసాచ్ఛాగరసార్ధయుక్తస్సాధ్యఃపునః ప్రస్థసమస్సయావత్ ॥ 5.
ప్రియంగుకృష్ణాఘనకల్కయుక్తస్సతైలసర్పి ర్మధుసైంధవశ్చ।
స్యాద్దీపనోమాంసబలప్రదశ్చచక్షుర్బలంచోపదధాతి సద్యః ॥ 6.

తా॥ ముత్తవపులగము - చేగుపొట్ల - లఘుపంచమూలములు - కలుగ్రొనుగు- ఆముదము-యవలు వీనిని సమభాగములుగ గ్రహించి యుదకములోవైచి కాచఁబడిన కషాయము 1 ప్రస్థము, మేకమాంసము $\frac{1}{2}$ ప్రస్థము ఇటులనీ రెంటిని నేకముజేసి మరలనొకప్రస్థము మిగులునటులకాఁచి అందులో ప్రేంకణము - పిప్పళ్లు - తుంగముస్తలు వీనికల్కము - నువ్వులనూనె - నెయ్యి - తేనె - సైంధవలవణము వీనిని చేర్చి వస్తికర్మను ప్రయోగించవలయును. ఈవస్తికషాయము అగ్నిదీపనము, శరీరబలము, వీనినిగలుగఁజేయుటయే గాక తక్షణమే నేత్రములకు హితముగలుగఁజేయును.

శ్లేష్మవాతజరోగముల కేరండమూలాదివస్తికల్పము.

శ్లో॥ఏరండమూలా త్త్రిపలం పలాశా త్తథాపలాంశంలఘుపంచమూలమ్॥
రాస్నా బలా చ్ఛిన్నరుహాశ్వగంధాపునర్నవారగ్వధదేవదారు ॥ 7.
ఫలానిచాష్టౌ సలిలాఢకాభ్యాం విపాచయే దష్టమశేషితేఽస్మిన్ ।
వచాశతాహ్వాహపుషాప్రియంగుయష్టీకణావత్సకబీజముస్తమ్ ॥ 8.
దద్యాత్సుపిష్టంసహ తార్క్ష్యశైలమక్షప్రమాణంలవణాంశయుక్తమ్।
సమాక్షికస్నైలయుతస్సమూత్రోన వస్తిరయం ల్లేఖనదీపనోఽసౌ ॥ 9.
జంఘోరుపాదత్రికపృష్ఠకోష్ఠహృద్గుహ్యశూలంగురుతాంవిబంధమ్।
గుల్మాశ్మవర్ధ్మగ్రహణీగుదోత్థాంస్తాంస్తాంశ్చరోగాన్కఫవాతజాతాన్॥

తా॥ ఆముదపువేళ్లు 3 పలములు - మోదుగు 3 పలములు - హ్రస్వపంచమూలములు 1 పలము - దుంపరాస్నము - ముత్తవపులగము - తిప్పతీఁగె - పెన్నేరుగడ్డ- గలిజేరు - రేల - దేవదారు ఇవిదినుసుకొక్కొకపలము, మ్రంగపండ్లు 8 వీనిని 2 అఢకములయుదకములోవైచి 8 వ భాగము మిగులునటుల కషాయము కాఁచి అందులో వస- సదాప - బోడతరము - ప్రేంకణము - యష్టిమధుకము - పిప్పళ్లు - కొడిసెవిత్తులు - తుంగముస్తలు - రసాంజనము అనువానిని దినుసుకు కర్షప్రమాణము చొప్పున గ్రహించి చక్కఁగనూరి కలిపి అందులో సైంధవలవణము (1) కర్షము చేర్చి దానిలో తేనె నువ్వులనూనె గోమూత్రముపోసి వస్తినిప్రయోగించిన పిక్కలు, తొడలు, కాళ్లు, ముడ్డిపూస, వీపు, కోష్ఠము, ఱొమ్ము, గుదము, వీనియందలిశూలలు, గురుత్వము, మలబంధము, గుల్మము, అశ్మరి, వృద్ధి, గ్రహణి, అర్శాంకురములు, కఫవాతముల వలన జనించునసేకరోగములు నివియన్నియునివర్తించును. మఱియు నీవస్తి మలమును శోధించి అగ్నిదీపనమును గలుగఁజేయును.

పిత్తరోగహరవస్తికల్పము.

శ్లో॥ యష్ట్యాహ్వరోధ్రాభయచన్దనైశ్చ శృతంపయోగ్ర్యాంకమలోత్పలైశ్చ
సశర్కరాక్షౌద్రయుతంసుశీతంపిత్తామయాన్హంతిసజీవనీయమ్॥ 11.

తా॥ ఆవుపాలలో యష్టిమధుకము - లొద్దుగు - వట్టివేరు - చందనము - తామర పువ్వు - నల్లకలువ - వీనినిసమభాగములుగచేర్చి చక్కగకాచి అందులో శర్కర, తేనె జీవనీయద్రవ్యములు వీనినికలిపి శీతముగవస్తికర్మను ప్రయోగించిన పిత్తరోగములు హరించును.

పిత్తమువలనకలిగినరోగములకు రాస్నాదినిరూహవస్తికల్పము.

శ్లో॥ రాస్నాంవృషంలోహితికామనంతాం బలాంకసీయుస్తృణపంచమూ
గోపాంగనాచందనపద్మకర్ధియష్ట్యాహ్వరోధ్రాణిపలార్ధకాని॥ [త్ర్యా
విఃక్వాథ్య తోయేంరసేన తేనశృతం పయోర్ధాఢక మంబుహీనమ్।
జీవంతిమేదర్ధినరీవిదారీవీరాద్వకాకోళికసేరుకాభిః॥ 13.
సితోపలాజీవకపద్మ రేణుప్రపౌండరీకోత్పలపుండరీకైః।
లోహాత్మగుప్తామధుయష్టికాభి ర్నాగాహ్వముంజాతకచందనైశ్చ॥
పిష్టైర్ఘృతక్షౌద్రయుతై ర్నిరూహంససైంధవంశీతలమేవదద్యాత్।
ప్రత్యాగతేధన్వరసేనశాలీన్క్షీరేణవాద్యాత్సరిపిత్తగాత్రః॥ 15.
దాహాతిసారప్రదరాస్రపిత్తహృత్పాండురోగాన్విషమజ్వరంచ।
సగుల్మమూత్రగ్రహకామలాదీన్సర్వామయాన్పిత్తకృతాన్నిహంతి॥

తా॥ దుంపరాస్నము, అడ్డసరము, మంజిష్ఠి, పిన్నదూలగొండి, మూత్రవపులగము, తృణపంచమూలములు; లఘుపంచమూలములు, నల్లసుగంధిపాల, చందనము, పద్మకము, ఋద్ధి, యష్టిమధుకము, లొద్దుగు, వీనినిదినుసుకరపలము వంతునగ్రహించి యుదకములోవైచి పాదావశేషముగ కషాయముకాచి అందులో 1 అడకము ఆవుపాలుచేర్చి పిన్నమునుబాల, మేద, ఋద్ధి పిన్నపిల్లిపీచర; నేలగుమ్మడుగడ్డ, పెద్దపిల్లిపీచర, కాకోళి, క్షీరకాకోళి, తుంగముస్తెలు, ఖండశర్కర, జీవకము, పద్మకము, రేణుకలు, ప్రపౌండరీకము, నల్లకలువ, తెల్లతామరపువ్వు, నల్లఅగరు. రేగటిదూలగోవెల, యష్టిమధుకము, నాగకేసరములు, ముంజగడ్డి, చందనము, వీనినిసమభాగములుగగ్రహించి చక్కగనూరి కల్కముచేసికలిపి ఆవునెయ్యి, తేనె, సైంధవలవణము వీనిని దానిలోజేర్చి శీతముగ నిరూహవస్తిని ప్రయోగించి ఆవస్తికషాయము

శైటికివచ్చినపిదప జాంగలమాంసరసముతోఁగాని ఆవుపాలతోఁగాని సరబాబియ్యపు అన్నమును తినునటులంజేసిన సర్వాంగతాపము, అతిసారము, భగందరము, రక్తపిత్తము, ఱొమ్మునొప్పి, పాండురోగము, విషమజ్వరము, గుల్మము, మూత్రప్రతిబంధము, కామల యీరోగములు హరించును, మఱియు నీవస్తికల్పము పిత్తజనితము లయిన సర్వరోగములను పోఁగొట్టును,

మందాగ్న్యాదులకు నిరూహవస్తికల్పము.

శ్లో॥ కోశాతకారగ్వధ దేవదారుమూర్వాశ్వదంష్ట్రాకుటజార్కపాఠాః ।
పక్త్వాకులత్థాన్ బృహతీంచతోయే రసస్యతస్య ప్రసృతా దశస్యుః ॥ 17.
తాన్ సర్షపైలామదనైస్సకుష్ఠైరక్షప్రమాణైః ప్రసృతైశ్చయుక్తాన్ ।
క్షౌద్రస్యతైలస్యఫలాహ్వయస్యక్షారస్యతైలస్యచ సర్పిష శ్చ ॥ 18.
దద్యా న్నిరూహం కఫరోగితాయ మందాగ్నయే చాశనవిద్విషేచ ।
వక్ష్యేమృదూన్ స్నేహకృతో నిరూహాన్ సుఖోచితానాం ప్రసృతైః పృథ
క్త్వైః ॥ 19.

తా॥ కోశాతకము - రేల - దేవదారు - చాగ - కోడిసె - జిల్లేడు - చిరుబొద్దిఉలవలు - వాకుడు వీనిని సమభాగములుగ గ్రహించి యుదకములోవైచి చక్కఁగ పాకముచేసి యాకషాయమును 20 పలములు గ్రహించికొని అందులో ఆవాలు - ఏలకులు - మంగపండు - చెంగల్వకోష్టు వీనిని ప్రత్యేకము కర్షప్రమాణముచొప్పునజేర్చి తేనె - మంగపండుతైలము - నువ్వులనూనె - ఆవునెయ్యి - సర్జక్షారము - ఇవి ప్రత్యేకము 2 పలములు కలిపి యాకషాయముచే కఫరోగికి, అగ్నిమాంద్యము గలవారికి, అన్నద్వేషముగలవారికి నిరూహవస్తిని ప్రయోగించిన హితముకలుగును. ఇఁక సుకుమారశరీరులకును, సుఖమునందిచ్ఛగలవారికిని మృదువైన నిరూహవస్తికల్పమును వచించెదను.

శ్లో॥ అథేమాన్ సుకుమారాణాం నిరూహాన్ స్నేహనాన్ మృదూన్ ।
కర్మణా విప్లుతానాం తు వక్ష్యామి ప్రసృతైః పృథక్ ॥ 20.

తా॥ సుకుమారశరీరులకును, వమనాదికర్మలచే పీడింపఁబడినవారికిని, హితముగను మృదువుగను, స్నేహయుక్తంబైనదిగనుండు నిరూహవస్తికల్పములను ప్రత్యేకో

వాతహరప్రసృతవస్తికల్పము.

శ్లో॥ క్షీరా ద్ద్వౌ ప్రసృతౌ కార్యౌ మధుతైలఘృతాత్త్రయః ।
ఖజేన మథితో వస్తి ర్వాతఘ్నో బలవర్ణకృత్ ॥ 21.
ఏకైకః ప్రసృత స్తైలప్రసన్నాక్షౌద్రసర్పిషామ్ ।
బిల్వాదిమూలక్వాథా ద్ద్వౌ కౌలుత్థా ద్ద్వౌ సవాతజిత్ ॥ 22.

తా॥ ఆవుపాలు 4 పలములు, తేనె 2 పలములు, నువ్వులనూనె 2 పలములు ఆవునెయ్యి 2 పలములు వీనినొక్కటిగా కలిపి కవ్వగరిటెతో చక్కఁగ చిలికి దానిచే వస్తిని ప్రయోగించిన వాతరోగములు నివర్తించుటయేగాక శరీరమునకు బలము మంచివర్ణము కలుగును. నువ్వులనూనె - ప్రసన్న యను మద్యము - తేనె - ఆవునెయ్యి యివి ప్రత్యేకము 2 పలములు, బిల్వాదిపంచమూలకషాయము 4 పలములు, ఉలవ కషాయము 4 పలములు వీనినన్నిటినేకముజేసి వస్తికర్మచేయించిన వాతరోగము లన్నియును నివర్తించును.

పంచతిక్తవస్తికల్పము.

శ్లో॥ పటోలనింబభూతీకరాస్నాసప్తచ్ఛదాంభసః ।
ప్రసృతైః పృథగాజ్యా చ్చ వస్తి స్సర్షపకల్కవాన్ ॥ 23.
స పంచతిక్తోఽభిష్యందక్రిమికుష్ఠప్రమేహహా ।

తా॥ చేదుపొట్ల - వేము - నేలవేము - సంపరాస్న - ఏడాకులపొన్న వీని కషాయము ప్రత్యేకము 2 పలములు, ఆవునెయ్యి 2 పలములు ఇటులవీనినేకముజేసి అందులో ఆవాలకల్కము కలిపి దానిచే వస్తిప్రయోగముచేయవలయును. ఇది పంచతిక్తవస్తియనఁబడును. దీనిచే అభిష్యందము, క్రిమిరోగము, కుష్ఠువులు, ప్రమేహరోగములును హరించును.

మలబంధాదిహరప్రసృతవస్తికల్పము.

శ్లో॥ చత్వార స్తైలగోమూత్రదధిమండామ్లకాంజికాత్ ॥ 24.
ప్రసృతా స్సర్షపైః పిష్టైః విట్సంగానాహభేదినః ।

తా॥ నువ్వులనూనె 2 పలములు, గోమూత్రము 2 పలములు పెరుఁగుమీఁది మీఁగడ 2 పలములు, పుల్లనికడుగు 2 పలములు వీనినొక్కటిగఁజేర్చి అందులో ఆవాలకల్కము కలిపి వస్తికర్మను చేయించిన మలబంధము, కడుపుబ్బరమును నివర్తించును.

శుక్రవృద్ధికర ప్రసృతవస్తికల్పము.

శ్లో॥ పయస్యేక్షుస్థిరారాస్నావిదారీక్షౌద్రసర్పిషామ్ ॥ 25.
ఏకైకః ప్రసృతో వస్తిః కృష్ణాకల్కో వృషత్వకృత్ ।

తా॥ పిన్నమనుబాల కషాయము 2 పలములు, చెఱకురసము 2 పలములు, ముయ్యాకుపొన్న కషాయము 2 పలములు, దుంపరాస్నకషాయము 2 పలములు, నేల గుమ్మడుగడ్డ కషాయము 2 పలములు, తేనె 2 పలములు, ఆవునెయ్యి 2 పలములు వీని నొక్కటిగకలిపి అందులో పిప్పళ్లకల్కమును చేర్చి వస్తికర్మను ప్రయోగించిన శుక్రము వృద్ధిజెందును.

సిద్ధవస్తికల్పములు.

శ్లో॥ సిద్ధవస్తీనతో వక్ష్యే సర్వదా యాన్ ప్రయోజయేత్ ।
నిర్వ్యాపదో బహుఫలాన్ బలపుష్టికరాన్ సుఖాన్ ॥ 26.

తా॥ సర్వకాలములయందును ప్రయోగించఁదగినవియు, ఉపద్రవములులేని వియు, శరీరబలము పుష్టి శుక్రవృద్ధిమొదలైన యనేకఫలములను కలుగజేయునవియు, సుఖముగ ప్రయోగించఁదగినవియునైన సిద్ధవస్తుల నిఁక వచించెదను.

"యస్మిన్ప్రయుక్తే యథా వస్తౌ ధ్రువా సిద్ధిః ప్రకీర్తితా । సిద్ధవస్తిరితి ఖ్యాతో మునిభిస్తత్వదర్శిభిః ॥"

ఏవస్తికర్మను చేయించినయెడల శరీరమునకు బల పుష్టి సుఖాదులు నిస్సంశయముగ కలుగునో యది సిద్ధవస్తియని తత్వవేత్తలైన మహర్షులచే జెప్పఁబడెనని సుశ్రుతాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

మధుతైలికసిద్ధవస్తి.

శ్లో॥ మధుతైలే సమే కర్షః సైంధవాద్ద్విపిచుర్మిసిః ॥ 27.
ఏరండమూలక్వాథేన నిరూహో మధుతైలికః ।
రసాయనం ప్రమేహార్శః క్రిమిగుల్మాంత్రవృద్ధినుత్ ॥ 28.
సయష్టిమధుకశ్చైష చక్షుష్యో రక్తపిత్తజిత్ ।

తా॥ తేనె - నువ్వులనూనె సమభాగములు, సైంధవలవణము 1 కర్షము, సదాప 2 కర్షములు వీనిని ఆముదపువేళ్లకషాయములో కలిపి నిరూహవస్తిని ప్రయోగించ వలయును. ఇది మధుతైలికవస్తియనఁబడును. వీర్యవృద్ధికారిగనుండును. ప్రమేహము,

అర్శస్సు, క్రిమిరోగము, గుల్మము, అంత్రవృద్ధి మొదలగువానిని పోఁగొట్టును.

"యస్మాన్మధు చ తైలం చ ప్రాధాన్యేనాత్ర వర్తతే । మధుతైలిక ఇత్యేష విజ్ఞేయో వస్తిచింతకైః ॥"

ఈవస్తికల్పమునందు తేనె-నువ్వులనూనె ఇవి ప్రధానద్రవ్యములుగ నుండుటవలన నిది మధుతైలికవస్తియని వస్తికర్మవేత్తలచేఁ జెప్పఁబడినది. మఱియు పైవస్తికర్మకషాయములో యష్టిమధుకమునుచేర్చి ప్రయోగించిన నేత్రములకు హితముకలుగును. రక్తపిత్తరోగము హరించును.

యాపననిరూహవస్తి.

శ్లో॥ యాపనో ఘనకల్కేన మధుతైలరసాజ్యవాన్ ॥ 29.

పాయుజంఘోరువృషణవస్తిమేహనశూలజిత్ ।

ప్రసృతాంశైర్ఘృతక్షౌద్రవసాతైలైః ప్రకల్పయేత్ ॥ 30.

తా॥ ఆముదపువేళ్లకషాయములో తుంగముస్తలకల్కము-ఆవునెయ్యి - తేనె - మాంసరసము - నువ్వులనూనె వీనినిచేర్చి దానిచే వస్తికర్మను ప్రయోగించవలయును. ఇది యాపనవస్తియనఁబడును. గుదము, పిక్కలు, తొడలు, వృషణములు, పొత్తికడుపు, మేఢ్రము వీనియందలి శూలలను పోఁగొట్టును. ఆవునెయ్యి - తేనె-క్రొవ్వు- నువ్వులనూనె యివి దినుసుకు 2 పలములు, సైంధవలవణము ½ కర్షము, సదాప ½ పలము వీనినొక్కటిగచేర్చిన నది యాపనవస్తి కల్పమనఁబడును.

యుక్తరథవస్తికల్పము.

శ్లో॥ ఏరండమూలనిఃక్వాథో మధుతైలస్ససైంధవః ।

ఏషయుక్తరథో వస్తి స్సవచాపిప్పలీఫలః ॥ 31.

నక్వాథో మధుషడ్గ్రంధాశతాహ్వాహింగుసైంధవః ।

సురదారువచారాస్నావస్తి ర్దోషహరః పరః ॥ 32.

తా॥ ఆముదపువేళ్లకషాయములో తేనె - నువ్వులనూనె - సైంధవలవణము - వస - పిప్పళ్లు - మ్రంగపండు వీనిని సమభాగములుగచేర్చి వస్తికర్మను చేయించవలయును. దీనికి యుక్తరథమనిపేరుగలదు.

"రథేష్వపిహియుక్తేషుహస్త్యశ్వేష్వపి యోజయేత్ । తస్మాన్న ప్రతిషిద్ధోఽయ మతో యుక్తరథస్స్మృతః ॥"

అని సుశ్రుతమునందును పైవస్తికర్మయుక్తరథవస్తియని చెప్పఁబడియున్నది. పై

ఆముదపువేళ్లకషాయములో యష్టిమధుకము - వస - సదాప - ఇంగువ - సైంధవ లవణము - దేవదారు - అతివస - గుంపరాష్ట్రము వీనినిచేర్చి వస్తికర్మను ప్రయోగించవలయును. ఇది దోషములను పోఁగొట్టును. మిగులనుత్కృష్టమైనది.

సిద్ధవస్తి.

శ్లో॥ పంచమూలస్య నిఃక్వాథః తైలం మాగధికామధు ।
సస్సైంధవ స్సమధుక స్సిద్ధవస్తి రితి స్మృతః ॥ 33.

తా॥ పంచమూల కషాయములో నువ్వులనూనె - పిప్పళ్లు - తేనె - సైంధవ లవణము - యష్టిమధుకము వీనినిచేర్చి వస్తికర్మను ప్రయోగించవలయును. దీనిని సిద్ధవస్తియని ఋషులు చెప్పుదురు.

ద్విపంచమూలాదివస్తికల్పము.

శ్లో॥ ద్విపంచమూలత్రిఫలాఫలబిల్వాని పాచయేత్ ।
గోమూత్రేణ చ పిష్టైశ్చ పాఠావత్సకతోయదైః ॥ 34.
సఫలైః క్షౌద్రతైలాభ్యాం క్షారేణ లవణేన చ ।
యుక్తో వస్తిః కఫవ్యాధిపాండురోగవిషూచిషు ॥ 35.
శుక్రానిలవిబంధేషు వస్త్యాటోపే చ పూజితః ।

తా॥ దశమూలములు - త్రిఫలములు - మ్రంగపండు - మారేడుపండు వీనిని సమభాగములుగ గోమూత్రములోచేర్చి చక్కఁగ పాకముచేసి యాకషాయములో చిరుబొద్ది - కొడిసె - తుంగముస్తలు - మ్రంగపండు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముజేసి కలిపి తేనె - నువ్వులనూనె - సజ్జక్షారము - సైంధవలవణము వీనినిచేర్చి దానిచే వస్తికర్మను ప్రయోగించవలయును. ఇది కఫరోగములు, పాండురోగము, విషూచి, శుక్రబంధము, అపానవాతబంధము, ప్రేఁగులరచుట యీరోగములయందు మిగులశ్రేష్ఠమైనది.

ముస్తాదినిరూహవస్తికల్పము.

శ్లో॥ ముస్తాపాఠామృతైరండబలారాస్నాపునర్నవాః ॥ 36.
మంజిష్ఠారగ్వధోశీరత్రాయమాణాక్షరోహిణీః ।
కనీయఃపంచమూలం చ పాలికం మదనాష్టకమ్ ॥ 37.

క్షీరద్విప్రస్థసంయుక్తం క్షీరశేషం పునః పచేత్ ॥ 38.
సపాదజాంగలరస స్సర్పిర్మధుసైంధవః ।
పిష్టై ర్యష్టిమిసిశ్యామాకళింగకరసాంజనైః ॥ 39.
వస్తి స్సుఖోష్ణో మాంసాగ్నిబలశుక్రవివర్ధనః ।
వాతాసృఙ్మోహమేహార్శోగుల్మవిణ్మూత్రసంగ్రహమ్ ॥ 40.
విషమజ్వరవీసర్పవర్ధ్మాధ్మానప్రవాహికాః ।
వంక్షణోరుకటీకుక్షిమన్యాశ్రోత్రశిరోరుజః ॥ 41.
హన్యా దసృగ్దరోన్మాదశోఫకాసాశ్మకుండలాః ।
చక్షుష్యః పుత్రదో రాజ్ఞాం యాపనానాం రసాయనమ్ ॥ 42.

తా॥ తుంగముస్తలు - చిరుబొద్ది - తిప్పతీఁగె - అనుదపుచెట్టు - ముత్తవపుల గము-దుంపరాష్ణము - గలిజేరు - మంజిష్ఠ - రేల - వట్టివేరు - కలుకొనుగు-తాడి-కటుకరోహిణి - లఘుపంచమూలములు ఇవి దినుసుకొక్కొకపలము, మ్రంగపండ్లు 8 వీనిని అధకప్రమాణముదకములోవైచి పాదావశేషముగ కషాయముకాచి వడియగట్టి అందులో 2 ప్రస్థములు ఆవుపాలుబోసి పాలుమాత్రము మిగులునటుల మరల కాఁచి 6 పలములు జాంగలమాంసరసము-ఆవునెయ్యి - తేనె సైంధవలవణమునుచేర్చి యష్టిమధుకము - సదాప - వల్లనుగంధిపాల - కోడిసెవిత్తులు-రసాంజనము వీనికల్కమును కలిపి సుఖోష్ణముగ నిరూహవస్తిని ప్రయోగించిన మాంసము, జాఠరాగ్ని బలము, శుక్రము ఇవివృద్ధియగును. మఱియు నిది వాతరక్తము, మూర్ఛ, ప్రమేహము, అర్శస్సు, గుల్మము, మలమూత్రబంధము, విషమజ్వరము, విసర్పకుష్టువు, వృద్ధి, కడుపుబ్బరము, ప్రవాహిక, గజ్జలు తొడలు నడుము కడుపు పెడతల పెద్దనరము చెవులు శిరము వీనియందలి శూలలు, అసృగ్దరము, ఉన్మాదము, శోఫ, కాసము, అశ్మకుండలి అనునీరోగములను పోఁగొట్టును. ఈఉత్తమమైన రసాయనము, నేత్రములకు హితమును, సంతానమును కలుగఁజేయును.

వాతహరనిరూహవస్తికల్పము.

శ్లో॥ మృగాణాం లఘుబభ్రూణాం దశమూలస్య చాంభసా ।
హపుషామిసిగాంగేయీకల్కై ర్వాతహరః పరమ్ ॥ 43.
నిరూహోఽత్రైవృతస్నేహ శ్చ మహాస్నేహసమన్వితః ।

తా॥ పెద్ద మృగములయొక్క మాంసము,చిన్నమృగములయొక్క మాంసము, దశమూలములు వీనినుదకములోవైచి కషాయముకాఁచి పడియగట్టి అందులో బోడతరము - సదాప - తుంగముస్తలు వీనికల్కమునుకలిపి నిరూహవస్తిని ప్రయోగించిన వాతముహరించును. మఱియు కషాయములో మహాస్నేహమును (అనఁగా నెయ్యి మజ్జ క్రొవ్వు) చేర్చినిరూహవస్తిని చేయించిన మిక్కుటముగ శుక్రమువృద్ధియగును.

శుక్రవృద్ధికరనిరూహవస్తికల్పము.

శ్లో॥ మయూరం పక్షపిత్తాంత్రపాదవిట్తుండవర్జితమ్ ॥ 44.
లఘునా పంచమూలేన పాలికేన సమన్వితమ్ ।
పక్త్వా క్షీరజలే క్షీరశేషం సఘృతమాక్షికమ్ ॥ 45.
తద్విదారీకణాయష్టీశతాహ్వఫలకల్కవత్ ।
వస్తిరీషత్పటుయుతః పరమం బలశుక్రకృత్ ॥ 46.
కల్పనేయం పృథక్కార్యా తిత్తిరిప్రభృతిష్వపి ।
విష్కిరేషు సమస్తేషు ప్రతుదప్రసహేషు చ ॥ 47.
జలచారిషు తద్వచ్చ మత్స్యేషు క్షీరవర్జితా ।

తా॥ ఆవుపాలు 2 ఆఢకములు, ఉదకము 2 ఆఢకములు వీనినేకముజేసి అందులో నెమలియొక్క రెక్కలు - పిత్తము - ప్రేఁగులు - కాళ్లు - మలము - ముక్కు - వీనినివర్జించి గ్రహింపఁబడినమాంసము 10 పలములు - హ్రస్వపంచమూలములు దినుసుకొకపలము వీనినిచేర్చి పాలుమాత్రము మిగులునటులకాఁచి దానిలోనేలగుమ్మడు గడ్డ - పిప్పళ్లు - యష్టిమధుకము - సదాప - మ్రంగపండు వీనికల్కమునుకలిపి కొంచెము లవణము ఆవునెయ్యి - తేనెయుచేర్చి నిరూహవస్తిని ప్రయోగించిన శరీరబలము శుక్రము ఇవి విశేషముగ వృద్ధియగును. తిత్తిరిపక్షి మొదలగుపక్షిమాంసములు సూత్రస్థానములో అన్నస్వరూపవిజ్ఞానీయాధ్యాయమునందు చెప్పియుండు ప్రతుదజంతుమాంసములు-ప్రసహజంతుమాంసములు-జలచరజంతుమాంసములు అనువానితోను పైనెమలిమాంసమునకు చెప్పియుండునటుల వస్తికషాయకల్పములను వేర్వేరుగ చేయవలయును. మత్స్యమాంసముచే పైవస్తికల్పమును చేయునప్పుడు పాలను వర్జింపవలయును.

రసాయనవస్తికల్పము.

శ్లో॥ గోధానకులమార్జారశల్యకోందురుజం పలమ్ ॥ 48.

పృథగ్దశపలం క్షీరే పంచమూలం చ సాధయేత్ ।
తత్పయః ఫలవై దేహీకల్కద్విలవణాన్వితమ్ ॥ 49.
ససితాతైలమధ్వాజ్యో వస్తి ర్యోజ్యో రసాయనమ్ ।
వ్యాయామమథితోరస్కక్షీణేంద్రియబలౌజసామ్ ॥ 50.
విబద్ధశుక్రవిణ్మూత్రఖుడవాతవికారిణామ్ ।
గజవాజిరథక్షోభభగ్నజర్జరితాత్మనామ్ ॥ 51.
పునర్నవత్వం కురుతే వాజీకరణస త్తమః ।

తా॥ ఉడుము - ముంగిస - పిల్లి - ఏదుమృగము - పందికొక్కు వీనిమాంసము ప్రత్యేకము 10 పలములు, పంచమూలములు 10 పలములు వీనినన్నిటిని ఆవుపాలలో వైచి కాచి అందులో మ్రంగపండు - పిప్పళ్లు వీనికల్కము - సైంధవలవణము - సౌవర్చలవణము వీనినిచేర్చి దానిలో పంచదార - నువ్వులనూనె - తేనె-ఆవునెయ్యి వీనినికలిపినిరూహవస్తిని ప్రయోగించవలయును. ఇది శ్రమకరమైనపనుల చేయుటచే ఱొమ్మువగిలినవారు; ఇంద్రియము- బలము- తేజస్సు ఇవి క్షయించియుండువారు; మలమూత్ర శుక్ర ప్రతిబంధము- ఖుడవాతము - ఇవిగలవారు; ఏనుగు, గుఱ్ఱము, రథము మొదలగువాని నారోహించుటచే శైథిల్యమును జెందినవారును లోనగువారికి రసాయనమువలె శరీరబల పుష్ట్యాదులను గలుగఁజేయును. వాజీకరణ యోగములలో నిది కడుశ్రేష్ఠము,

వస్తికర్మయందాహారక్రమము.

శ్లో॥ సిద్ధేన పయసా యోజ్య మాత్మగుప్తోచ్ఛటేక్షురైః ॥ 52.

తా॥ రేగటిదూలగోవిల - గురిగింజలు - గొలిమిడి వీనిని సమభాగములుగచేర్చి కాఁచఁబడిన ఆవుపాలతో అన్నము నిప్పించవలయును.

స్నేహవస్తికల్పము.

శ్లో॥ స్నేహం శ్చాయంత్రణా సిద్ధా సిద్ధద్రవ్యైః ప్రకల్పయేత్ ।

తా॥ పరిహార రహితముగ అనుభవసిద్ధముగనుండు స్నేహవస్తికల్పములను వక్ష్యము చేయవలయును.

వాతహరస్నేహవస్తికల్పము.

శ్లో॥ దోషఘ్నా స్సపరీహారా వక్ష్యంతే స్నేహవస్తయః ॥ 53.

దశమూలం బలాం రాస్నా మశ్వగంధాం పునర్నవామ్ ।
గుడూచ్యేరండభూతీకభార్గీవృషకరోహిషామ్ ॥ 54.

శతావరీం సహచరం కాకనాసాం పలాంశకమ్ ।
యవమాషాతసీకోలకులుత్థాన్ ప్రసృతోన్మితాన్ ॥ 55.

వహేవిపాచ్య తోయస్య ద్రోణేన శేషేణ తేన చ ।
పచే త్తైలాఢకం పేష్యై ర్జీవనీయైః పలోన్మితైః ॥ 56.

అనువాసన మిత్యేత త్సర్వవాతవికారనుత్ ।
అనూపానాం వసా తద్వ జ్జీవనీయోపసాధితా ॥ 57.

తా॥ దోషములను హరించునవిగ పరిహారయుక్తముగనుండు స్నేహవస్తికల్పము లిక(జెప్ప(బడుచున్నయవి. దశమూలములు - ముత్తవపులగము - దుంపరాస్నము - పెన్నేరుగడ్డ - గలిజేరు - తిప్పతీగె - ఆముదపుచెట్టు - నేలవేము - గంటుభారంగి - అడ్డసరము - కామంచిగడ్డి - పిల్లిపీచర - పచ్చముల్లుగోరింట - కాకిదొండ యివి దినుసుకు 1 పలము, యవలు- మినుములు - అగసి - రేగుపండ్లు - ఉలవలు ఇవి దినుసుకు 2 పలములు, వీనిని 4 ద్రోణములుదకములోవైచి, ద్రోణప్రమాణము మిగులు నటుల కషాయముకాచి అందులో 1 ఆఢకము నువ్వులనూనెపోసి 1 పలము జీవనీయ గణద్రవ్యములనూరి కల్కముచేసి కలిపి చక్క(గపాకముచేసి దానిచే అనువాసన వస్తిని ప్రయోగించిన సర్వవాతరోగములు హరించును. పై(జెప్పినప్రకారము అనూప దేశజంతువులక్రొవ్వు జీవనీయగణద్రవ్యములు వీనితో పక్వముచేయ(బడిన వస్తికషాయము వాతరోగములనన్నిటిని పోగొట్టును.

వాతహరశతాహ్వాది వస్తికల్పము.

శ్లో॥ శతాహ్వాచిరిబిల్వామ్లై స్తైలం సిద్ధం సమీరణే ।

తా॥ వాతరోగమునందు పిల్లిపీచర - క్రానుగు - కలివీనితో పక్వముచేయ(బడినతైలముచే అనువాసనవస్తికర్మను చేయించవలయును.

వాతహరవస్తిఘృతము.

శ్లో॥ సైంధవేనాగ్నివర్ణేన తప్తం వానిలజి ద్ఘృతమ్ ॥ 58.

తా॥ సైంధవలవణమును నిప్పులో నెఱ్ఱగ కాల్చి దానిని ఆవునేతిలోముంచి యాఘృతముచే అనువాసనవస్తిని చేయించిన వాతరోగములు హరించును.

జీవంత్యాద్యనువాసనవస్తికల్పము.

శ్లో॥ జీవంతీం మదనం మేదాం శ్రావణీం మధుకం బలామ్ ।
శతాహ్వర్షభకౌ కృష్ణాం కాకనాసాం శతావరీమ్ ॥ 59.
స్వగుప్తాం క్షీరకాకోలీం కర్కటాఖ్యాం శఠీం వచామ్ ।
పిష్ట్వా తైలఘృతక్షీరే సాధయే త్తచ్చతుర్గుణే ॥ 60.
బృంహణం వాతపిత్తఘ్నం బలశుక్రాగ్నివర్ధనమ్ ।
రజశ్శుక్రామయహరం పుత్రీయ మనువాసనమ్ ॥ 61.

తా॥ మనుబాల - మ్రంగపండు - మేద - బోడతరము - యష్టిమధుకము - ముత్తవపులగము - సదాప - ఋషభకము - పిప్పళ్ళు - కాకిదొండ - పిల్లిపీచర - దురదగొండి - క్షీరకాకోళి - కర్కాటకశృంగి - కచోరములు - వస అనువానిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి నువ్వులనూనె - ఆవునెయ్యి వీనిలోకలిపి నూనె-నెయ్యి వీనికి 4 గింతలావుపాలుబోసి తైలపాకవిధిప్రకారము పక్వముచేయవలయును. దీనిచే అనువాసనవస్తిని ప్రయోగించిన శరీరమునకు పుష్టికలుగును. వాతపిత్తములు, రజోదోషము, శుక్రదోషము ఇవి హరించును. బలము, శుక్రము, జాఠరాగ్ని యివి వృద్ధిజెంది సంతానముకలుగును.

సైంధవాద్యనువాసనవస్తి కల్పము.

శ్లో॥ సైంధవం మదనం కుష్ఠం శతాహ్వా నిచుళో వచా ।
హ్రీబేరం మధుకం భార్గీ దేవదారు సకట్ఫలమ్ ॥ 62.
నాగరం పుష్కరం మేదా చవికా చిత్రక శ్శఠీ ।
విడంగాఽతివిషా శ్యామా హరేణు ర్నీలినీ స్థిరా ॥ 63.
బిల్వాజమోదచపలా దంతీ రాస్నా చ తై స్సమైః ।
సాధ్య మేరండతైలం వా తైలం వా కఫరోగనుత్ ॥ 64.
వర్ధ్మోదావర్తగుల్మార్శఃప్లీహమేహాఢ్యమారుతాన్ ।
ఆనాహ మశ్మరీం చాశు హన్యా త్తదనువాసనమ్ ॥ 65.

తా॥ సైంధవలవణము - మ్రంగపండు - చెంగల్వకోష్టు - సదాప - నీరుప్రబ్బలి వస - వట్టివేరు - యష్టిమధుకము - గంటుభారంగి - దేవదారు - పెద్దకేపు - సొంటి - పుష్కరమూలము - మేద - చవ్యము - చిత్రమూలము - కచోరములు - హాయువిడంగ

ములు-అతివస - నల్లసుగంధిపాల - రేణుకలు - పెద్దనీలి - మయ్యాకుపొన్న-మారేడు అజామోదము - పిప్పళ్ళు - దంతి - దుంపరాష్ట్రము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఆముదములోఁగాని నువ్వులనూనెలోఁగాని చేర్చి చక్కఁగ కాఁచిదానిచే అనువాసనవస్తిని చేయించిన కఫరోగములు, వృద్ధి, ఉదావర్తము, గుల్మము, అర్శస్సు, ప్లీహము, ప్రమేహము, అర్ధ్యవాతము, కడుపుబ్బరము, మూత్రకృచ్ఛ్రము ఇవియన్నియు నతిశీఘ్రముగ హరించును. ఆముదము నువ్వులనూనె వీనినిసమభాగములుగ నొకటిగఁజేర్చి అందులో సైంధవలవణాది కల్కమును కలిపి పక్వముచేయవలయునని కొందఱాచార్యులు వ్యాఖ్యానము చేసియున్నారు.

కఫహరానువాసనవస్తికల్పము.

శ్లో॥ సాధితం పంచమూలేన తైలం బిల్వాదినా థవా ।
కఫఘ్నం కల్పయే త్తైలం ద్రవ్యై ర్వా కఫఘాతిభిః ॥ 66.
ఫలై రష్టగుణై శ్శుక్తై స్సిద్ధ మన్వాసనం కఫే ।

తా॥ బిల్వాదిపంచమూలములతో పక్వముజేయఁబడినదియు, కఫమును పోఁగొట్టునదియునైన తైలముచే కఫమునం దనువాసనవస్తిని చేయించవలయును. లేక, కఫహరద్రవ్యములు మ్రంగపండు వీనికెనిమిదింతలు కలి వీనితో పక్వముచేయఁబడిన తైలముకఫరోగికనువాసనవస్తియందు శ్రేష్ఠము.

మృదువస్తిదోషహారచికిత్స.

శ్లో॥ మృదువస్తిజడీభూతే తీక్ష్ణోఽన్యో వస్తి రిష్యతే ॥ 67.
తీక్ష్ణై ర్వికర్షిత స్స్నిగ్ధో మధుర శ్శిశిరో మృదుః ।

తా॥ మృదువుగనుండు వస్తికర్మ మధురముగ శీతలముగనుండుటవలన నది యొకప్పుడు కోష్ఠమునందే స్థిరముగనుండినచో మరల తీక్ష్ణవస్తిని ప్రయోగించవలయును. గోమూత్రాదులచే చేయఁబడిన తీక్ష్ణవస్తికర్మలచే కోష్ఠముపీడింపఁబడియుండునపుడు స్నిగ్ధముగ మధురముగ శీతలముగనుండు మృదువస్తిని ప్రయోగించవలయును.

తీక్ష్ణమృదువస్తిస్వరూపము.

శ్లో॥ తీక్ష్ణత్వం మూత్రపీల్వగ్ని లవణక్షారసర్షపైః ॥ 68.

శ్రీ ర స్తు.

అష్టాంగహృదయము.

పంచమాధ్యాయము.

విధిప్రకారము వస్తికర్మను ప్రయోగించకుండుటవలన జనించు రోగములకు చికిత్సలను దెలియపరచుటకై వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయము చెప్పఁబడుచున్నయది.

వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వస్తివ్యాపత్సిద్ధిం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము శాస్త్రప్రకారముచేయఁబడనివస్తికర్మల వలన జనించు నుపద్రవములకు చికిత్సలను బోధించునట్టి వస్తికర్మవ్యాపత్సిద్ధి యను నీయధ్యాయమును వివరించెదము.

వస్తికర్మాయోగతదుపద్రవములు.

శ్లో॥ అస్నిగ్ధస్విన్నదేహస్య గురుకోష్ఠస్య యోజితః ।
శీతోఽల్పస్నేహలవణద్రవ్యమాత్రోఘనోపి వా ॥ 1.
వస్తిః స్తంభోఽస్య తం దోషం దుర్బలత్వా దనిర్హరన్ ।
కరో త్యయోగం తేన స్యా ద్వాతమూత్రశకృద్గ్రహః ॥ 2.
నాభివస్తిరుజాదాహహృల్లేపశ్వయథుర్గుదే ।
కండూర్గండాని వైవర్ణ్య మరతి ర్వహ్నిమార్దవమ్ ॥ 3.

తా॥ స్నేహస్వేదకర్మలను జేయించుకొనక యుండువాఁడును, కఠినకోష్ఠము గలవాఁడునునైన రోగికి. శీతలంబును, స్నేహలవణములను కొంచెముగ చేర్చబడినదియును, ఔషధద్రవ్యములు స్వల్పపరిమాణముగ (లేక) అధికప్రమాణముగ చేర్చఁ

శ్రీ ర స్తు.

అష్టాంగహృదయము.

పంచమాధ్యాయము.

విధిప్రకారము వస్తికర్మను ప్రయోగించకుండుటవలన జనించు రోగములకు చికిత్సలను దెలియపరచుటకై వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయము చెప్పఁబడుచున్నయది.

వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వస్తివ్యాపత్సిద్ధిం వ్యాఖ్యాస్యామః।
ఇతిహ స్మాహు రాత్రేయాదయో మహర్షయః॥

టీ॥ వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము శాస్త్రప్రకారముచేయఁబడనివ కర్మల వలన జనించు నుపద్రవములకు చికిత్సలను బోధించునట్టి వస్తికర్మవ్యాపత్సి యను నీయధ్యాయమును వివరించెదము.

వస్తికర్మాయోగతదుపద్రవములు.

శ్లో॥ అస్నిగ్ధస్విన్నదేహస్య గురుకోష్ఠస్య యోజితః।
శీతో ఽల్పస్నేహలవణద్రవ్యమాత్రోఘనోపి వా॥
వస్తి స్సంక్షోభ్య తం దోషం దుర్బలత్వా దనిర్హరన్।
కరో త్యయోగం తేన స్యా ద్వాతమూత్రశకృద్గ్రహః॥
నాభివస్తిరుజాదాహహృల్లేపశ్వయథు ర్గుదే।
కండూ గండాని వైవర్ణ్య మరతి ర్వహ్నిమార్దవమ్॥

బడినదియున్నైన వస్తికషాయమును ప్రయోగించిన ఆకషాయము దుర్బలముగ నుండుట వలన దోషములను స్వస్థానమునుండి చలింపఁజేసి రోగమును నివర్తింపఁజేయనేరదు. దీనినే వస్తికర్మ అయోగమనియెదరు. ఇది అపానవాత మలమూత్ర ప్రతిబంధములు నాభి పొత్తికడుపు వీనియందుశూల, సర్వాంగతాపము, ఛాతియొప్పి, గుదమువందు వాపు, దురద, పిటికలు, శరీరమునందు వివర్ణము, ఉత్సాహము లేకుండుట, జాఠరాగ్ని మాంద్యము మొదలగు రోగములను జనింపజేయును.

వస్తికర్మాయోగచికిత్స.

శ్లో॥ క్వాథద్వయం ప్రాగ్విహితం మధ్యదోషేఽతిసారిణి ।
ఉష్ణస్య తస్మాద్ధ్యేకస్య తత్ర పానం ప్రశస్యతే ॥ 4.
ఫలవర్త్య స్తథా స్వేదాః కాలం జ్ఞాత్వా విరేచనమ్ ।
బిల్వమూలత్రివృద్దారుయవకోలకులత్థవాన్ ॥ 5.
సురాదిమాం స్తత్ర వస్తి స్స ప్రాక్షేప్య స్త మానయేత్ ।

తా॥ పైవచెప్పిన వస్తికర్మాయోగమునకు అతిసార చికిత్సాప్రకరణమున మధ్యదోషముగల అతిసారరోగమునకు చెప్పియుండు భూతీకపిప్పల్యాది కషాయము, బిల్వధనికాది కషాయము అనునీ రెంటిలో నేదైన నొక కషాయమును ఉష్ణముగ పానముచేయించవలయును. మఱియు ఫలవర్తులు నానావిధస్వేదకర్మలు అవస్థానుగుణముగ విరేచనము వీనిని చేయించవలయును. మారేడువేళ్లు - తెగడ - దేవదారు - యవలు - రేఁగు - ఉలవలు వీనితోఁగూడినవస్తి, సురయనుమద్యముతోఁగూడి వవస్తి, వీనిలో పూర్వాధ్యాయములో „ బలాం గుడూచీ '' త్యాది శ్లోకములలో సర్వరోగహరవస్తి కల్పమునకు వచించియుండు యవాన్యాదికల్కమును కలిపి ప్రయోగించవలయును. ఇటులచేసిన వస్త్యయోగముచే స్వస్థానమునందుండి చలించియుండు దోషము బైలువెడలును.

దోషాధిక్యాదులయందు అల్పవీర్యవస్తిజనితోపద్రవము.

శ్లో॥ యుక్తోఽల్పవీర్యో దోషాఢ్యే రూక్షే క్రూరాశయేఽథవా ॥ 6.
వస్తిర్దోషావృతో రుద్ధమార్గో రుంధ్యాత్సమీరణమ్ ।
స విమార్గోఽనిలః కుర్యా దాధ్మానం మర్మపీడనమ్ ॥ 7.
విదాహం గుదకోష్ఠస్య ముష్కవంక్షణవేదనామ్ ।
రుణద్ధి హృదయం శూలై రితశ్చేత శ్చ ధావతి ॥ 8.

శ్రీరస్తు.

అష్టాంగహృదయము.

పంచమాధ్యాయము.

విధిప్రకారము వస్తికర్మను ప్రయోగించకుండుటవలన జనించు రోగములకు చికిత్సలను దెలియపరచుటకై వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయము చెప్పఁబడుచున్నయది.

వస్తివ్యాపత్సిద్ధ్యధ్యాయ ప్రారంభము.

సూ॥ అథాతో వస్తివ్యాపత్సిద్ధిం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహ స్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ వస్తికల్పాధ్యాయ నిరూపణానంతరము శాస్త్రప్రకారముచేయఁబడనివస్తికర్మల వలన జనించు నుపద్రవములకు చికిత్సలను బోధించునట్టి వస్తికర్మవ్యాపత్సిద్ధి యను నీయధ్యాయమును వివరించెదము.

వస్తికర్మాయోగతదుపద్రవములు.

శ్లో॥ అస్నిగ్ధస్విన్నదేహస్య గురుకోష్ఠస్య యోజితః ।
శీతోఽల్పస్నేహలవణద్రవ్యమాత్రో ఘనోపి వా ॥ 1.
వస్తి స్సంక్షోభ్య తం దోషం దుర్బలత్వా దనిర్హరన్ ।
కరో త్యయోగం తేన స్యా ద్వాతమూత్రశకృద్గ్రహః ॥ 2.
నాభివస్తిరుజాదాహహృల్లేపశ్వయథు ర్గుదే ।
కండూ ర్గండాని వైవర్ణ్య మరతి ర్వహ్నిమార్దవమ్ ॥ 3.

తా॥ స్నేహస్వేదకర్మలను జేయించుకొనక యుండువాఁడును, కఠినకోష్ఠము గలవాఁడునునైన రోగికి శీతలంబును, స్నేహలవణములను కొంచెముగ చేర్చఁబడినది యును, ఔషధద్రవ్యములు స్వల్పపరిమాణముగ (లేక) అధికప్రమాణముగ చేర్చఁ

బడినదియున్నైన వస్తికషాయమును ప్రయోగించిన ఆకషాయము దుర్బలముగ నుండుట వలన దోషములను స్వస్థానమునుండి చలింపఁజేసి రోగమును నివర్తింపఁజేయనేరదు. దీనినే వస్తికర్మ అయోగమనియెదరు. ఇది అపానవాత మలమూత్ర ప్రతిబంధములు నాభి పొత్తికడుపు వీనియందుశూల, సర్వాంగతాపము, బొమ్మకొప్పి, గుదమునందు వాపు, దురద, పిటికలు, శరీరమునందు వికారవర్ణము, ఉత్సాహములేకుండుట, జాఠరాగ్ని మాంద్యము మొదలగు రోగములను జనింపఁజేయును.

వస్తికర్మాయోగచికిత్స.

శ్లో॥ క్వాథద్వయం ప్రాగ్విహితం మధ్యదోషేఽతిసారిణి ।
ఉష్ణస్య తస్మాద్ధ్యేకస్య తత్ర పానం ప్రశస్యతే ॥ 4.
ఫలవర్త్య స్తథా స్వేదాః కాలం జ్ఞాత్వా విరేచనమ్ ।
బిల్వమూలత్రివృద్దారుయవకోలకులత్థవాన్ ॥ 5.
సురాదిమాం స్తత్ర వస్తి స్స ప్రాక్పేష్య స్త మానయేత్ ।

తా॥ పైనచెప్పిన వస్తికర్మాయోగమునకు అతిసార చికిత్సాప్రకరణమున మధ్యదోషముగల అతిసారరోగమునకు చెప్పియుండు భూతీకపిప్పల్యాది కషాయము, బిల్వధనికాది కషాయము అనునీ రెంటిలో నేదైన నొక కషాయమును ఉష్ణముగ పానముచేయించవలయును. మఱియు ఫలవర్తులు నానావిధస్వేదకర్మలు అవస్థానుగుణముగ విరేచనము వీనిని చేయించవలయును. మారేడువేళ్లు - తెగడ - దేవదారు -యవలు - రేఁగు - ఉలవలు వీనితోఁగూడినవస్తి, సురయనుమద్యముతోఁగూడినవస్తి, వీనిలో పూర్వాధ్యాయములో « బలాం గుడూచీ '' త్యాది శ్లోకములలో సర్వరోగహరవస్తి కల్పమునకువచించియుండు యవాన్యాదికల్కమును కలిపి ప్రయోగించవలయును. ఇటులచేసిన వస్త్యయోగముచే స్వస్థానమునందుండి చలించియుండు దోషము వెలువెడలును.

దోషాధిక్యాదులయందు అల్పవీర్యవస్తిజనితోపద్రవము.

శ్లో॥ యుక్తోఽల్పవీర్యో దోషాఢ్యే రూక్షే క్రూరాశయేఽథవా ॥ 6.
వస్తి ర్దోషావృతో రుద్ధమార్గో రుంధ్యా త్సమీరణమ్ ।
స విమార్గోఽనిలః కుర్యా దాధ్మానం మర్మపీడనమ్ ॥ 7.
విదాహం గుదకోష్ఠస్య ముష్కవంక్షణవేదనామ్ ।
రుణద్ధి హృదయం శూలై రితశ్చేత శ్చ ధావతి ॥ 8.

తా॥ దోషాధిక్యముగలవారికిని లేక కఠినకోష్ఠముగలవారికిని అల్పవీర్యముగల వస్తిని ప్రయోగించిన నది వాతాదిదోషములచే నాఘరింపఁబడి స్తబ్ధమై వాతమును అడ్డగించును. అటుల తనమార్గముడ్డగింపఁబడియుండుటవలన ఆవాతము విరుద్ధమార్గముగ సంచరించుచు కడుపుబ్బరము, మర్మస్థానములయందుపీడ, గుద కోష్ఠములయందుమంట, వృషణములయందును గజ్జలయందును శూల, అొమ్మడచుట వీనినికలుగఁజేయుచు శరీరమునం దచటచట సంచరింపుచుండును.

అల్పవీర్యవస్తిప్రయోగజనితరోగమునకు నిరూహవస్తి.

శ్లో॥ స్వభ్యక్తస్విన్నగాత్రస్య తత్ర వర్తిం ప్రయోజయేత్ ।
బిల్వాదిశ్చ నిరూహస్స్యాత్ పీలుసర్షపమూత్రవాన్ ॥ 9.
సరళామరదారుభ్యాం సాధితం వానువాసనమ్ ।

తా॥ పైజెప్పిన యవస్థావిశేషమునందు రోగిశరీరమునకు అభ్యంగస్వేదకర్మలను చేయించి ఫలవర్తిని ప్రయోగించవలయును. బిల్వాదులతో పక్వముచేయఁబడిన నిరూహవస్త్యౌషధములలో గోఁగు-ఆవాలు - గోమూత్రము వీనిని కలిపి నిరూహవస్తిని ప్రయోగించవలయును. సరళదారు - దేవదారు వీనితో పక్వముచేయఁబడిన తైలముచే అనువాసనవస్తిని చేయించవలయును.

న్యూనాధికవస్తిప్రయోగజనితోపద్రవములు.

శ్లో॥ కుర్వతో వేగసంరోధం పీడితో వాఽతిమాత్రయా ॥ 10.
అస్నిగ్ధలవణోష్ణో వా వస్తి రల్పోఽల్పభేషజః ।
మృదుర్వా మారుతే నోర్ధ్వం విక్షిప్తో ముఖనాసికాత్ ॥ 11.
నిరేతి మూర్ఛాహృల్లాసతృడ్దాహాదీన్ ప్రవర్తయన్ ।

తా॥ మలమూత్రాది వేగముల నడ్డగించువానికి వస్తికర్మను ప్రయోగించినను, లేక వస్తికర్మను అధికముగ చేయించినను, స్నేహము లవణముచేర్చక ఉష్ణముగవస్తికర్మను ప్రయోగించినను, లేక స్వల్పప్రమాణముగ లేక అల్పవీర్యముగల యౌషధములు గలదిగనుండు వస్తికర్మను ప్రయోగించినను, లేక మృదువైన వస్తికర్మను ప్రయోగించినను ఆవస్త్యౌషధములు వాతముచే ఊర్ధ్వభాగమునకు త్రోయఁబడినవై మూర్ఛ, హృల్లాసము, దప్పి, సర్వాంగతాపము మొదలగు నుపద్రవములను గలుగఁ జేయుటయేగాక నోరు ముక్కు వీనినుండి బైలువెడలును.

న్యూనాధికవస్త్యాదిజనితోపద్రవచికిత్స.

శ్లో॥ మూర్ఛావికారం దృష్ట్వాస్య సించేచ్ఛీతాంబునా ముఖమ్ ॥
వ్యజేదాక్లమనాశాచ్చ ప్రాణాయామం చ కారయేత్ ।
పృష్ఠపార్శ్వోదరం మృద్యాత్కరైరుష్ణైరధోముఖమ్ ॥ 13.
కేశేషూత్క్షిప్య ధున్వీత భీషయేద్వ్యాళదంష్ట్రిభిః ।
శస్త్రోల్కారాజపురుషైర్వస్తిరేతి తథా హ్యధః ॥ 14.
పాణివస్త్రైర్గళాపీడం కుర్యాన్న మ్రియతే యథా ।
ప్రాణోదాననిరోధాద్ధి సుప్రసిద్ధతరాయనః ॥ 15.
అపానః పవనో వస్తిం తమాశ్వేవాపకర్షతి ।
కుష్ఠక్రముకకల్కం వా పాయయేతామ్లసంయుతమ్ ॥ 16.
ఔష్ణ్యాత్తైక్ష్ణ్యాత్సరత్వాచ్చ వస్తిం సోఽస్యానులోమయేత్ ।
గోమూత్రేణ త్రివృత్పథ్యాకల్కం చాధోఽనులోమనమ్ ॥ 17.
పక్వాశయస్థితే స్విన్నే నిరూహో దశమూలికః ।
యవకోలకులుత్థైశ్చ విధేయో మూత్రసాధితైః ॥ 18.
వస్తిర్గోమూత్రసిద్ధైర్వా సామృతావంశపల్లవైః ।
పూతీకరంజత్వక్పత్రశకీదేవాహ్వరోహిషైః ॥ 19.
సతైలగుడసింధూత్థవిశేకౌషధకల్కవాన్ ।
బిల్వాదిపంచమూలేన సిద్ధో వస్తిరురస్థితే ॥ 20.
శిరస్థే నావనం ధూమః ప్రచ్ఛాద్యం సర్షపైశ్శిరః ।

తా॥ రోగికి వస్తికర్మవిధిప్రకారము ప్రయోగించకుండుటవలన జనించు మూర్ఛావికారములను చక్కఁగ తెలిసికొని వానియొక్క ముఖమునందు శీతోదకమును చల్లవలయును. బడలికశమించుపరకు విసనకఱ్ఱ మొదలగువానిచే విసరవలయును. వానిని ప్రాణాయామ (శ్వాసబంధ) మొనర్చునటుల చేయవలయును. నిప్పులోచేతులను కాఁచి వేడిగనున్నయాచేతులతో నడుము ప్రక్కలు కడుపు వీనియందు మెల్లగ పిసుకవలయును. మఱియు వానిని బోరగిలపరుండఁజేసి వానివెండ్రుకలఁబట్టుకొని పైకెత్తి దిలించవలయును. పాము - దంతములుగల దుష్టజంతువులు - ఆయుధము-

కోరవి - రాజభటులు మొదలగువానిచే భయపరచవలయును. ఇటులజేసిన పైభాగము నందుఁజేరియుండు నిరూహవస్తి క్రిందికి దిగును. మఱియు వానికి ప్రాణమున కపాయము గలుగనీయక చేతితో కంఠమును పట్టవలయును. లేకవస్త్రముచే కంఠమునుకట్టవలయు. ఇటులజేసిన ప్రాణోదానవాతములమార్గము లడ్డగింపఁబడును. అందువలన అపానవాతము స్పష్టమైన తనమార్గమునందు సంచరించుచు పైభాగమునుజెందియుండు నావస్తిని క్రిందిభాగమునకు శీఘ్రముగనీడ్చికొనును. చెంగల్వకోష్టు పోఁకలు వీనిని చక్కఁగనూరి కల్కముచేసి కలిలో కలిపి పానముచేయించవలయును. ఇటులజేసిన యాకల్కము ఉష్ణముగను, తీక్ష్ణముగను, శీఘ్రముగ వ్యాపించుస్వభావముగలదిగ నుండుటవలన నావస్తిని క్రిందిభాగమునకుదెచ్చును. తెగడ-కరక్కాయ వీనినినూరి గోమూత్రములోకలిపి పానముచేయించిన నావస్తి క్రిందికిదిగును ఆవస్తి పక్వాశయ నందుండిన స్వేదకర్మనుచేయించి దశమూలములతోపక్వముచేయఁబడిన నిరూహవస్తి చేతగాని గోమూత్రములో యవలు - రేగుపండు - ఉలవలు వీనిని పక్వముచేసి దాని చేతగాని లేక గోమూత్రములో తిప్పతీఁగె - వెదురుచిగుళ్లు - కలుక్రానుగు- లవంగపు చెక్క - ఆకుపత్రి - కచోరములు -దేవదారు - కామంచిగడ్డి వీనిని చేర్చి పక్వముచేసి అందులో నువ్వులనూనె - బెల్లము ,సైంధవలవణము విరేచనౌషధకల్కము వీనినికలిపి దానిచేఁగాని నిరూహవస్తిని ప్రయోగించవలయును. ఆవస్తి ఆమాశ్మనందుండినచో బిల్వాదిపంచమూలములతో పక్వముచేయఁబడిన వస్తిని ప్రయోగించవలయును. శిరమును జేరియుండినచో నస్యము, ధూమము, శిరమునకు ఆవాలపట్టు వీనిని చేయించవలయును.

వస్తికర్మాతియోగచికిత్స.

శ్లో॥ వస్తి రత్యుష్ణతీక్ష్ణామ్లఘనోఽతిస్వేదితస్య వా ॥ 21.
అల్పే దోషే మృదౌ కోష్ఠే ప్రయుక్తో వా పునఃపునః ।
అతియోగత్వమాపన్నో భవే త్కుక్షిరుజాకరః ॥ 22.
విరేచనాతియోగేన స తుల్యాకృతిసాధనః ।

తా॥ మిగుల నుష్ణముగను తీక్ష్ణముగను పుల్లగను గట్టిగనుండు ఔషధములచే చేయఁబడినవస్తి; స్వేదకర్మను అధికముగ చేయించుకొనిన వానికిప్రయోగించిన వస్తి లేక దోషము స్వల్పముగనుండు వానికిఁగాని మృదుకోష్ఠము గలవానికిఁగాని ప్రయోగించిన వస్తి; పలుమారుప్రయోగించిన వస్తి; యివి అతియోగమునుజెంది కడుపు నొప్పిని కలుగఁజేయును. మఱియు దీనియందు విరేచనాతియోగమునకుచెప్పియుండు లక్షణములన్నియు కలుగును. కావున విరేచనాతియోగమునకు చెప్పియుండు చికిత్స లనే చేయవలయును.

క్షారామ్లాదివస్తిజనితోపద్రవచికిత్స.

శ్లో॥ వస్తిః క్షారామ్లతీక్ష్ణోష్ణలవణః పైత్తికస్య వా ॥ 23.
గుదం దహన్ లిఖన్ క్షిణ్వన్ కరోత్యస్య పరిస్రవమ్ ।
సవిదగ్ధం స్రవత్యస్రం వర్ణైః పిత్తం చ భూరిభిః ॥ 24.
బహుశశ్చాతివేగేన మోహం గచ్ఛతి సోఽసకృత్ ।
రక్తపిత్తాతిసారఘ్నీ క్రియా తత్ర ప్రశస్యతే ॥ 25.
దాహాదిషు త్రివృత్కల్కం మృద్వీకావారిణా పిబేత్ ।
తద్ధి పిత్తశకృద్వాతాన్ హృత్వా దాహాదికాన్ జయేత్ ॥ 26.
విశుద్ధశ్చ పిబే చ్ఛీతాం యవాగూం శర్కరాయుతామ్ ।
యుంజ్యాద్వాతివిరిక్తస్య క్షీణవిట్కస్య భోజనమ్ ॥ 27.
మాషయూషేణ కుల్మాషాన్ పానం దధ్యథవా సురామ్ ।

తా॥ పిత్తప్రకృతి గలవానికి ప్రయోగించిన వస్తి; కారముగను పుల్లగను తీక్ష్ణముగను ఉష్ణముగను లవణముగను నుండు వస్తి, యివి గుదమునుకాల్చి దురద యుపద్రవము వీనినిగలుగఁజేయుచు స్రావమునుగలుగఁజేయును. మఱియు నట్టివానికి దాహ జీర్ణముతోడ రక్తముస్రవించును. అనేకవర్ణములతో పలుమారు పిత్తము అతివేగముతో వెడలుచుండును. పలుమారు మూర్ఛకలుగును. అట్టియవస్థయందు రక్తపిత్తము, రక్తాతిసారము వీనికిచెప్పియుండు చికిత్సలనుజేసిన హితముకలుగును. సర్వాంగతాపము- గుదమునందు మంట మొదలగు నుపద్రవములుకలిగియుండినచో తెగడకల్కమును ద్రాక్షపండురసములోకలిపి పానము చేయించవలయును. ఇది పిత్తము మలము వాతము వీనినిశమింపఁజేసి మంట మొదలగు నుపద్రవములను పోకడచును. పిదప శుద్ధిజెందినకోష్ఠముగలవానికి గంజిని పంచదారతోడ శీతముగపానము చేయించవలయును. అధికవిరేచనమగుటచే మలముక్షయించియుండిన అట్టివానికి కాలుమినుముల గుగ్గిళ్లనుగాని మినుపకట్టుతో అన్నమునుగానిభుజింపఁజేయవలయును. పెరుఁగునైనను సురయనుమద్యమునైనను పానముచేయించవలయును.

శ్లో॥ సిద్ధిర్వస్త్యాపదా మేవం స్నేహవస్తేస్తు వక్ష్యతే ॥ 28.

తా॥ ఇటుల నిరూహవస్తివ్యాపత్తులకు చికిత్సలు చెప్పఁబడినవి, యిఁక అనువాసనవస్తుల వ్యాపత్తులకు చికిత్సలు చెప్పఁబడుచున్నవి.

అనువాసనవస్తివ్యాపచ్చికిత్స.

శ్లో॥ శీతోఽల్పేవ ఽధికే వాతే పిత్తేఽత్యుష్ణః కఫే మృదుః ।
అతిభుక్తే గ్గురు ర్వర్చస్సంచయేఽల్పబలే తథా ॥ 29.
దత్త స్తై రావృతస్నేహో నాయా త్యభిభవా దపి ।
స్తంభోరుసదనాధ్మానజ్వరశూలాంగమర్దనైః ॥ 30.
పార్శ్వరుగ్వేష్టనై ర్విద్యా ద్వాయునా స్నేహ మావృతమ్ ।
స్నిగ్ధామ్లలవణోష్ణై స్తం రాస్నాపీత ద్రుతైలికైః ॥ 31.
సౌవీరకసురాకోలకులుత్థయవసాధితైః ।
నిరూహై ర్నిర్హరే త్సమ్య క్సమూత్రైః పంచమూలకైః ॥ 32.
తాభ్యా మేవ చ తైలాభ్యాం సాయం భుక్తేఽనువాసయేత్ ॥

తా॥ వాతము స్వల్పముగగాని అధికముగగానియుండఁగా శీతముగ ప్రయోగించినవస్తి; పిత్తమునందు ప్రయోగించిన అత్యుష్ణమైనవస్తి; కఫమునందు ప్రయోగించిన మృదువైనవస్తి; అధికముగభుజించియుండునపుడు ప్రయోగించిన గురువైనవస్తి; మలమువృద్ధిఁజెందియుండునపుడు ప్రయోగించినవస్తి, దుర్బలముగలిగియుండువానికిఁ జేయించినవస్తి; యీవస్తులు ఆయోగమునుజెంది శీతాదికారణములవలన వాతాదిదోషములచేనావరింపఁబడి గుదమార్గముగ బైలువెడలకుండును. దానివలన స్తబ్ధత్వము, తొడలయందు దౌర్బల్యము, కడుపుబ్బరము, జ్వరము, శూల, శరీరమంతట నొప్పి, పార్శ్వశూల యీయుపద్రవములుజనించును. అట్లుజనించిన అనువాసనవస్తి వాతముచేనావరింపఁబడినదని తెలిసికొని స్నిగ్ధముగను పుల్లగను ఉప్పగను ఉష్ణముగనుండు నిరూహవస్తిని ప్రయోగముచేసి పైఅనువాసనవస్తిని వెలిపరచవలయును. దుంపరాస్నతైలము-మ్రానిపసుపుతైలము - వీనితోఁగూడినదిగను, కలి - సురయనుమద్యము- రేఁగు- ఉలవలు-యవలు వీనితో పక్వముచేయఁబడినదిగను, గోమూత్రము పంచమూలకషాయము అనువానితోఁగూడినదిగనునుండు నిరూహవస్తికర్మలచే పైస్నేహవస్తిని చక్కఁగ వెలిపరచుటయేగాక దుంపరాస్నతైలముచేఁగాని పసుపుతైలముచేఁగాని దోషాద్యనుగుణముగ సాయంకాల భోజనానంతరము అనువాసనవస్తిని ప్రయోగించ**వలయును.**

పిత్తావృతస్నేహవస్తివ్యాపచ్చికిత్స.

శ్లో॥ తృడ్దాహరాగసమ్మోహవైవర్ణ్యతమకజ్వరైః ॥ 33.
విద్యా త్పిత్తావృతం స్వాదుతిక్తై స్తం వస్తిభి ర్హరేత్ ।

తా॥ దప్పి, సర్వాంగతాపము, అపథ్యవస్తువులయందిచ్ఛ, మోహము, వికారవర్ణము, తమకశ్వాసము, జ్వరము అనునీరోగములు కలిగియుండినయెడల స్నేహవస్తి పిత్తముచే నావరింపఁబడియున్నదని తెలిసికొని మధురముగ చేఁదుగనుండు ద్రవ్యములనుచేర్చి పక్వముచేయఁబడిన వస్తికషాయముచే పైస్నేహవస్త్యౌషధమును బైలువెడలింపవలయును.

శ్లేష్మావృతస్నేహవస్తిచికిత్స.

శ్లో॥ తంద్రాశీతజ్వరాలస్యప్రసేకారుచిగౌరవైః ॥ 34.
సమ్మూర్ఛాగ్లానిభి ర్విద్యా చ్ఛ్లేష్మణా స్నేహ మావృతమ్ ।
కషాయతిక్తకటుకై స్సురామూత్రోపసాధితైః ॥ 35.
ఫలతైలయుతై స్సామ్లై ర్వస్తిభి స్తం వినిర్హరేత్ ।

తా॥ తంద్ర, శీతజ్వరము, ఉత్సాహములేకుండుట, నోటియందు నీరూరుట, అరుచి, గురుత్వము, మూర్ఛ, బడలిక యివిగలిగియుండినచో స్నేహవస్తి కఫముచే నావరింపఁబడియున్నదని తెలిసికొని వగరు కారము చేఁదు ఈరసములుకలవియును సురయనుమద్యము గోమూత్రము వీనితో పక్వముచేయఁబడినవియును ఉష్ణవీర్యముగల అక్షోటము మొదలగు ఫలములయొక్క తైలముతోఁగూడినవియునునైన వస్తికర్మలప్రయోగముచేసి స్నేహవస్తిని బయలువెడలింపఁజేయవలయును. “ఫలతైలయుతైః” అను మూలశ్లోకవాక్యమునకు మ్రంగపండు - నువ్వులనూనెవీనిని వస్తికషాయములో చేర్చవలయునని కొందఱు వ్యాఖ్యానము చేయుచున్నారు.

అన్నావృతస్నేహవస్తిచికిత్స.

శ్లో॥ ఛర్దిమూర్ఛారుచిగ్లానిశూలనిద్రాంగమర్దనైః । 36.
ఆమలింగై స్సదాహై స్తం విద్యా దత్యశనావృతమ్ ।
కటూనాం లవణానాం చ క్వాథై శ్చూర్ణై శ్చ పాచనమ్ ॥37.
మృదు ర్విరేక స్సర్వం చ తత్రామవిహితం హితమ్ ।

తా॥ వాంతి, మూర్ఛ, అరుచి, బడలిక, శూల, నిదుర, శరీరమంతటనొప్పి, సర్వాంగతాపము మొదలగు వజీర్ణలక్షణంబులు కలిగియుండినయెడల స్నేహవస్త్యౌషధము అధికాహారముచే నావరింపఁబడియున్నదని తెలిసికొని కారముగ, ఉప్పగనుండు ద్రవ్యములకషాయములచేతను చూర్ణములచేతను స్నేహము జీర్ణమగునటులచేసి మృదువైనవిరేచనమును, అజీర్ణమునకుచెప్పియుండు చికిత్సలను చేయించవలయును.

మలావృతస్నేహవస్తిచికిత్స.

శ్లో॥ విణ్మూత్రానిలసంగార్తిగురుత్వాధ్మానహృద్గ్రహైః ॥ 38.
స్నేహం విడావృతం జ్ఞాత్వా స్నేహస్వేదై స్నవర్తిభిః ।
శ్యామాబిల్వాదిసిద్ధై శ్చ నిరూహైః సానువాసనైః ॥ 39.
నిర్హారే ద్విధినా సమ్య గుదావర్తహరేణ చ ।

తా॥ మలమూత్ర అపానవాతప్రతిబంధములు, శూల, గురుత్వము, కడుపుబ్బరము, రొమ్ముపట్టు అనునీయుపద్రవములు గలిగియుండినచో స్నేహవస్తి మలముచే నావరింపఁబడినదని తెలిసికొని స్నేహస్వేదకర్మలు, వర్తులు, తెగడ, బిల్వాదిగణద్రవ్యములు వీనితో పక్వముచేయఁబడిన నిరూహవస్త్యౌషధము అనువాసనవస్త్యౌషధము, ఉదావర్తమును పోఁగొట్టునట్టిచికిత్సలు వీనిని ప్రయోగించి స్నేహవస్తిని వెలుపరచవలయును.

అభుక్తాదులకు స్నేహవస్తిజనితోపద్రవచికిత్స.

శ్లో॥ అభుక్తేశూనపాయౌ వా పేయా మాత్రాశితస్య చ ॥ 40.
గుదే ప్రణిహితస్స్నేహో వేగా ద్ధావ త్యనావృతః ।
ఊర్ధ్వం కాయం తతః కంఠా దూర్ధ్వేభ్యః ఖేభ్యఏత్యపి ॥ 41.
మూత్రశ్యామాత్రివృత్సిద్ధో యవకోలకుళుత్థవాన్ ।
తత్సిద్ధతైలో దేయ స్స్యా న్నిరూహ స్సానువాసనః ॥ 42.
కంఠా దాగచ్ఛత స్స్తంభకంఠగ్రహవిరేచనైః ।
ఛర్దిఘ్నీభిః క్రియాభి శ్చ తస్య కుర్యా న్నిబర్హణమ్ ॥ 43.

తా॥ ఆహారమునుభుజింపకయుండువానికిస్నేహవస్తినిప్రయోగించినను గుదము ఉబ్బియుండువానికి స్నేహవస్తినిప్రయోగించినను పేయమను గంజినిమాత్రము భుజించినవానికి గుదమున స్నేహవస్తిని ప్రయోగించినను అవి అతివేగముతో అడ్డము (లేక) శరీరమంతటవ్యాపించి ఊర్ధ్వశరీరమునుజెంది కంఠమునకు పైభాగమునందుండు నాసికాదిద్వారములవలన వెలువెడలును. దీనియందు గోమూత్రము - నల్లతెగడ - తెల్లతెగడ - యవలు - రేఁగు - ఉలవలు - వీనికషాయములతో పక్వముచేయఁబడి తైలముచే నిరూహానువాసన వస్తికర్మలను చేయించవలయును. మఱియు పైస్నేహవ కంఠమార్గముగ వెలువెడలిన కంఠగ్రహము, వాంతినిపోఁగొట్టునట్టిచికిత్సలు, విరేచనవ [illegible] శేగకుండునటుల జేయవలయును.

వస్తికర్మయందపక్వ స్నేహానిషేధము.

శ్లో॥ నాపక్వం ప్రణయే త్స్నేహం గుదం సహ్యుపలింపతి ।
తతః కుర్యా త్సతృణ్మోహకండూశోఫాన్ క్రియా త్రవా ॥
తీక్ష్ణో వస్తి స్తథా తైల మర్కపత్రరసే శృతమ్ ।

తా॥ చక్కఁగ పాకమును జెందకుండునట్టి స్నేహమును వస్తికర్మయందు ప్రయోగించంజనదు. అటుల ప్రయోగించినవది గుదమునందంటుకొని దప్పి, మోహము దురద, వాపు మొదలగునుపద్రవములను కలుగజేయును. దీనియందు తీక్ష్ణమైన వస్తికర్మలను ప్రయోగించవలయును. జిల్లేడాకులతో కాఁచఁబడినతైలమును గుదమునకు పూయవలయును.

నిస్నేహవస్తిప్రయోగజనితోపద్రవచికిత్స.

శ్లో॥ అనుచ్ఛ్వాస్య తు బద్ధే వా దత్తే నిస్నేహఏవ వా ॥ 45.
ప్రవిశ్య క్షుభితో వాయు శ్శూలతోదకరో భవేత్ ।
తత్రాభ్యంగో గుదే స్వేదో వాతఘ్నా న్యశనాని చ ॥ 46.

తా॥ వస్తియంత్రముయొక్క ద్వారము మూయఁబడియుండునపుడు వస్తికర్మను ప్రయోగించినను లేక వస్తియంత్రమునందలి కషాయాదులను నిస్నేహముగ ప్రయోగించినను లోన వాతము ప్రకోపించి శూలలను పోట్లను కలుగఁజేయును. దీనియందు గుదమున కభ్యంగస్వేదకర్మలను చేయించుటయేగాక వాతహరమైన అన్నపానాదుల నిప్పించవలయును.

వేగముగవస్తికర్మను ప్రయోగించుటవలన జనించునుపద్రవచికిత్స.

శ్లో॥ ద్రుతం ప్రణీతే నిష్కృష్టే సహసోత్క్షిప్తఏవవా ।
స్యాత్కటీగుదజంఘోరువస్తిస్తంభార్తిభేదనమ్ ॥ 47.
భోజనం తత్ర వాతఘ్నం స్వేదాభ్యంగా స్సవస్తయః ।

తా॥ వస్తినిశీఘ్రముగ నీడ్చినను- పైకెత్తినను- నడుము, గుదము, పిక్కలు, తొడలు, పొత్తికడుపు వీనియందు స్తబ్ధత్వము-శూల-చీల్చునటుల యుపద్రవము ఇవి జనించును. దీనికి వాతహరమైన భోజనము, స్వేదము, అభ్యంగము వస్తికర్మలు ఈ చికిత్సలను చేయవలయును.

వస్తియంత్రమునుచక్కఁగ ప్రయోగింపకుండుటచే
జనించునుపద్రవచికిత్స.

శ్లో॥ పీడ్యమానేఽంతరా ముక్తే గుదే ప్రతిహతోఽనిలః॥ 48.
ఉరశ్శిరోరుజం సాద మూర్వోశ్చ జనయే ద్బలీ।
వస్తిస్స్యాత్తత్ర బిల్వాదిఫలైశ్శ్యామాదిమూత్రవాన్॥

తా॥ వస్తియంత్రమును గుదమునందునిచి ప్రయోగించునపుడు మధ్యకాలమున యంత్రమును వదలిపెట్టిన వాతము గుదములో దుష్టంబై ఱొమ్మునొప్పి తలనొప్పి తొడలయందు దౌర్బల్యము వీనినికలుగజేయును. దీనియందు బిల్వాదిగణద్రవ్యములు - త్రుంగవండు - తెగడ - గోమూత్రము వీనితో పక్వము చేయఁబడినకషాయముచే వస్తినిప్రయోగించవలయును.

వస్తినిమిక్కుటముగ ప్రయోగించుటచేజనించునుపద్రవచికిత్స.

శ్లో॥ అతిప్రపీడితః కోష్ఠే తిష్ఠత్యాయాతి వా గళమ్।
తత్ర వస్తి ర్విరేకశ్చ గళపీడాదికర్మ చ॥ 50.

తా॥ వస్తియంత్రమును అధికముగనీడ్చి ప్రయోగించిన ఆవస్త్యౌషధము కోష్ఠమునుగాని కంఠమునుగాని చేరును. దీనియందు వస్తికర్మ విరేచనము కంఠపీడనము మొదలగు చికిత్సలను చేయవలయును.

వమనాదికర్మవిశుద్ధరక్షణావశ్యకత్వము.

శ్లో॥ వమనాద్యై ర్విశుద్ధం చ క్షామదేహబలానలమ్।
యథాండం తరుణం పూర్ణం తైలపాత్రం యథా తథా॥ 51.
భిష క్ప్రయత్నతో రక్షే త్సర్వస్మా దపవాదతః।

తా॥ "అపుడుజనించిన గ్రుడ్డును మిగులజాగరూకతతో రక్షించునటులను, నూనెచే పూర్ణంబైయుండు పాత్రమును కడుప్రయత్నముతో రక్షించునటులను" వమనవిరేచనాది క్రియలచే శుద్ధిజెందిన శరీరముగలవాఁడును, కృశించిన శరీరముగలవాఁడును, శరీరబలము జాఠరాగ్నిబలము ఇవి తగ్గియుండు వాఁడు నగుపురుషుని మిక్కిలి ప్రయత్నముతో రక్షించవలయును.

వమనాదికర్మలచే శుద్ధశరీరికి రసోపయోగక్రమము.

శ్లో॥ దద్యా న్మధురహృద్యాని తతోఽమ్లలవణౌ రసౌ॥ 52.

స్వాదుతిక్తౌ తతో భూయః కషాయకటుకౌ తతః ।
అన్యోన్యప్రత్యనీకానాం రసానాం స్నిగ్ధరూక్షయోః ॥ 53.
వ్యత్యాసా దుపయోగేన క్రమా త్తం ప్రకృతిం నయేత్ ।

తా॥ వమనాదికర్మలచే శుద్ధశరీరుఁడును దుర్బలుఁడును నైనవానికి తొలుత మధురమును చేఁదుగను, మనసునకింపుగనునుండురసములనిప్పించవలయును. తర్వాత కషాయకటురసములను, పిదప మధురతిక్తరసములను, పదంపడి అమ్లలవణ రసములను ఇప్పించవలయును. ఇటుల పరస్పరవిరుద్ధములుగనుండు రసములను మార్చిమార్చి పలుమారుప్రయోగించుటవలనను, పరస్పరవిరుద్ధముగనుండు స్నిగ్ధరూక్షయోగములను మార్చిప్రయోగించుటవలనను రోగికి మునుపటివలె శరీరస్వాస్థ్యమును గలుగ జేయవలయును.

శ్లో॥ సర్వంసహాస్థిరబలః విజ్ఞేయః ప్రకృతిం గతః ॥ 54.

తా॥ పథ్యాపథ్యవస్తువులనుభక్షించి వానిని జీర్ణముచేసికొనుటకు శక్తి, తగిన జాఠరాగ్నిబలమునుకలవాఁడును దృఢమైన శరీరబలముగలవాఁడు నగుపురుషుఁడు తనస్వభావరీతిని జెందినవాఁడని తెలిసికొనవలయును.

పంచమాధ్యాయము ముగిసెను.

శ్రీరస్తు.

అష్టాంగహృదయము.

షష్ఠాధ్యాయము.

"పూర్వాధ్యాయములయందు ప్రశస్తౌషధములను అక్షప్రమాణముగను, కర్షప్రమాణముగను, ఇప్పించవలయునని చెప్పఁబడియున్నది. ప్రశస్తౌషధస్వరూపమును, కర్షాదిప్రమాణస్వరూపంబును తెలియనియెడల ఔషధమును ప్రయోగించుటకు శక్యముకానేరదు. కాఁబట్టి ప్రశస్తౌషధములు కర్షాదిప్రమాణములు వీనిలక్షణములను తెలియపరచుటకై భేషజకల్పాధ్యాయము చెప్పఁబడుచున్నయది."

భేషజకల్పాధ్యాయప్రారంభము.

సూ॥ అథాతో భేషజకల్పం వ్యాఖ్యాస్యామః ।
ఇతిహస్మాహు రాత్రేయాదయో మహర్షయః ॥

తా॥ షష్ఠీవ్యాపత్సిద్ధ్యధ్యాయనిరూపణానంతరము ఔషధముల కల్పములను తెలియపరచునట్టి భేషజకల్పమనునీయధ్యాయమును వివరించెదము.

ప్రశస్తౌషధీస్వరూపము.

శ్లో॥ ధన్వసాధారణే దేశే సమే సన్మృత్తికే శుచౌ ।
శ్మశానచైత్యాయతనశ్వభ్రవల్మీకవర్జితే ॥ 1.
మృదౌ ప్రదక్షిణజలే కుశరోహిషసంస్తృతే ।
అఫాలకృష్టేఽనాక్రాంతే పాదపై ర్బలవత్తరైః ॥ 2.
శస్యతే భేషజం జాతం యుక్తం వర్ణరసాదిభిః ।
జంత్వజగ్ధం దవాదగ్ధ మవిదగ్ధం చ వైకృతైః ॥ 3.

భూతై శ్చాయాతపాంబ్వాద్యై ర్యథాకాలం చ సేవితమ్ ।
అవగాఢమహామూల ముదీచీం దిశ మాశ్రితమ్ ॥ 4.

తా॥ మిట్టపల్లములు లేకుండునదియు, సమముగనుండునదియు, ప్రశస్తమైన మట్టితోఁగూడినదియు, పరిశుద్ధమైనదియు, శ్మశానము చైత్యము దేవాలయము పల్లము పుట్ట యివిలేనిదియు, మృదుస్పర్శముగలదియు, మంచి యుదకముతోఁగూడినదియు, కుశగడ్డి కామంచిగడ్డి యివిగలదియు, దున్నకుండునదియు గొప్పవృక్షములచేఁగప్పఁబడకుండునదియునైన జాంగలదేశ సాధారణదేశమునందు జనించినదిగను, మంచివర్ణ రసములతోఁగూడినదిగను, జంతువులచేభక్షింపఁబడనిదిగను, కార్చిచ్చుచేకాల్చఁబడనిదిగను, వికృతభూతంబులచే చెరచఁబడనిదిగను, యుక్తకాలంబులో నీడ యెండ ఉదకము మొదలగునవి కలిగియుండునదిగను, భూమికిలోపలదిగియుండు గొప్పవేరు తోఁగూడినదిగను, ఉత్తరదేశమునందుండునదిగనునుండు ఓషధి శ్రేష్ఠంబు.

ఓషధీగ్రహణక్రమము.

శ్లో॥ అథ కల్యాణచరిత శ్శ్రాద్ధ శ్శుచి రుపోషితః ।
గృహ్ణీయా దౌషధం సుస్థం స్థితం కాలే చ కల్పయేత్ ॥ 5.
సక్షీరం తదసంపత్తౌ వనతిక్రాంతవత్సరమ్ ।
ఋతే గుడఘృతక్షౌద్రధాన్యకృష్ణావిడంగతః ॥ 6.

తా॥ స్వస్తివాచనము మొదలగుమంగళాచరణమును జేసినవాఁడును, ఔషధములయందు నమ్మికగలవాఁడును, స్నానాదులచే పరిశుద్ధుఁడును, ఉపవాసముజేసిన వాఁడు నగుమనుజుఁడు మంచిముహూర్తమునందు పైచెప్పిన గుణములతోఁ గూడినదియు పాలుగలదియు పచ్చిగనుండునదియునైన యోషధిని గ్రహించవలయును. పచ్చిగనుండు ఓషధులు దొరకనియెడల గ్రహించి 1 సంవత్సరమునకు పైఁబడక యుండు నోషధులను గ్రహించుకొనవలయును. బెల్లము - నెయ్యి - తేనె - ధనియాలు-ధాన్యములు - పిప్పళ్లు - వాయువిడంగములు ఇవి 1 సంవత్సరమునకుపైఁబడిన విగనుండినను గ్రహించవచ్చును.

క్షీరాదిగ్రహణక్రమము.

శ్లో॥ పయో బాష్కయణాం గ్రాహ్యం విణ్మూత్రం త చ్చ నీరుజమ్।
పయోబలవతాం ధాతుపిచ్ఛశృంగఖురాదికమ్ ॥ 7.

తా॥ ఆఱునెలల దూడగలదియు, రోగములేనిదియునైన ఆవుయొక్క పాలు - మూత్రము - పేడ వీనిని ఔషధమునకై గ్రహించవలయును. యౌవనము వయస్సు బలము వీనితోఁగూడియుండు జంతువులయొక్క రక్తాదిధాతువులు పిత్తము కొమ్ములు గిట్టలు మొదలగువానిని ఔషధమునకై గ్రహించుకొనవలయును.

స్వరసాదిపంచవిధకషాయములు.

శ్లో॥ కషాయయోనయః పంచ రసా లవణవర్జితాః ।
రసః కల్క శ్శృత శ్శీతః ఫాంట శ్చేతి ప్రకల్పనా ॥ 8.
పంచధైవ కషాయాణాం పూర్వం పూర్వం బలాధికాః ।

తా॥ లవణముతప్ప మధురాది 5 రసములుగల ద్రవ్యములు కషాయముల కాధారముగనుండును. స్వరసము కల్కము శృతము శీతము ఫాంటము అని కషాయములు 5 విధములు. వీనిలో ఫాంటమనునది మిక్కిలివీర్యముగలది; దానికంటె శీతకషాయము, శీతకషాయమునకంటె శృతకషాయము, శృతకషాయమునకంటె కల్కము, కల్కమునకంటె స్వరసము ఇటుల యొకదానికంటెనొకటి అధికవీర్యముగలదిగనుండును,

"కల్పనావశతః పంచానాం రసానాం కషాయసంజ్ఞావ్యవహారః । తస్మాద్గుణగుణినో రభేదోపచారా దిహ రసగ్రహణేన తదాశ్రయాణాం ద్రవ్యాణాం గ్రహణం మంతవ్యమ్ ॥"
అని పైఅర్థమునే చరకాచార్యుఁడుగూడఁజెప్పియున్నాఁడు.

స్వరసలక్షణము.

శ్లో॥ సద్య స్సముద్ధృతా త్క్షుణ్ణా ద్య స్స్రవే త్పటపీడితాత్ ॥ 9.
స్వరస స్స సముద్దిష్టః

తా॥ శ్రేష్ఠమైనభూమిలోనుండినపుడే గ్రహించఁబడినయోషధులనుచక్కఁగ మర్దించి వస్త్రఖండములోనుంచి పిండిన దానియందుండి స్రవించునట్టిరసము స్వరసమనఁబడును.

"ఆహతా త్తత్క్షణాకృష్టా ద్ద్రవ్యా త్క్షుణ్ణాత్సముద్భవేత్ । వస్త్రనిష్పీడితో య స్స్యా త్స్వరసో రస ఉచ్యతే । కుడవం చూర్ణితం ద్రవ్యంక్షిప్తం చ ద్విగుణేజలే । అహోరాత్రం స్థితం తస్మాద్భవేద్వారస ఉత్తమః । ఆదాయశుష్కం ద్రవ్యం వా స్వరసానా మసంభవే । జలేఽష్టగుణితే సాధ్యం [illegible] గృహ్ణీతే । స్వరసస్య గురుత్వా చ్చ పల మర్ధం ప్రయోజ

యేత్ । నిశోష్షితం చాగ్నిసిద్ధం పలమాత్రం రసం పిబేత్ । మధుశ్వేతా గుడక్షారాః జీరకంలవణంతథా । ఘృతం తైలం చ చూర్ణాదీః కోల మాత్రాః రసే క్షిపేత్ ॥"

ఓషధులను గ్రహించి తోడనే నలియగొట్టి వస్త్రములోనుంచి పిండిన వది స్వరసము, రసము, అనిచెప్పఁబడును. 1 కుడవము ఓషధిని గ్రహించి చూర్ణముచేసి 2 కుడవము లుదకములోవైచి 1 యహోరాత్రము నానబెట్టి వడియగట్టిన యదియు రసమనియే చెప్పఁబడును. పచ్చిదిగనుండునోషధిదొరకనియెడల ఎండినయోషధిని గ్రహించి 8 రింతలుదకములోవైచి నాలవభాగము మిగులునటులకాఁచిననదియు రసముతోతుల్యముగ నుండును. పైస్వరసము గురుత్వముగలది యగుటంజేసి దీనిని $\frac{1}{2}$ పలము నిప్పించవల యును. దీనియందు తేనె - బెల్లము - క్షారములు - జీలకఱ్ఱ - లవణము - నెయ్యి - నువ్వులనూనె - చూర్ణము ఇవి చేర్చవలసియుండినయెడల కోలప్రమాణముచేర్చకొనవ లయునని తంత్రాంతరమునందు చెప్పఁబడియున్నది.

కల్కలక్షణము.

శ్లో॥ కల్కః పిష్టో ద్రవాప్లుతః ।
చూర్ణో౽ప్లుతః

తా॥ పైచెప్పినప్రకార మోషధులను గ్రహించి చక్కఁగనూరి ఉదకాదిద్రవ ద్రవ్యములలో కలిపిన నది కల్కమనఁబడును. మఱియు నెండినద్రవ్యములను చూర్ణము చేసి యుదకములో కలిపిన నదియును కల్కమనియే చెప్పఁబడును.

"ద్రవ్యమాత్రం శిలాపిష్టం శుష్కం వా సజలం పిబేత్ । ప్రక్షేపావాపకల్కాస్తే తన్మాత్రాః కర్షసమ్మితాః । కల్కే మధు ఘృతంతైలం దేయం ద్విగుణమాత్రయా । సితాం గుడం సమం దద్యాద్ద్రవాదేయా శ్చతుర్గుణాః ॥"

పచ్చిదిగనుండుద్రవ్యమును చక్కఁగనూరి ఉదకాది ద్రవ్యములలో కలిపిన నది కల్క మనఁబడును. దీనిని కర్షప్రమాణ మిప్పించవలయును. పైకల్కములో తేనె - నెయ్యి నువ్వులనూనె యివిచేర్చవలసియుండినపుడు రెండింతలధికముగను; పంచదార, బెల్లము చేర్చవలసియుండిన సమభాగములుగను; ద్రవద్రవ్యములు చేర్చవలసియుండిన 4 రింత లధికముగను చేర్చవలయునని తంత్రాంతరమునందు చెప్పఁబడియున్నది.

శృతకషాయలక్షణము.

శ్లో॥ శృతః క్వాథః

తా॥ ద్రవ్యములనుదకములోవైచికాచి కాచినదిశృతకషాయమనఁబడును.

“పానీయం షోడశగుణం క్షుణ్ణే ద్రవ్యపలే క్షిపేత్ । మృత్పాత్రే క్వాథయే ద్గ్రాహ్య మష్టమాంశావశేషితమ్ । తజ్జలం పాయయే ద్ధీమాన్ కోష్ణం మృద్వగ్నిసాధితమ్ । శృతః క్వాథః కషాయ శ్చనిర్యూహ స్స నిగద్యతే । క్వాథే క్షిపే త్సితా మంశై శ్చతుర్థాష్టమషోడశైః । పిత్త వాతకఫాంతకే విపరీతం మధుస్మృతమ్ । జీరకం గుగ్గులుం క్షారం లవణాని శిలాజతు । హింగు త్రికటుకం చైవ క్వాథే శాణమితం క్షిపేత్ । క్షీరం ఘృతం తైలమూత్రం చాన్య ద్రవ్యం తథా క్షిపేత్ । కల్కచూర్ణాదికం క్వాథే నిక్షిపే త్కర్షసమ్మితమ్ ॥”

1 పలము ద్రవ్యములను నలియగొట్టి మట్టిపాత్రలోవైచి 16 పలము లుదకముపోసి 8 వ భాగము మిగులునటులకాఁచి సుఖోష్ణముగనిప్పించవలయును. ఇది శృతము, క్వాథము, కషాయము అనిచెప్పఁబడును. దీనిలో పంచదార చేర్చవలసియుండినయెడల పిత్తరోగమునందు 4 వ భాగమును, వాతరోగమునందు 8 వ భాగమును, కఫరోగమునందు 16 వ భాగమును చేర్చవలయును. తేనెచేర్చవలసియుండిన యెడల పిత్తరోగమున 16 వ భాగమును, వాతరోగమున 8 వభాగమును, కఫరోగమున 4 వ భాగమును చేర్చవలయును. జీలకఱ్ఱ - గుగ్గిలము - క్షారములు లవణములు - ఇంగువ - త్రికటుకములు - పాలు - నెయ్యి - నువ్వులనూనె - గోమూత్రము మొదలగు ద్రవ్యములను శాణప్రమాణముగను, కల్కచూర్ణాదులను కర్షప్రమాణముగను చేర్చుకొనవలయును. అని తంత్రాంతరమునందు చెప్పఁబడియున్నది.

శీతకషాయలక్షణము.

శ్లో॥ శీతో రాత్రిం ద్రవే స్థితః ॥ 10.

తా॥ ద్రవ్యములను నలియగొట్టి శీతోదకాదిద్రవద్రవ్యములలోవైచి 1 రాత్రి నానబెట్టిన నది శీతకషాయమనఁబడును.

“క్షుణ్ణద్రవ్యపలం సమ్య క్షడ్భి ర్నీరపలైః స్మృతమ్ ।నిశోషితంహిమ స్స స్యా త్తథా శీతకషాయకః ॥”

1 పలము ద్రవ్యములనునలియగొట్టి 6 పలము లుదకములోవైచి 1 రాత్రినానబెట్టిన నది శీతకషాయమనఁబడును. అని తంత్రాంతరమునందు చెప్పఁబడియున్నది.

ఫాంటలక్షణము.

శ్లో॥ సద్యోభిషుతపూత స్తు ఫాంటః

తా॥ ఔషధద్రవ్యముల నుష్ణోదకములో వైచి చక్కఁగఁ బిసికి అపుడే వడియ గట్టికొనిన నది ఫాంట మనఁబడును.

"క్షుణ్ణద్రవ్యపలే సమ్యగ్జల ముష్ణం వినిక్షిపేత్ । మృత్పాత్రే కుడ వోన్మానం తత స్తు స్రావయే త్పటాత్ । స స్యాచ్చూర్ణద్రవః ఫాంటః తన్మానం ద్విపలోన్మితమ్ ॥"

1 పలము ద్రవ్యములనునలియఁగొట్టి మట్టిపాత్రలోవైచి 2 కుడవము లుష్ణోదకముపోసి వడియగట్టిన నది చూర్ణద్రవము ఫాంటము అనఁబడును. దీనిని 2 పలములిప్పించ వలయును. అని తంత్రాంతరమునందు ఫాంటలక్షణము చెప్పఁబడియున్నది.

స్వరసాదిద్రవ్యప్రమాణనిర్ణయము.

శ్లో॥ తన్మానకల్పనే ।

యుంజ్యా ద్వ్యాధ్యాదిబలత స్తథా చ వచనం మునేః ॥ 11.

మాత్రాయా న వ్యవస్థా స్తి వ్యాధిం కోష్ఠం బలం వయః ।

ఆలోచ్య దేశకాలౌ చ యోజ్యా తద్వ చ్చ కల్పనా ॥ 12.

తా॥ రోగియొక్క దోషధాతువయోబలాదులను ఓషధులయొక్క రసవీర్యాదులను చక్కఁగ పర్యాలోచించి వానికనుగుణముగ పైస్వరసాదిద్రవ్యప్రమాణముల నిశ్చయించుకొనవలయును. వ్యాధి, కోష్ఠము, బలము, వయస్సు, దేశము, కాలము వీనినిపర్యాలోచించి పైస్వరసాదికషాయమునందు అనుగుణముగా ద్రవ్యముల చేర్చుకొనవలయునని చరకాచార్యుఁడు "మాత్రాయా న వ్యవస్థాస్తి" అనుశ్లోకముచే చెప్పియున్నాఁడు.

స్వరసమధ్యమప్రమాణము.

శ్లో॥ మధ్యం తు మానం నిర్దిష్టం స్వరసస్య చతుష్పలమ్ ।

తా॥ స్వరసమునకు 4 పలములు మధ్యమ ప్రమాణమని చెప్పఁబడియున్నది.

కల్కద్రవ్యమధ్యమప్రమాణము.

శ్లో॥ పేష్యస్య కర్ష మాలోడ్యం తద్ద్రవస్య పలత్రయే ॥ 13.

తా॥ 1 కర్షము ద్రవ్యములను చక్కఁగనూరి 3 పలములయుదకము మొదలగు ద్రవద్రవ్యములలో కలపవలయును. ఇదియ కల్కమునకు మధ్యమ ప్రమాణము.

శృతకషాయమధ్యమప్రమాణము.

శ్లో॥ క్వాథం ద్రవ్యపలే కుర్యా త్ప్రస్థార్ధం పాదశేషితమ్ ।

తా॥ 1 పలము ద్రవ్యమును $\frac{1}{2}$ ప్రస్థముదకములోనైచి పాదావశేషముగ కాఁచవలయును. ఇదియ శృతకషాయమునకు మధ్యమ ప్రమాణము.

శీతకషాయద్రవ్య ప్రమాణము.

శ్లో॥ శీతం పలే పలై ష్షడ్భిః

తా॥ 1 పలము ద్రవ్యములను ఆఱుపలము లుదకము మొదలగు ద్రవ ద్రవ్యములలో కలిపి శీతకషాయమును సిద్ధము చేయువలయును.

ఫాంటకషాయద్రవ్యప్రమాణము.

శ్లో॥ చతుర్భి శ్చ తతోఽపరమ్ ॥ 14.

తా॥ 1 పలము ద్రవ్యమును 4 పలము లుదకము మొదలగు ద్రవ ద్రవ్యములలో కలిపి ఫాంటకషాయమును సిద్ధము చేయవలయును. స్వరసాది పంచవిధకషాయములకు మధ్యమ ప్రమాణము చెప్పఁబడినది. దీని ననుసరించి దేశకాలాద్యనుగుణముగ అధికముగఁగాని తక్కువగఁగాని ప్రమాణము నూహించుకొనవలయును.

తైలఘృతాదిపాకమున కల్కాదిపరిమాణము.

శ్లో॥ స్నేహపాకే త్వమానోక్తౌ చతుర్గుణవివర్ధితమ్ ।
కల్కస్నేహద్రవం యోజ్యం

తా॥ తైలఘృతాదిస్నేహములయొక్క పాకప్రకరణమునందు కల్కము స్నేహము ద్రవద్రవ్యము వీనికి ప్రమాణము చెప్పఁబడకయుండిన నచట కల్కమునకన్న నాలుగింతలు స్నేహమును, స్నేహమునకన్న నాలుగింతలు ఉదకాదిద్రవద్రవ్యములను చేర్చుకొనవలయును.

శౌనకమతకల్కాదిపరిమాణము.

శ్లో॥ అధీతే శౌనకః పునః ॥ 15.
స్నేహే సిధ్యతి శుద్ధాంబునిః క్వాథస్వరసైః క్రమాత్ ।

కల్కస్య యోజయే దంశం చతుర్థం షష్ఠ మష్టకమ్ ॥ 16.
పృథక్స్నేహసమం దద్యా త్పంచప్రభృతి తు ద్రవమ్ ।

తా॥ తైలఘృతాదులను శుద్ధోదకములోఁగాని కషాయములోఁగాని స్వరసములోఁగాని కలిపి పాకముచేయునపుడు యథాక్రమముగ స్నేహమునకు 4 - 6 - లేక 8 వ భాగము కల్కమును చేర్చుకొనవలయును. 4 ద్రవ్యముల కధికముగ కల్కద్రవ్యముల చేర్చునపుడు వానిని స్నేహమునకు సమముగ చేర్చుకొనవలయును. అని శౌనకాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

స్నేహపాక లక్షణము.

శ్లో॥ నాంగుళిగ్రాహితా కల్కే న స్నేహేఽగ్నౌ సశబ్దతా ॥ 17.
వర్ణాదిసంప చ్చ యదా తదైనం శీఘ్ర మాహరేత్ ।

తా॥ స్నేహమును పాకముచేయునపుడు కల్కమునుగ్రహించిన నది చేతి కంటకుండుట, ఆ స్నేహమును నిప్పులోవేసిన చటచట శబ్దములేకుండుట, వర్ణము గంధము రసము స్పర్శము ఇవి చక్కఁగనుండుట, యీలక్షణములుకలిగినతోడనే దించుకొనవలయును.

ఘృతాదిసమ్యక్పాకలక్షణము.

శ్లో॥ ఘృతస్య ఫేనోపశమ స్తైలస్య తు తదుద్భవః ॥ 18.
లేహస్య తంతుమత్తాప్సు మజ్జనం శరణం న చ ।

తా॥ ఘృతమును పాకముచేయునపుడు నురుగుశమించుట, తైలమును పాకము చేయునపుడు నురుగుకలుగుట, యివి సమ్యక్పాక లక్షణంబులు, లేహమును పాకము చేయునపుడు దానిని చేతితోనెత్తిన తీఁగవలెవచ్చుట, ఉదకములోవైచిన మునుఁగుట, శీర్ణముకాకుండుట, యివిమంచిపాకపులక్షణమని తెలిసికొనవలయును.

స్నేహాదులకు త్రివిధపాకము.

శ్లో॥ పాక స్తు త్రివిధో మంద శ్చిక్కణః ఖరచిక్కణః ॥ 19.
మందః కల్కసమే కించిచ్చిక్కణో మదనోపమే ।
కించి త్సీదతి కృష్ణే చ వర్తమానే చ పశ్చిమః ॥ 20.
దగ్ధోఽతఊర్ధ్వం నిష్కార్య స్స్యా దామ స్త్వగ్నిసాదకృత్ ।
మృదు ర్నస్యే ఖరోఽభ్యంగే పానే వస్తౌ చ చిక్కణః ॥ 21.

తా॥ మందము చిక్కణము ఖరచిక్కణము అని స్నేహపాకము మూడువిధములు. ఘృతాదిస్నేహములను పాకముచేయునపుడు వానియందలి కల్కమును చేతితో నొత్తిన నది చేతికి అంటకయుండిన మందపాకమనియు, చేతికంటికొనిన చిక్కణపాకమనియు, కొంచెమధికముగ పాకమునుజెంది కృష్ణవర్ణముగలదిగనుండిన ఖరచిక్కణమనియు తెలిసికొనవలయును. విశేషముగ పాకమునుజెందిన నది దగ్ధమనంబడును. ఇది వ్యాధినికుదుర్చదు. ప్రయోజనములేనిది. కొంచెముగ పాకముజెందిన స్నేహాదులు అగ్నిమాంద్యమును గలుగఁజేయును. మందపాకముగల స్నేహమును నస్యమునందును, ఖరచిక్కణపాకముగల స్నేహమును అభ్యంగమునందును, చిక్కణపాకముగల స్నేహమును పానము వస్తికర్మ వీనియందును ఉపయోగించవలయును.

శాణాదిపరిమాణలక్షణము.

శ్లో॥ శాణం పాణితలం ముష్టిః కుడవం ప్రస్థ మాఢకమ్ ।
ద్రోణం వహం చ క్రమశో విజానీయా చ్చతుర్గుణమ్ ॥ 22.

తా॥ శాణము పాణితలము ముష్టి కుడవము ప్రస్థము ఆఢకము ద్రోణము వహము అనునవి యథాక్రమముగ ఒకదానికంటె నొకటి నాలుగింతలధికముగ నుండును. (అనఁగా 4 శాణములు 1 పాణితలము, 4 పాణితలములు 1 ముష్టి), ఇటుల కుడవాదిపరిమాణభేదములను తెలిసికొనవలయును.

శుష్కార్ద్రద్రవ్యపరిమాణము.

శ్లో॥ ద్విగుణం యోజయే దార్ద్రం కుడవాది తథా ద్రవమ్ ।

తా॥ ఒకయోగమున నెండినద్రవ్యములు పచ్చివిగనుండుద్రవ్యములను సమభాగములుగ చేర్చవలసినదనిచెప్పియుండిన నచట ఎండిన ద్రవ్యమునకంటె రెండింతలు పచ్చివిగనుండు ద్రవ్యములను చేర్చవలయును. ఎండినద్రవ్యములు దొరకనియెడల పచ్చివిగనుండు ద్రవ్యములను రెండింతలుచేర్చవలయును. ఎండినద్రవ్యములు ద్రవద్రవ్యములు వీనిని సమభాగములుగ చేర్చవలసినస్థలమున ద్రవ ద్రవ్యములను ఎండినద్రవ్యములకన్న నాలుగింతలు చేర్చుకొనవలయును.

అనుక్తద్రవప్రకరణమునం దుదకగ్రహణము.

శ్లో॥ పేషణాలోడనే వారి స్నేహపాకే చ నిర్ద్రవే ॥ 23.

తా॥ ఘృతాదిస్నేహపాకద్రవ్యములనునూరుటకును - కలియబెట్టుటకును వీనికి ద్రవ ద్రవ్యముచెప్పకుండుస్థలములలో ఉదకమును గ్రహించుకొనవలయును. స్నేహపాకమునందు ద్రవ ద్రవ్యముచెప్పకుండిన ఉదకమునే చేర్చుకొనవలయును.

పరిమాణముచెప్పకుండుస్థలమున పరిమాణనిర్ణయము.

శ్లో॥ కల్పయే త్సదృశాన్ భాగాన్ ప్రమాణం యత్ర నోదితమ్ ।
కల్కీకుర్యా చ్చ భైషజ్య మనిరూపితకల్పనమ్ ॥ 24.

తా॥ ఏయోగమునందు ద్రవ్యములకు పరిమాణము చెప్పఁబడకున్నదో యా స్థలమునందు సమభాగములుగ ద్రవ్యములను చేర్చుకొనవలయును. మఱియు నౌషధులకు కల్పము చెప్పఁబడకుండుస్థలములో ఆద్రవ్యమును కల్కముచేసి చేర్చుకొనవలయును.

కోలాదిపరిమాణనిర్ణయము.

శ్లో॥ ద్వౌ శాణౌ వటకః కోలం బదరం ద్రంక్షణ శ్చ తౌ ।
అక్షం పిచుః పాణితలం సువర్ణం కబలగ్రహః ॥ 25.
కర్షో బిడాలపదకం తిందుకః పాణిమానికా ।
శబ్దాన్యత్వ మభిన్నేఽర్థే శుక్తి రష్టమికా పిచూ ॥ 26.
పలం ప్రకుంచో బిల్వం చ ముష్టి రామ్రం చతుర్థికా ।
ద్వే పలే ప్రసృతి స్తౌ ద్వా వంజలి స్తౌతు మానికా ॥ 27.
ఆఢకం భాజనం కంసో ద్రోణః కుంభో ఘటోఽర్మణమ్ ।
తులా పలశతం తాని వింశతి ర్భార ఉచ్యతే ॥ 28.

తా॥ వటకము కోలము బదరము ద్రంక్షణము అనునవి రెండుశాణముల యెత్తునకుపేళ్లు. అక్షము, పిచువు, పాణితలము, సువర్ణము, కబళగ్రహము, కర్షము, బిడాలపదకము, తిందుకము, పాణిమానిక అనునవి 2 కోలములయెత్తునకుపేళ్లు, శుక్తిః, అష్టమికా అనునవిరెండుకర్షములకుపేళ్లు. పలము, ప్రకుంచము, బిల్వము, ముష్టి, ఆమ్రము, చతుర్థికా, అనునవి 1 పలమునకు పేళ్ళు, రెండుపలముల ప్రమాణము ప్రసృతమనియు రెండుప్రసృతములు అంజలియనియు, రెండంజలులు మానికయనియు చెప్పఁబడును. ఆఢకము, భాజనము, కంసము, ద్రోణము, కుంభము, ఘటము, అర్మణము అనునవి 1 ఆఢకమునకు పేళ్ళు. 100 పలములు తులమనియు 20 తులములు 1 భారమనియు చెప్పఁబడును.

"షడ్వంశ్యో మరీచి స్తా షణ్మరీచ్యః సర్షప ఉచ్యతే । అష్టౌ సర్షపా స్తండులః తౌ ద్వౌ తండులా వేకో ధాన్యమాషః । తౌ ద్వౌ ధాన్య

మాషో యవః అతఃపరం చతుర్గుణవృద్ధ్యాంబూకా మాషక శాణ కర్ష పల కుడవ ప్రస్థాఢక ద్రోణ వహాః కల్ప్యంతే ”

6 వంశీలొక మరీచియనియు, 6 మరీచులొక సర్షపమనియు, 8 సర్షపములొక తండులమనియు, రెండుతండులములొక ధాన్యమాషమనియు, రెండుధాన్యమాషములొక యవమనియు, 4 యవములొక అంబూకమనియు 4 అంబూకములు మాషకమనియు, 4 మాషములొకశాణమనియు, 4 శాణములొకకర్షమనియు, 4 కర్షములొకపలమనియు, 4 పలములొకకుడవమనియు, 4 కుడవములొకప్రస్థమనియు, 4 ప్రస్థములొకఆఢకమనియు, 4 ఆఢకములొక ద్రోణమనియు, 4 ద్రోణములు వహామనియు• చెప్పఁబడును. అనిసంగ్రహమునందు చెప్పఁబడియున్నది. మఱియునొకపలములో 10 వ భాగము ధరణమనఁబడును. మాషమునకు హేమమనియు, కర్షమునకుషోడశికమనియు, ఆఢకమునకు పాత్రమనియు, ద్రోణమునకు నల్వణమనియు పర్యాయనామంబులు. రెండుద్రోణములు శూర్పమనఁబడును. ఇటులతంత్రాంతమునందు చెప్పఁబడియున్నది.

దేశభేదమువలనద్రవ్యభేదము.

శ్లో॥ హిమవద్వింధ్యశైలాభ్యాం ప్రాయో వ్యాప్తా వసుంధరా ।
సౌమ్యం పథ్యం చ తత్రాద్య మాగ్నేయం వైంధ్యమౌషధమ్॥

తా॥ భూమి హిమాలయాపర్వతముచేతను వింధ్యపర్వతముచేతను విశేషముగ వ్యాపించియున్నయది. హిమవత్పర్వతములోజనించిన యౌషధము స్వభావముగనే సౌమ్యముగను పథ్యముగను నుండును. వింధ్యపర్వతము నందలి యోషధులు ఆగ్నేయముగ (అనఁగా నుష్ణవీర్యముగలదిగ) నుండును. శరీరమునకు పథ్యకరముకానేరవు.

షష్ఠాధ్యాయము ముగిసెను.

ఇతి శ్రీవైద్యపతి సింహగుప్తసూను వాగ్భట్ట
విరచితాయాం అష్టాంగహృదయ సంహితాయాం
ఆంధ్రతాత్పర్య సహితాయాం
పంచమం కల్పస్థానం
సంపూర్ణమ్.

శ్రీరస్తు.

వైద్యగ్రంథములు.

	రూ.	అ.
వైద్యచింతామణి 2 సంపుటములు	8	0
బసవరాజీయము	7	0
అష్టాంగహృదయము-బాహటము		
సూత్రస్థానము	6	0
,, చికిత్సాస్థానము	4	8
,, కల్పస్థానము	0	12
,, ఉత్తరస్థానము	6	0
అశ్వవైద్యశాస్త్రము	2	8
అనుపానమంజరి ప్రాచీనము గ్లేసు	0	8
అనుపానరత్నాకరము	0	12
,, మేలుప్రతి	1	0
అనుపానతరంగిణి	0	12
,, మేలుప్రతి	1	0
సద్వైద్యజీవనము, లోలంబ		
రాజీయము ప్రాచీనము	0	8
చికిత్సారత్నము	1	4
చికిత్సాసారము	2	8
సుశ్రుతము శారీరస్థానము ప్రాచీ		
నము సవరణప్రతి కలిగో		
గిల్టుపేరు వేసినది	2	8
శార్ఙ్గధరసంహిత ప్రాచీనము	3	0
వైద్యామృతము	1	4
సర్వౌషధి గుణకల్పము	2	8
వాజీకరణకల్పద్రుమము శరీర		
పుష్టి విధానము	1	8
వైద్యకాలజ్ఞానము ప్రాచీనము	0	4
ధన్వంతరి నిఘంటువు	2	8
వస్తుగుణపాఠము (గుణపాఠము)	2	8
,, మేలుప్రతి	8	0
నాడీనక్షత్రమాల నాడినిర్ణయము	0	4

	రూ.	అ.
నాడీజ్ఞానము	0	3
జీవరక్షామృతము వచనము	2	0
చెట్లవైద్యము సటీకా	0	2
వృక్షాయుర్వేదము	0	4
ధన్వంతరివైద్యచికిత్సాసారము	0	12
యూనానివైద్యామృతము	0	12
వైద్యపదనిఘంటు గుణభూషణము	0	4
వైద్యానుకూలకుటుంబ జీవరక్షిణి	0	12
వైద్యశతశ్లోకి తాత్పర్యము	0	4
,, మేలుప్రతి	0	6
గురుశిష్యవైద్యచింతామణి	1	12
నాడీవిజ్ఞానము తాత్పర్యము	0	4
నాడీనిదానము తాత్పర్యము	0	4
మాధవనిదానము తాత్పర్యము	2	8
రసప్రదీపిక తాత్పర్యము	0	12
వైద్య ప్రస్తారము	0	8
వైద్య విధానము	0	12
జీవధనరక్షిణి	1	0
ఇలాజుల్ గుర్బా	3	0
పర్బత్తు పాకావళి	0	6
అనుభవవైద్యము 8 భాగములు	4	0
,, 4 భాగములు	2	0
ఆరోగ్యదర్పణము	0	6
విషవైద్యచింతామణి	2	0
గదనిగ్రహము	2	8
కుమారతంత్రము	0	6
సర్పశాస్త్రము	0	8
అజీర్ణమంజరి	0	4
సహదేవపశువైద్యము	0	8
సహదేవపశువైద్యశాస్త్రము తా॥	0	6

	రూ.	అ.
బృహద్వైద్యరత్నాకరము తా॥	2	8
యూనానిదారుఢ్యవృద్ధిబోధిని 1 భాగము	1	5
,, 2 భాగము	2	5
,, 3 భాగము	0	12
స్రావకనివారణబోధిని	0	13
ప్లేగుచికిత్సాబోధిని	0	14
ప్రమేహనివారణబోధిని	0	14
వ్రణచికిత్స	0	8
నేత్రదర్పణము	0	8
దంతశోధిని	0	6
నాడిపరిజ్ఞానం తాత్పర్యము	0	6
ఘృతతరంగము	1	0
మానవధర్మచంద్రిక	2	8
స్వరశాస్త్రము స్వరచింతామణి	1	4
స్త్రీరత్నభాండాగారము (పాకశాస్త్రసహితము)	2	8
రాజమార్తాండము	0	10
షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల	0	12
వసిష్టప్రోక్తపులిప్పాణివైద్యము	1	8
అగస్త్యప్రోక్తము ,,	1	8
వ్యాసప్రోక్తము ,,	1	8
మర్మశాస్త్రము సిద్ధమూలికారహస్యము మంత్ర యంత్ర నిఘంటు చికిత్సాసహితము	1	0
మలయాళ మంత్రరాజీయము 2 భాగములు	1	12
శార్ఙ్గధరకృతత్రిశతి	0	8
భేషజకల్పము	0	8

	రూ.	అ.
వాజీకరకల్పతరువు అను ధాతుపుష్టివిధానము	0	8
రసయోగరత్నాకరము	0	12
ధాతువృద్ధిబోధిని	0	2
ఇంగ్లీషు వైద్యసారసంగ్రహము	0	2
ఏకమూలికాప్రయోగరత్నావళి	0	8
ఆయుర్వేదస్వప్నప్రకాశిక	0	4

జ్యోతిష గ్రంథములు.

	రూ.	అ.
జలార్గళశాస్త్రము, తా॥	0	4
జాతకచంద్రిక, గోపాలరత్నాకరం	0	8
కాలామృతము, సటీక, మేలుప్రతి	1	4
బృహజ్జాతకము, టీ॥ తా॥	1	8
ముహూర్తదర్పణము, సటీక	0	14
షోడశప్రశ్నరత్నావళి, తెనుగు	0	6
ఛప్పన్నము, ప్రశ్నశాస్త్రము,	0	8
నక్షత్రచూడామణి, చక్రనిప్రతి	0	6
సంతానదీపిక	0	8
లఘుతాజకము, సాంధ్రతాత్పర్యం	0	12
వృద్ధపరాశరము ,,	0	10
కేరళప్రశ్నము ,,	0	3
సర్వార్థచింతామణి	0	8
,, తాత్పర్యము	3	0
మయవాస్తువు, సాంధ్రతాత్పర్యం	0	3
వాస్తుసర్వస్వము ,,	0	4
శకునశాస్త్రము (శిఖినరసింహశతకము) తాత్పర్యసహితము	0	4
సారావళి, సాంధ్రతాత్పర్య	3	0
రేట్టమతము, తా॥	0	12
లఘుజాతకము, తా॥	0	12
స్త్రీజాతకము	0	4

పిదుగు - వెంకటకృష్ణారావు పంతులు,

2/40, పెద్దినాయని వీధి, మద్రాసు.